ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం 28.01.2026 | సంపుటి : 12 సంచిక : 189 | పేజీలు : 12 వెల : రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



# పురపోరుకు మోగిన నగారా

## మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల


### ఫిబ్రవరి 11న పోలింగ్.. 12 అవసరమైతే రీపోలింగ్

### 13న కౌంటింగ్.. అదేరోజు ఫలితాలు విడుదల



- నేటినుంచే నామినేషన్ల స్వీకరణ..30 వరకు గడువు
- 31న పరిశీలన...ఫిబ్రవరి 3 వరకు ఉపసంహారణ
- 16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ల ఎంపిక
- వెంటనే అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
- షెడ్యూల్ ప్రకటించిన కమిషనర్ రాణి కుముదిని

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి 2026 సాధారణ ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారికంగా విడుదల చేశారు. ఫిబ్రవరి 11న పోలింగం నిర్వహిస్తారు. రీ పోలింగ్ అవసరమైన చోట్ల 12న జరుపుతారు. వెంటనే ఎన్నికల కోడ్ అమల్లోకి రాగా, నేటి నుంచే నామినేషన్ల స్వీకరణ మిగతా 2లో..








## మహాఘట్టానికి వేళాయె..

- నేటినుంచే మేడారం మహా జాతర
- పగిడిద్దరాజు, జంపన్నలను చేర్చే ఘట్టం ప్రారంభం
- భారీగా ఏర్పాట్లు చేసిన తెలంగాణ ప్రభుత్వం
- జాతర కోసం మీడియా ఉత్సాహం
- దేశవిదేశాల నుంచి ఫోటోగ్రాఫర్లు, విలేకర్లు రాక

ములుగు(జనంసాక్షి):రెండేళ్లకోమారు జరిగే మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు సర్వం సిద్ధమైంది. రాష్ట్ర ప్రభుత్వం దీనిని ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని ఏర్పాట్లు చేసింది. బుధవారం నుంచి నాలుగు రోజుల పాటు జాతర సాగనుంది. అమ్మవార్లను గద్దెలకు తీసుకుని రావడం మొదలు.. మళల్‌ఈ అడవికి తరలించే వరకు జాతర సాగుతుంది. ఈ మహా ఘట్టాన్ని సమర్థంగా.. భక్తులకు ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖలు సన్నద్ధమయ్యాయి. మిగతా 2లో..

### తెలంగాణా కుంభమేళాను వైభవంగా జరుపుకోవాలి

రాష్ట్ర ప్రజలకుసీఎం రేవంత్ శుభాకాంక్షలు

2లో..

## భారత్ - ఈయూ ట్రేడ్ డీల్‌కు

# పచ్చజెండా

### ఇరు దేశాల మధ్య కుదిరిన స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం

### స్వయంగా ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ(జనంసాక్షి):భారత్-ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం కుదిరినట్లు ప్రధాని నరేంద్రమోదీ వెల్లడించారు. "నిన్న భారత్-ఈయూ మధ్య ఎఫ్‌టీఏ కుదిరింది. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు దీనిని మదర్ ఆఫ్ ఆల్ డీల్స్‌గా చర్చించుకుంటున్నారు" అని పేర్కొన్నారు. మంగళవారం గోవాలో ఇండియా ఎనర్జీ వీక్- 2026ను వర్చువల్‌గా ప్రారంభించిన సందర్భంగా ట్రేడ్ డీల్ గురించి మాట్లాడారు. "ఈ ఒప్పందంతో భారత్, ఐరోపా ప్రజలకు అద్భుతమైన అవకాశాలను అందిస్తుంది. ప్రపంచంలోనే పెద్ద ఆర్థికవ్యవస్థల మధ్య సమన్వయానికి నిదర్శనం. ప్రపంచ జీడీపీలో ఇండియా, ఈయూ ఉమ్మడి వాటా 25శాతం. ప్రపంచవాణిజ్యంలో ఇది మూడోవంతుకు సమానం. ఈ డీల్ ఇరువర్గాల మధ్య వాణిజ్యాన్ని మిగతా 2లో..

### మోదీ చొరవతోనే సాధ్యమైంది

చరిత్రాత్మక ఒప్పందంపై యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా

2లో..

### మేము సూపర్‌పవర్‌గా మారాలంటే భారత్‌తో వ్యాపారం చేయాల్సిందే

కెనడా మంత్రి టిమ్ హడ్గసన్ కీలక వ్యాఖ్యలు

## ఎంపీ సంతోష్‌పై 'సిట్' ప్రశ్నల వర్షం

### ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ బీఆర్ఎస్ ఎంపీని సుదీర్ఘంగా విచారించిన అధికారులు



హైదరాబాద్(జనంసాక్షి):ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ నేత, రాజ్యసభ మాజీ సభ్యుడు సంతోష్ రావు హైదరాబాద్ లోని సిట్ ఎదుట విచారణకు హాజరయ్యారు. జూబ్లీహిల్స్ ఏసీపీ కార్యాలయంలో ఆయనను అధికారులు సుదీర్ఘంగా విచారించారు. ఇదే కేసులో మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్‌లను ఇప్పటికే సిట్ విచారించి వారి వాంగ్మూలాలను నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి రెండేళ్ల క్రితం మిగతా 2లో..

## సీఎంకు ఎంపీ సంతోష్ గూఢచారి

- ఉద్యమకారులకు ఉద్యమ నాయకుడిని దూరం చేసింది సంతోషే..
- ఆయన వల్లే గద్దర్ లాంటి నాయకులు గేటు బయట ఉండాల్సి వచ్చింది
- మాజీ ఎమ్మెల్సీ కవిత ఆరోపణ



హైదరాబాద్(జనంసాక్షి): ఉద్యమకారులకు ఉద్యమ నాయకుడిని దూరం చేసింది మాజీ ఎంపీ సంతోష్‌రావేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. గద్దర్ మిగతా 2లో..

## సింగరేణి టెండర్లపై సీబీఐ విచారణ జరపాలి

- గవర్నర్ జోక్యం చేసుకోవాలి
- సంస్థలో కుంభకోణాన్ని అడ్డుకోవాలి
- జిష్ణుదేవ్‌వర్మకు కేటీఆర్ ఫిర్యాదు

హైదరాబాద్(జనంసాక్షి): సింగరేణిలో బొగ్గు స్కామ్‌పై సమగ్ర దర్యాప్తు జరిపించేలా చర్యలు తీసుకోవాలని భారత రాష్ట్రసమితి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలు లోక్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మను కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం బీఆర్ఆర్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. "సింగరేణిలో దోపిడీ అంశంపై గవర్నర్‌కు వినతిపత్రం ఇచ్చాం. ఆధారాలతో బయటపెట్టినప్పటి నుంచి కాంగ్రెస్‌లో వణుకు మొదలైంది. కుంభకోణాన్ని బట్టబయలు చేశాక పాలకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతు న్నాయి. ప్రజల దృష్టి మళ్లించేందుకే ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ పేరిట ఒక్కొక్కరిని పిలుస్తున్నారు. సీఎం అంటే కోల్ మాఫియా నాయకుడిగా సింగరేణి కార్మికులు భావిస్తున్నారు. ఫుట్‌బాల్ ఆటకు మిగతా 2లో..



## సింగరేణి కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

### అధికారులతో సమానంగా కార్మికులకు సౌకర్యాలు



### ఉద్యోగుల పేరు మార్పుల సమస్యకు పరిష్కారం

### వారి సొంతింటి కలను సాకారం చేస్తాం : డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్(జనంసాక్షి):సింగరేణి కార్మికుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో సింగరేణి కార్మికుల కోసం తాజాగా చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి ఈ మేరకు బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు సింగరేణి ఉద్యోగుల మారుపేరు విషయంకు సంబంధించి తొందరగా పరిష్కారం చేస్తాం అని తెలిపారు. మెడికల్ ఇన్వాల్యుయేషన్ సంబంధించి వాళ్లకున్న జబ్బులకు సంబంధించి బోర్డు ఉన్న అన్ని విధాల పరిష్కారం చూపిస్తాం అని తెలిపారు. కోల్ ఇండియ నిబంధన మేరకు సింగరేణిలో అధికారుల సంబంధించిన అన్ని సౌకర్యాలను భరిస్తుందో అదేవిధంగా సింగరేణి కార్మికులకు కూడా అన్ని సౌకర్యాలు (టాక్స్) కల్పించడం కోసం ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేస్తుందనీ ప్రకటనలో స్పష్టం చేశారు సింగరేణి ఉద్యోగుల సొంతింటి కల నెరవేర్చడానికి ప్రభుత్వం ఐఫోర్ కమిటీ నిర్ణయించి సొంతింటి కల సహకారం చేస్తుందనీ తెలిపారు. 5. సింగరేణి ఉద్యోగులందరికీ దేశంలో ఎక్కడా లేని రీతిలో 1.25 కోట్ల రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించినట్టు తెలిపారు. సింగరేణి ఉద్యోగుల కోసం ప్రవేశపెట్టిన మిగతా 2లో..

## అమెరికా లేకపోతే ఐరోపాకు రక్షణే లేదు

### నాటో చీఫ్ హెచ్చరికలు



న్యూయార్క్(జనంసాక్షి): గ్రీన్‌లాండ్ వ్యవహారంలో ఐరోపా కూటమి, అమెరికాల మధ్య విభేదాలు తలెత్తిన వేళ.. నాటో చీఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అగ్రరాజ్యం మద్దతు లేకపోతే యూరప్‌కు రక్షణే లేదని హెచ్చరించారు. బెల్జియంలో ఈయూ చట్టసభ్యులతో జరిగిన సమావేశంలో నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టే ఈ విషయం గురించి ప్రస్తావించారు."అమెరికా సాయం లేకుండానే యూరోపియన్ యూనియన్ లేదా ఐరోపా తనను తాను రక్షించుకోగలదని ఎవరైనా అనుకుంటే.. అలాగే భ్రమపడుతూ ఉండండి. ఎందుకంటే అది సాధ్యమయ్యే పని కాదు. ఐరోపాకు ఆత్మరక్షణ చేసుకునే సామర్థ్యం లేదు. ఒకవేళ ఈ విషయంలో సొంతంగా నిలబడాలనుకుంటే.. ఐరోపా దేశాలు రక్షణపై వ్యయాలను మిగతా 2లో..

## పశ్చిమాసియాలో కమ్ముకుంటున్న యుద్ధమేఘాలు

### ఇరాన్‌పై దాడికి అమెరికా యుద్ధనౌక సిద్ధం

న్యూయార్క్(జనంసాక్షి): పశ్చిమాసియాలో యుద్ధమేఘాలు కమ్ముకొంటున్నాయి. అగ్ర రాజ్యానికి చెందిన యుద్ధ విమాన వాహక నౌక యూఎస్ఎస్ అబ్రహం లింకన్ తాజాగా పశ్చిమాసియాకు చేరుకుంది. దీంతో ఇరాన్‌పై యూఎస్ ఏ క్షణాన దాడి చేస్తుందోనన్న భయాందోళనలు నెలకొన్నాయి. అబ్రహం లింకన్‌తో పాటు యూఎస్ఎస్ ఫ్రాంక్ ఈ పీటర్సన్ జూనియర్, యూఎస్ఎస్ స్ప్రూయాన్స్ డెస్ట్రాయర్లు, యూఎస్ఎస్ మిషెల్ మార్ఫీ కూడా ఇక్కడికి చేరుకున్నాయి. అమెరికాకు చెందిన సెంట్రల్ కమాండ్ ఈ విషయాన్ని ధ్రువీకరించింది. ప్రాంతీయ భద్రత, స్థిరత్వం మిగతా 2లో..



### దక్షిణ కొరియాపై టారిఫ్‌లు పెంచిన ట్రంప్

### ట్రంప్ అమెరికన్ల గరంగరం

ఇమిగ్రేషన్ విధానాలపై ఆ దేశ ప్రజల్లో అసంతృప్తి

2లో..

## ప్రభుత్వ టీచర్లు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలి



- సరైన విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యం
- అధిక ఫీజులతో కార్పొరేట్ స్కూళ్ల అడ్డగోలు దోపిడీ
- అధిక ఫీజులతో ప్రజల రక్తం తాగుతున్నారు
- నేను విద్యామంత్రి అయితే అలాంటి వాటిని మూయించేస్తా : మంత్రి కోమటి రెడ్డి

నల్గొండ(జనంసాక్షి):సరైన విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. విద్యకు రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. నల్గొండలోని బొట్టుగూడలో అత్యాధునిక వసతులతో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొత్తగా నిర్మించిన ప్రభుత్వ పాఠశాలను ఆయన ప్రారంభించారు. రూ. 8కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ పాఠశాలలో అన్ని సౌకర్యాలు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడినా తొలి పదేళ్లలో మన సమస్యలు తీరలేదని మంత్రి అన్నారు. ప్రతి నియోజక వర్గంలో దాదాపు రూ. 200కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని.. కులమతాలకు అతీతంగా విద్యార్థులు మిగతా 2లో..

## 'వీబీ జీ రామ్ జీ'పై వెనకడుగు వేయలేం

### స్పష్టం చేసిన కిరణ్ రిజిజు



న్యూఢిల్లీ(జనంసాక్షి):బడ్జెట్ సమావేశాల్లో 'వీ బీ జీ రామ్ జీ' చట్టంపై చర్చ జరగాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం తోసిపుచ్చినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో రివర్స్ గేర్ వేసి.. గతంలోకి వెళ్లలేమని, అది అసాధ్యమని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు మిగతా 2లో..

యాసిడ్ దాడుల కేసుల్లో

## బాధితులకు పరిహారంగా నిందితుల ఆస్తులు

### ఈ దిశగా ఎందుకు ఆలోచించకూడదు: సుప్రీం

న్యూఢిల్లీ(జనంసాక్షి):యాసిడ్ దాడుల కేసుల్లో నిందితుల ఆస్తులను వేలం వేసి బాధితులకు పరిహారంగా ఎందుకు ఇవ్వకూడదని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. జీవితాంతం చికిత్స, పునరావాసం కోసం ప్రస్తుతం బాధితులకు అందజేస్తున్న పరిహారం (కనీసం రూ.3 లక్షలు) సరిపోదని పేర్కొంది. ఈ విషయంలో మెరుగైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించింది. మిగతా 9లో..



# పురపోరుకు మోగిన నగారా

తేదీ మధ్యాహ్నం 3:00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. అనంతరం తుది బరిలో నిలిచే అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని సమావేశం నిర్వహించారు. అనంతరం ఎస్ఈసీ రాణికుముదిని ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. షెడ్యూల్ మేరకు 28 నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అవుఉతంది. 30తో నామినేషన్ల స్వీకరణ గడవు ముగియనున్నది. 31న అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన అనంతరం అర్హత పొందిన వారి జాబితా ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3.. నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు కాగ,ఫిబ్రవరి 11న పోలింగ్ నిర్వహిస్తారు. రీపోలింగ్ ఎక్కడైనా ఉంటే ఫిబ్రవరి 12న నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితం ప్రకటిస్తారు. ఫిబ్రవరి 16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక జరుగుతుంది. ఫిబ్రవరి 16న కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక చేపడతారు.

## భారత్-ఈయూ ట్రేడ్ డీల్‌కు పచ్చజెండా

మొదలు కానుంది. ఈ ఎ న్నికల ప్రక్రియ ద్వారా మొత్తం 52 లక్షల 43 వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రజాస్వామ్య పం డుగలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాల ని, ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగిం చుకోవాలని కమిషనర్ ఈ సందర్భంగా కోరారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈ నెల 28వ తేదీ బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. అభ్యర్థులు తమ నామినేషన్లను జనవరి 30వ తేదీ సాయంత్రం 5:00 గంటల వరకు దాఖలు చేయవ చ్చు. జనవరి 31న నామినేషన్ల పరిశీలన చేపట్టి, అదే రోజు సాయంత్రం అర్హత పొందిన అభ్యర్థుల జాబితాను ప్రకట ిస్తారు. ఫిబ్రవరి 3వ పెంపొదించడమేగా కుండా.. ప్రజాస్వామ్యం, చట్టబద్ధపాలనపై మన నిబద్ధతను బలోపేతం చేస్తుంది” అని మోదీ వెల్లడించారు. ఈ ప్రకటన అనంతరం హైదరాబాద్ హౌస్‌లో మోదీ, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరో పా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయన్ సమావేశమయ్యారు. వారు ఇండి యా-ఈయూ శిఖరాగ్ర సదస్సులో పాల్గొ న్నా రు. ఇక ఈ ఎనర్జీ వీక్‌లో భాగంగా ప్రపం చవ్యాప్తంగా దాదాపు 150 దేశాలకు చెందిన ప్రతినిధులు గోవాకు వచ్చారు. “మీరంతా ఇంధన భద్రత, సుస్థిర భవిష్యత్తు గురించి మాట్లాడేందుకు భారత్‌కు వచ్చారు. మా వద్ద భారీ రిఫైనింగ్ సామర్థ్యాలు ఉన్నాయి. ఈ విషయంలో మేం ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్నాం. త్వరలో నంబర్‌వన్ స్థానానికి చేరుకుంటాం” అని వెల్లడించారు.

## మోదీ చొరవతోనే సాధ్యమైంది

న్యూఢిల్లీ(జనంసాక్షి):భారత్-ఈయూ మధ్య స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం కుదిరిన నేపథ్యంలో మంగళవారం దిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో సంయుక్త మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయన్ మాట్లాడారు. ఈ సందర్భంగా కోస్టా మాట్లాడుతూ..“ఐరోపా, భారత్ బంధం ఈనాటిది కాదు. ఈ ఒప్పందం చరిత్రాత్మక ముందడుగు. ఇది కుదిరేందుకు ప్రధాని మోదీ ఎంతో చొరవ తీసుకున్నారు. దీంతో ఇరువర్గాల మధ్య సహకారం కొత్త శిఖరాలకు చేరుతుంది. ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్యాలకు ఇది ఎంతో కీలకం. భారత్ ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతోంది” అని కొనియాడారు. ఉర్సులా మాట్లాడుతూ.. “పీఎం మోదీ.. మన ఒప్పందం కుదిరింది. మదర్ ఆఫ్ ఆల్ డీల్స్ సాధ్యమైంది. ఇండియా-ఈయూ చరిత్ర సృష్టించాయి” అని పేర్కొన్నారు.

నా తండ్రి గోవాలోనే జన్మించారు: యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు

తన పూర్వీకులు గోవాకు చెందినవారేనని ఈ సందర్భంగా యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా వెల్లడించారు. ఆయన తండ్రి గోవాలో జన్మించారు. 18 ఏళ్ల వయసులో పోర్చుగల్‌కు తిరిగి వెళ్లారు. గోవా పోర్చుగీస్ కాలనీగా ఉండేది. అనంతరం భారత్‌లో విలీనమైంది. ఆ తర్వాత కోస్టా తండ్రి పోర్చుగల్‌కు వలస వెళ్లారు. చిన్నప్పుడు కోస్టాను బాబుష్ అని ముద్దుగా పిలిచేవారు. ఇది కొంకణి (గోవా అధికారిక భాష) నిక్‌నేమ్. “నేను యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడిని. అలాగే నేను ఓవర్సీస్ ఇండియన్ సిటిజెన్‌ను కూడా. ఐరోపా-ఇండియా సంబంధాలు ఎంతో ముఖ్యమైనవి” అంటూ తన ఓసీఐ (ూఅఎ) కార్డు తీసి చూపించారు. 1961లో పోర్చుగీస్ రాజధాని లిస్బన్‌లో జన్మించిన ఆయన.. టీనేజ్‌లో ఉన్నప్పుడు తొలిసారి గోవాకు వచ్చారు. 2015 నుంచి 2024 వరకు పోర్చుగీస్ ప్రధానిగా ఉన్న ఆయన.. 2017లో మరోమారు గోవాకు వచ్చారు. “నా తండ్రి లిస్బన్‌కు వెళ్లినా.. తన స్వరాష్ట్రాన్ని మాత్రం వదల్లేదు. ఆయన రచనల్లో అది ఎప్పుడూ భాగమే” అని ఆ సందర్భంగా వెల్లడించారు.

## మేము సూపర్‌పవర్‌గా మారాలంటే భారత్‌తో వ్యాపారం చేయాల్సిందే

ఒట్టావా(జనంసాక్షి):వాణిజ్యం, కీలక ఖనిజాలు, ఇంధనం తదితర రంగాల్లో పరస్పర సహకారాన్ని మరింత విస్తరించే దిశగా భారత్-కెనడా అడుగులు వేస్తున్నాయి. ఇందులోభాగంగా ఇరుదేశాల మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం భారత పర్యటనలో ఉన్న కెనడా ఇంధన మంత్రి టిమ్ హడ్గ్‌సన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలోని అత్యంత కీలకమైన ఇంధన మార్కెట్‌లలో ఒకటిగా భారత్ అభివృద్ధి చెందుతోందన్నారు. ఇంధన రంగంలో కెనడా సూపర్ పవర్ కావాలంటే భారత్‌తో వ్యాపారం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇరుదేశాల మధ్య వాణిజ్య సంబంధాలను, ఎనర్జీ ట్రేడ్‌ను మరింత ముందుకుతీసుకువెళ్లడానికి కృషి చేస్తున్నామన్నారు. చమురు, గ్యాస్ వాణిజ్యాన్ని విస్తరించడానికి ఒట్టావా నుంచి భారత్‌కు ముడి చమురు, పెట్రోలియం, సహజ వాయువులను రవాణా చేయడానికి కెనడా సిద్ధంగా ఉందని టిమ్ హడ్గ్‌సన్ పేర్కొన్నారు. కెనడా మంత్రితో చర్చల అనంతరం భారత పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వశాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి (ఊజీతీటవవజూ ఖబీతీతి) మాట్లాడుతూ.. ఇరుదేశాల మధ్య (అజీనిజీటజీ-ఎనిటతిజీ) పలు వాణిజ్య ఒప్పందాలపై చర్చలు కొనసాగుతోన్నట్లు తెలిపారు. హైడ్రోజన్, బయో ఇంధనాలు, బ్యాటరీ నిల్వ, కీలకమైన ఖనిజాలు, విద్యుత్ వ్యవస్థలు, ఇంధన పరిశ్రమలో కృత్రిమ మేధస్సు వాడకం వంటి విషయాలపై దృష్టిపెట్టామన్నారు. 2050 నాటికి ప్రపంచ ఇంధన డిమాండ్‌లో మన వాటా 30 నుంచి 35 శాతం పెరుగుతుందని.. భారత్ మూడో అతిపెద్ద ఇంధన మార్కెట్‌గా నిలుస్తుందన్నారు. ఇదీ చదవండి: ట్రంప్ ఇమిగ్రేషన్ విధానాలపై అమెరికాలో అసంతృప్తి

## దక్షిణ కొరియాపై టారిఫ్‌లు పెంచిన ట్రంప్

న్యూయార్క్(జనంసాక్షి):దక్షిణ కొరియా దిగుమతులపై సుంకాలను పెంచుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు వాణిజ్య ఒప్పందానికి ఆమోదం తెలపడంపై ఆ దేశ చట్టసభలో జరుగుతున్న జాప్యంపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రస్తుతం ఆ దేశం 15శాతం టారిఫ్‌లు చెల్లిస్తుంది. తన సొంత ట్రూత్ సోషల్‌లో ఈ మేరకు ఆయన పోస్టు పెట్టారు. ‘దక్షిణ కొరియా యూఎస్‌తో కుదుర్చుకున్న ఒప్పందానికి కట్టుబడి ఉండటం లేదు. అధ్యక్షుడు లీ జే-మ్యుంగ్, నేను.. గతేడాది ఇరుదేశాలకు ప్రయోజనకరమైన గొప్ప ఒప్పందం కుదుర్చుకున్నాం. ఆ దేశ శాసనసభ దీనిపై ఇప్పటివరకు ఆమోదం తెలపలేదు’ అని ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీని కారణంగా ఆ దేశం నుంచి దిగుమతయ్యే వస్తువులపై సుంకాలను 15 శాతం నుంచి 25 శాతానికి పెంచుతున్నట్లు తెలిపారు. ఆటోమొబైల్స్, కలప, ఔషధ రంగాలను లక్ష్యంగా చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ టారిఫ్‌లు వెంటనే అమల్లోకి వస్తాయని వైట్‌హౌస్ పేర్కొంది.

## ట్రంప్ అమెరికన్ల గరంగరం

న్యూయార్క్(జనంసాక్షి):అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇమిగ్రేషన్ విధానాలపై అమెరికన్లు అసంతృప్తితో ఉన్నారు ఈ అంశంలో ట్రంప్ నిర్ణయాలకు ప్రజల మద్దతు భారీగా తగ్గింది. రాయిటర్స్-ఇప్సాస్ నిర్వహించిన పోల్‌లో ఈ విషయం వెల్లడైంది. వలసలపై ఆయన తీసుకుంటున్న కఠినచర్యలు చాలాదూరం వెళ్లాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. వలసదారుల్ని అడ్డుకోవడానికి అమెరికా లోని పలు ప్రాంతాల్లో ట్రంప్ యంత్రాంగం ఇమిగ్రేషన్ ఏజెంట్లను మోహరించింది. దీనికి నిరసనగా జరిగిన ఘర్షణల్లో ఆ ఏజెంట్ల చేతిలో శనివారం మినియాపొలిస్‌లో మరో అమెరికా పౌరుడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనకు ముందు, తర్వాత అంటే శుక్రవారం నుంచి ఆదివారం మధ్య ఈ పోల్ చేపట్టగా.. ట్రంప్ నిర్ణయాలను ఆమోదించేవారి సంఖ్య తగ్గిపోయింది. తాజాగా 39 శాతం మంది ఆమోదించగా.. అంతకుముందు ఆ రేటు 41 శాతంగా ఉంది. 53 శాతం మంది ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించారు. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి వలసలకు సంబంధించిన నిబంధనలను కఠినతరం చేశారు. ఈ విషయంలో తొలుత ఆయనకు ప్రజల నుంచి భారీ ఆమోదం లభించింది.

## సింగరేణి కార్మికుల సంక్షేమానికి పెద్దపీట

రూ.1.25 కోట్ల ప్రమాద బీమా పథకం దేశవ్యాప్తంగా ఒక నమూనా పథకంగా గుర్తింపు పొందింది. 6. సింగరేణిలో పనిచేస్తున్న 30 వేల మంది కాంట్రాక్టు ఉద్యోగుల కోసం 40 లక్షల రూపాయల ఉచిత ప్రమాద బీమా పథకం అమలు చేయడం జరిగింది. 7. కారుణ్య నియామకాల్లో వారసుల గరిష్ట వయోపరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నాం. 8. సింగరేణిలో ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత 2,539 పోస్టులను భర్తీ చేయడం జరిగింది. వీటిలో 798 ఎక్స్ టర్నల్ పోస్టులు ఉండగా... 1,741 కారుణ్య నియామక ఉద్యోగాలను ఇవ్వడం జరిగిందనీ పేర్కొన్నారు. 9.క్యాథ్ ల్యాబ్‌ల ఏర్పాటు ద్వారా సింగరేణి ఆసుపత్రులను సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులుగా మార్చేందుకు చర్యలు తీసుకున్నాం అన్నారు.9. 2024-25 లో సింగరేణి చరిత్రలో అత్యధిక లాభాలు (రూ. 6,394 కోట్లు) సాధించాం. అత్యధికంగా 34 శాతం లాభాల వాటా కింద 802 కోట్ల రూపాయలను కార్మికులకు చెల్లించడం జరిగింది. పొరుగు సేవల సిబ్బందికి రూ.5,500 చొప్పున లాభాల వాటా చెల్లించడం జరిగిందనీ తెలిపారు.

## ‘వీబీ జీ రామ్ జీ’పై.. వెనకడుగు వేయలేం

తెలిపారు. ఏదైనా ఒక్కసారి చట్టరూపం దాల్చాక దానిని పాటించాల్సిందేనన్నారు. ఈ నెల 28 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో కేంద్రం మంగళవారం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించింది. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ భేటీకి అధ్యక్షత వహించారు.ఆయా అంశాలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సమావేశం అనంతరం కిరణ్ రిజిజు మీడియాతో మాట్లాడారు. అయితే, బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో.. సంబంధిత అంశాలపై చర్చలు జరపడమనేది నియమమని చెప్పారు. మోదీ ప్రభుత్వం ఎప్పుడూ నియమాలు, నిబంధనలను ఉల్లంఘించలేదన్నారు. మోదీ ప్రభుత్వం ఎప్పుడూ నియమాలు, నిబంధనలను ఉల్లంఘించలేదన్నారు.రాజ్యాంగం ప్రకారం నడచుకుంటామని చెప్పారు. ఎంపీలంతా ప్రజాసమస్యలను లేవనెత్తేందుకే ఎన్నికయ్యారని, వారికి భావప్రకటనా స్వేచ్ఛ ఉంటుందని, కానీ.. ఇతర సభ్యులు చెప్పేది వినడం కూడా బాధ్యతేనని చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగం అనంతరం సమావేశాల అజెండా పంచుకుంటామని చెప్పారు.

## ఎంపీ సంతోష్‌పై సిట్ ప్రశ్నల వర్షం

హైదరాబాద్?లోని పంజాగుట్ట పోలీస్‌స్టేషన్లో నమోదైన కేసును దర్యాప్తు జరిపేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) ఏర్పాటు చేయడం, పలువురు పోలీసు అధికారుల అరెస్టుల విషయాలు తెలిసిందే. అప్పట్లో అమెరికాలో ఉన్న ప్రధాన నిందితుడు, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచి(ఎస్ఐబీ) ఓఎస్డీగా పనిచేసిన ప్రభాకర్‌రావు గత జూన్‌లో స్వదేశానికి తిరిగి వచ్చాక దర్యాప్తు వేగంగా జరుగుతోంది.

## సీఎం రేవంత్‌కు ఎంపీ సంతోష్ గూఢచారి

లాంటి నాయకులు గేటు బయట ఉండాల్సి వచ్చిందంటే దానికి కారణం ఆయనేనని ఆరోపించారు. నిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యను పరామర్శించిన అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఎక్సైజ్ పోలీసులంటే గంజాయి సరఫరాదారులు, స్మగ్లర్లకు భయం లేదని కవిత అన్నారు. ఎక్సైజ్ పోలీసులు, అటవీశాఖ సిబ్బంది వద్ద ఆయుధాలు ఉంటేనే భయం ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో గృహ హింస పెరిగిపోతోందన్నారు. “సీఎం రేవంత్‌రెడ్డికి సంతోష్‌రావు గూఢచారి. నేను ముందునుంచి చెబుతున్న దెయ్యం ఆయనే. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ సంతోష్‌కు ఎలాంటి శిక్ష విధిస్తుందనేది వేచి చూడాలి. ఆయనకు శిక్ష పడుతుందన్న నమ్మకం నాకు లేదు” అని కవిత వ్యాఖ్యానించారు.

## పశ్చిమాసియాలో యుద్ధమేఘాలు

కోసం దీన్ని మోహరించినట్లు పేర్కొంది. ఈ బృందం ఇరాన్ సరిహద్దుల్లోని అరేబియా సముద్రంలో కాకుండా.. హిందూ మహాసముద్రంలో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఈ పరిణామాలతో ఈ ప్రాంతంలో అమెరికా సైనిక సిబ్బంది సంఖ్య మరింత పెరిగింది.

**ఎర్రసముద్రానికి వస్తే మంటలే**

ఇదిలాఉండగా.. పెంటగాన్ పలు ఫైటర్ జెట్‌లు, మిలిటరీ కార్గో విమానాలను ఈ ప్రాంతానికి తరలించనున్నట్లు మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఇరాన్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో జరిగిన ఘర్షణల్లో వేలాది మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. ఆందోళనకారులకు మద్దతుగా నిలిచిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వారికి వ్యతిరేకంగా ఇరాన్ ప్రభుత్వం ఏదైనా చర్యలు తీసుకుంటే జోక్యం చేసుకుంటామని హెచ్చరించారు. ఈ క్రమంలో భారీగా తమ సైన్యాన్ని ఇరాన్ దిశగా పంపినట్లు ప్రకటించారు. దీంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి.

అమెరికా చర్చలకు సిద్ధం..!

ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో ఇరాన్ చర్చించాలనుకుంటే అమెరికా అందుకు సిద్ధంగా ఉందని అగ్రరాజ్యానికి చెందిన అధికారి ఒకరు పేర్కొన్నారు. చర్చలు ముందుకుసాగేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో టెహ్రాన్‌కు ఇప్పటికే తెలుసని అన్నారు.

## అమెరికా లేకపోతే ఐరోపాకు రక్షణే లేదు

పెంచాల్సి ఉంటుంది. అయితే, ఐరోపా, అమెరికా పరస్పరం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది” అని మార్క్ రుట్టే వెల్లడించారు. గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకుంటామన్న ట్రంప్ హెచ్చరికలతో అమెరికా, ఐరోపా దేశాల మధ్య బంధం బీటలు వారిన సంగతి తెలిసిందే. గ్రీన్‌లాండ్‌కు మద్దతిస్తున్న ఐరోపా దేశాలపై సుంకాలను విధిస్తానని ట్రంప్ బెదిరింపులు కూడా చేశారు.

## సింగరేణి టెండర్లపై సీబీఐ విచారణ జరపాలి

రూ.10కోట్ల సింగరేణి నిధులు దుర్వినియోగం చేశారు. స్కామ్‌ల విషయంలో పాలకుల నుంచి స్పష్టమైన జవాబు లేదు. ఓబీ టెండర్లలో సైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధనతో పారదర్శకతకు పాతరేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సింగరేణి టెండర్లలో నిబంధనలు పెట్టారు. నిబంధన పెట్టిన 9 నెలల్లో ఎందరు కాంట్రాక్టర్లు సందర్శించారు. సింగరేణి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి. రింగ్ మాస్టర్ సృజన్‌రెడ్డి.. సీఎం బావమరిదేనా? కాదా? స్పష్టత ఇవ్వాలి. కాంట్రాక్టర్లను రింగ్ చేసి ప్రజాధనం దోపిడీకి యత్నిస్తున్నారు. ప్రభుత్వం రూ.వేల కోట్లు కొల్లగొడుతోందని సింగరేణి కార్మికులు గుర్తించాలి. సింగరేణి కుంభకోణాన్ని అడ్డుకోవాలని గవర్నర్‌ను కోరాం” అని కేటీఆర్ తెలిపారు.

సోలార్ పవర్ స్కాంపై కేటీఆర్

సింగరేణిలో అవినీతి వెలికితీశాక పాలకుల్లో వణుకు మొదలైందని.. తాము సోలాం పవర్ స్కాం గురించి కూడా బయటపెట్టామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నేతలు బొగ్గు గనుల కేటాయింపులపై గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ఫిర్యాదు చేశారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. భారతదేశంలో ఎక్కడైనా మెగావాట్‌కు రెండున్నర నుంచి మూడు కోట్లలో నేడు సోలార్‌లో నిర్మాణం జరుగుతుంది. కానీ తెలంగాణలో సింగరేణి పిలిచిన సోలార్ టెండర్లలో మాత్రం రూ.7 కోట్లట.. దేశం మొత్తంలో 2, 3 కోట్లలో అయ్యేది ఒక్క తెలంగాణలోనే రూ.7 కోట్లు ఎందుకు అవుతుంది.. ఇది సోలార్ పవర్‌లో స్కాం కాదా అని మేం నిలదీస్తే ఇంతవరకు సమాధానం లేదని ప్రశ్నించారు. అలాగే గనుల్లో వాడే పేలుడు పదార్థాలు, జిలెటిన్ స్టిక్స్ 30 శాతం అదనంగా రేటు పెంచారు.. ఎందుకు పెంచారని అడిగితే సమాధానం లేదన్నారు.చివరికి సింగరేణిలో ఒక డైరెక్టర్ జీవీ రెడ్డి, డైరెక్టర్ వీకే శ్రీనివాస్.. ఈ ఇద్దరూ కూడా ఈ 30 శాతం అదనంగా ఎందుకు పెడుతున్నారు. ఖర్చు ఇంత పెట్టాల్సిన అవసరం లేదు. జిలెటిన్ స్టిల్స్, పేలుడు పదార్థాల మీద 30 శాతం ఎందుకు పెంచారని డైరెక్టర్లు బోర్డులో నిలదీస్తే వాళ్ల మీద చర్యలు తీసుకున్నారు తప్ప కాంట్రాక్టర్లను లాభం చేసే పనిలో మాత్రం కాంగ్రెస్ పార్టీ వెనకకు తగ్గలేదు.. ఇది వాస్తవమా..? అని మేం నిలదీస్తే సమాధానం లేదని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ అన్ని విషయాలు ఇవాళ గవర్నర్ దృష్టికి సవివరంగా తెచ్చాం. బెదిరించి కాంట్రాక్టర్లను ఒక రింగు చేసి ప్రజాధనాన్ని.. ప్రజాధనం ఎందుకంటే సింగరేణి కాలరీస్ అనే సంస్థలో 51 శాతం ఓనర్‌షిప్ తెలంగాణ ప్రభుత్వానిది.. 49 శాతం ఓనర్‌షిప్ కేంద్రప్రభుత్వానిది. మరి ప్రభుత్వాలది అన్నప్పుడు ఈ సొమ్ము మొత్తం ప్రజలదే.. సింగరేణి కార్మికులదేనన్నారు.

**బావమరిదికి సింగరేణిని గుత్తకు రాసిచ్చిండు..**

ఈ కోల్‌బెల్ట్‌లో ఉండే మా కార్మిక సోదరులు ఆలోచన చేయాలి. వేల కోట్ల రూపాయలు ఏ రకంగా ఈ ప్రభుత్వం కొల్లగొడుతున్నదో.. దీనిపై మేం ఎన్నిసార్లు అడిగినా సమాధానం రావడం లేదన్నారు. వాస్తవేమేంటంటే అన్నదమ్ముళ్లు దోచుకున్నది రేవంత్‌రెడ్డికి సరిపోవడం లేదట.

## తెలంగాణలో పులుల గణన సర్వే విజయవంతం

**తెలంగాణ అటవీ శాఖ ఆధ్వర్యంలో లెక్కలు పూర్తి**



హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ అటవీ శాఖ ఆధ్వర్యంలో పులుల గణన సర్వే విజయవంతంగా ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా జనవరి 19 నుంచి 25 వరకు ఆరు రోజులపాటు శాస్త్రీయ పద్ధతుల్లో అటవీ శాఖ అధికారులు ఈ సర్వే చేపట్టారు. సమ్మక్క - సారలమ్మ జాతర నేపథ్యంలో ములుగు జిల్లా మినహాయించి.. మిగతా 32 జిల్లాల్లో సర్వే పూర్తి చేసినట్లు అటవీ శాఖ అధికారులు వెల్లడించారు. రోజుకు రెండు కిలోమీటర్ల ట్రాన్సెక్ట్ సర్వే నిర్వహించి అటవీ వృక్షజాలం, ఆహార జంతువుల సాంద్రతపై అటవీశాఖ అంచనా వేసింది. క్షేత్ర స్థాయిలో సేకరించిన సమాచారాన్ని ఓ-ూఖీఎఖూ యాప్‌లో నమోదు చేసి వైల్డ్‌లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా రిమోట్ సర్వర్‌లో అప్‌లోడ్ చేశారు. ప్రాథమిక గణాంకాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా పులులు, ఇతర మాంసాహార జంతువుల ఉనికికి సంబంధించి 994 ఆధారాలు లభ్యమయ్యాయి. 552 పెద్ద శాకాహార జంతువులకు సంబంధించిన ఆధారాలు గుర్తించారు. ఇతర వన్యప్రాణుల ఆనవాళ్లు కూడా పెద్ద సంఖ్యలో లభ్యమైనట్లు అటవీ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ సర్వేలో 4,512 మంది అటవీ శాఖ సిబ్బందితో పాటు దేశ నలుమూలల నుంచి వచ్చిన 1,677 మంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఉగ్రవాదాన్ని చట్టబద్ధం చేసేందుకు పాక్ కుట్ర

**భారత్ మండిపాటు**

న్యూయార్క్(జనంసాక్షి):ఐరాసలో పాకిస్థాన్ వైఖరిని భారత్ మరోసారి ఎండగట్టింది ఆపరేషన్ సిందూర్‌పై ఆ దేశ రాయబారి చేసిన తప్పుడు ప్రచారాన్ని గట్టిగా తిప్పికొట్టింది. ఉగ్రవాదాన్ని చట్టబద్ధం చేసేందుకు ఆ దేశం ప్రయత్నిస్తోందని మండిపడింది.సోమవారం ఐరాస భద్రతా మండలి సమావేశంలో పాక్ రాయబారి ఆసిమ్ ఇఫ్తికార్ అహ్మద్ మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ జమ్మూకశ్మీర్, సింధూ జలాల ఒప్పందం గురించి ప్రస్తావించారు. ఉగ్రవాదాన్ని శిక్షిస్తూ సరికొత్త సాధారణ స్థితి నెలకొల్పినట్లు భారత్ చెబుతున్న పరిస్థితి ఏమీ కనిపించడం లేదని పేర్కొన్నారు. ఈ విషయం ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో తమ ప్రతిస్పందనతోనే తేలిపోయిందని వ్యాఖ్యానించారు. దీనిపై ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ ఘాటుగా స్పందించారు. అంతర్జాతీయ వేదికల్లో పాక్ ప్రతిసారీ భారత్‌కు, దేశ ప్రజలకు హాని కలిగించడమే అజెండాగా పెట్టుకుందని మండిపడ్డారు. ఈ సందర్భంగా పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి, ఆ తర్వాత భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గురించి వివరించారు. జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని హరీశ్ పునరుద్ఘాటించారు. భారతదేశ అంతర్గత విషయాలపై వ్యాఖ్యానించే హక్కు పాక్‌కు లేదన్నారు. 65ఏళ్ల క్రితం విశ్వాసం, స్నేహస్ఫూర్తితో భారత్ సింధూ జలాల ఒప్పందం చేసుకున్న విషయాన్ని గుర్తుచేశారు. కానీ, పాక్ ఉగ్రవాదాన్ని ఎగదోస్తూ.. ఒప్పందాన్ని ఉల్లంఘించిందన్నారు. అందుకే భారత్ ఆ ఒప్పందాన్ని నిలిపివేసిందన్నారు.



## మహాఘట్టానికి వేళాయె..

ఈసారి సౌకర్యాల కల్పనతోపాటు నిర్మాణ పనులనూ ఏకకాలం చేపట్టారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ భక్తులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. ఒకవైపు వనదేవతల గ ద్దెల పునర్నిర్మాణ పనులు సాగుతున్న సమయంలోనే లక్షలాది మంది ముందస్తుగా అమ్మలను దర్శించుకున్నారు. ప్రధాన జాతర తేదీల్లో భక్తుల రద్దీ కారణంగా గద్దెల ప్రాంగణం వద్ద అమ్మల దర్శనం ఆషామాషీ విషయం కాదు. ఈసారి గద్దెల పునర్నిర్మాణం నేపథ్యంలో ప్రాకారం విస్తరించారు. రూ.100 కోట్లతో చేపట్టిన ఈ పనులు ఈసారి జాతరకే వన్నె తీసుకొచ్చాయి. విస్తరణ నేపథ్యంలో ఏకకాలంలో 9-10 వేల మంది దర్శించుకొనే వెసులుబాటు ఉంటుందని చెబుతున్నారు. వనదేవతలు సమ్మక్క-సారలమ్మ మహాజాతర ఒక ఘట్టం మంగళవారం ప్రారంభం కానున్నది. ఊరట్టం పంచాయతీ కన్నెపల్లి గ్రామం నుంచి పోలెబోయిన వంశీయులు మేడారంలోని జంపన్నవాగు ఒడ్డున ఉన్న గద్దెపై రాత్రి 7 గంటలకు జంపన్నను తీసుకురానున్నారు. జంపన్నను ఆదివాసీల్లోని నాలుగో గొట్టుకు చెందిన పోలెబోయిన వంశీయులు దశాబ్దాలుగా కొలుస్తున్నారు. గతంలో ఇంటివద్దనే పూజలు చేసుకునేవారు. 2022 నుంచి జంపన్నను గద్దెకు తీసుకువస్తున్నారు. గతంలో జంపన్నను తీసుకువచ్చిన పోలెబోయిన సత్యం గతేడాది అనారోగ్యంతో మరణించడంతో ఈసారి అతడి సోదరుడు శ్రీను ఆ బాధ్యతలు తీసుకున్నారు. మేడారం మహాజాతర బుధవారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం పూనుగొండ్లలో కొలువైన పెనుక వంశీయుల ఇలవేల్పు, సమ్మక్క భర్త పగిడిద్దరాజును మేడారానికి తీసుకెళ్తారు. మహాజాతర పగిడిద్దరాజు చేరికతో ప్రారంభమవుతుంది. మంగళవారం తెల్లవారుజాము నుంచే గ్రామంలో పెనుక వంశీయులు పగిడిద్దరాజు ఆలయాన్ని శుద్ధి చేసి ముగ్గులు వేసి మామిడి తోరణాలతో అలంకరిస్తారు. గ్రామంలోని పెనుక వెంటేశ్వర్లు ఇంట్లో పగిడిద్దరాజుకు ఆదివాసీ సంప్రదాయంలో ప్రత్యేక పూజలు చేస్తారు. అక్కడి నుంచి పాన్పును ఊరేగింపుగా గ్రామంలోని ఆలయానికి తీసుకెళ్తారు. అనంతరం పడగ రూపంలో పగిడిద్దరాజును పెళ్లికొడుకుగా ముస్తాబు చేసి ఊరేగింపుగా మేడారానికి బయల్దేరుతారు. అటవీ మార్గంలో కాలినడకన వెళ్తూ మంగళవారం రాత్రి లక్ష్మీపురంలో బస చేస్తారు. బుధవారం ఉదయం మళ్లీ మొదలై మధ్యాహ్నం వరకు మేడారం చేరుకుంటారు. గద్దెలపై పగిడిద్దరాజును ప్రతిష్ఠించడంతో మహాజాతర మొదటి ఘట్టం మొదలవుతుంది.

దేశవిదేశాల నుంచి ఫోటోగ్రాఫర్లు, విలేకర్లు రాక మేడారం జాతరలో మీడియా మేనేజ్‌మెంట్ అనేది అత్యంత ప్రధానమైనది, కీలకమైనది, సంక్లిష్టమైనది. అయితే సాంకేతికత పెరిగిన కారణంగా మీడియా కవరేజ్ చాలా సులువుగా మారింది. ఒక్క సెల్‌ఫోన్‌తో ప్రపంచ వ్యాప్తంగా సమాచారన్ని చేరవేసే అవకాశం రావడంతో జాతరలో ప్రత్యేకతలను విలేకరులు ఎప్పటికప్పుడు తమ కార్యాలయాలకు చేరవేస్తుంటారు. ఇంకా చెప్పాలంటే ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకర్లు పోటీపడి జాతరను కవర్ చేయడం చూస్తున్నాం. ఈ జాతర జరిగే నాలుగు ర ఓజులే కాకుండా నెల ముందునుంచి తరవాత ఓ పక్షం రోజుల వరకు నిరంతరం ప్రతి సూక్ష్మ అంశాన్ని ప్రజలకు తెలియజేస్తుంటారు. ఈ జాతర కవరేజీకి డీపీఆర్వో కార్యాలయం నుంచే దాదాపు వెయ్యి మీడియా పాస్‌లు జారీచేయడం, దానికితోడు మరో రెండు వందలకు పైగా దేశ, విదేశీ జర్నలిస్టులు కవరేజీ చేసేందుకు చేస్తారు. జాతరపై అధ్యయనం చేసేందుకు, జాతర అంశాలను తమ కెమెరాల్లో బంధించేందుకు ఎంతోమంది ఫోటోగ్రాఫర్లు కూడా వస్తారు. గిరిజన సంస్కృతీ, సాంప్రదాయాలు, మొక్కులు, జాతర జరిగే తీరు, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే గిరిజన జాతుల సంస్కృతీ సంప్రదాయాలను తమ కథనాలతో పాటు, ఫోటోల ద్వారా అందించేందుకు ఉత్సాహం చూపుతారు.

## తెలంగాణా కుంభమేళాను వైభవంగా జరుపుకోవాలి

**రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్‌శుభాకాంక్షలు**

హైదరాబాద్(జనంసాక్షి):ఆత్మ గౌరవానికి ప్రతీకలుగా కొలిచే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతర సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా, తెలంగాణా కుంభమేళాగా పేరొందిన మేడారం మహా జాతరను వైభవంగా జరుపుకోవాలని పిలుపు నిచ్చారు. గిరిజన ఆదివాసీ ఆచార సంప్రదాయాలతో నాలుగు రోజుల పాటు జరిగే పండుగను వన దేవతల మహోత్సవంగా జరుపుకోవాలని అన్నారు. కోటిన్నరకు పైగా భక్తులు తరలి వచ్చే జాతరకు రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా ఘనంగా ఏర్పాట్లు చేసిందని తెలిపారు. చరిత్రలో నిలిచిపోయేలా మేడారం ఆలయాన్ని ప్రజా ప్రభుత్వం పునర్నిర్మించిందని గుర్తు చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా భారీగా నిధులు కేటాయించిందని గుర్తు చేశారు.

## ప్రభుత్వ టీచర్లు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలి

చదువుకోవాలన్నది తమ ప్రభుత్వ ఆశయమని చెప్పారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ పిల్లలను సర్కారు పాఠశాలల్లో చదివించి మార్పు తీసుకురావాలని ఈ సందర్భంగా కోమటిరెడ్డి సూచించారు.

అధిక ఫీజులతో అడ్డగోలు దోపిడీ

కార్పొరేట్ స్కూళ్లలో అధిక ఫీజులతో ప్రజలను దోచుకుంటున్నారని.. తాను విద్యాశాఖ మంత్రి అయితే అలాంటి స్కూళ్లను మూసివేయిస్తానని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. విద్య వ్యాపారం కావద్దని తేల్చిచెప్పారు. మంగళవారం నల్గొండ టౌన్‌లోని బొట్టుగూడలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన ప్రభుత్వ పాఠశాలను ఆయన ప్రారంభించారు. అనంతరం కోమటిరెడ్డి మాట్లాడుతూ.. ’నల్లగొండ ప్రజల రుణం తీర్చుకోవడానికే నల్లగొండ మున్సిపాలిటీని కార్పొరేషన్ చేశా. కేంద్రం నుండి నిధులు తెచ్చి నల్లగొండ రూపు రేఖలు మారుస్తానని అన్నారు. నేను ప్రధాని నరేంద్ర మోదీని కలిస్తే వెయ్యి, 2 వేల కోట్ల రూపాయల నిధులైనా ఇస్తారు. విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుంది. నాకు ఉత్సాహం ఉంటే ఎన్నికల్లో మళ్లీ పోటీ చేస్తా. లేకుంటే ప్రతీక్ స్కూల్‌లో విద్యార్థులను చదివిస్తూ జీవితం గడుపుతానన్నారు. ఈ స్కూల్ విద్యార్థులను ఆణిముత్యాల్లా తీర్చిదిద్ది ఐఏఎస్, ఐపీఎస్‌లుగా తయారు చేయాలి. నిజాయితీగా బతికా.. పేద వారికి సహాయం చేశా. చదువంటే ర్యాంకులు మాత్రమే కాదని ఓ ఆలోచన చేశాం. విద్యకు ప్రాధాన్యత ఇచ్చి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నాం. బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలలో పూర్తిగా డిజిటల్ విద్యను అందిస్తాం’ అని అన్నారు. సరైన విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని వెంకట్‌రెడ్డి అన్నారు. విద్యకు రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. బొట్టుగూడలో అత్యాధునిక వసతులతో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొత్తగా నిర్మించిన ప్రభుత్వ పాఠశాలను ఆయన ప్రారంభించారు. రూ.8కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ పాఠశాలలో అన్ని సౌకర్యాలు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడినా తొలి పదేళ్లలో మన సమస్యలు తీరలేదని మంత్రి అన్నారు. ప్రతి నియోజకవర్గంలో దాదాపు రూ.200కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని.. కులమతాలకు అతీతంగా విద్యార్థులు చదువుకోవాలన్నది తమ ప్రభుత్వ ఆశయమని చెప్పారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ పిల్లలను సర్కారు పాఠశాలల్లో చదివించి మార్పు తీసుకురావాలని ఈ సందర్భంగా కోమటిరెడ్డి సూచించారు. తాను విద్యాశాఖ మంత్రిని అయితే కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీలు బంద్ చేయడం ఖాయమన్నారు. విద్య వ్యాపారం కాదన్న ఆయన... కార్పొరేట్ విద్యా సంస్థలు పేదలను దోచుకుంటున్నాయని ఆరోపించారు. అత్యాధునిక డిజిటల్ క్లాస్ రూమ్ లు, లైబ్రరీ, ఆడిటోరియం, ఇండోర్ స్టేడియం లతో 8 కోట్ల నిర్మాణ వ్యయంతో 3 అంతస్తుల్లో ఈ స్కూల్ ను నిర్మించారు. ప్రతీక్ ఫౌండేషన్ నిర్మించిన ప్రభుత్వ స్కూల్ ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. ఆరోగ్యం సహకరిస్తే వచ్చే ఎన్నికల్లో నల్లగొండ నుండే పోటీచేస్తానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున నాణ్యమైన విద్య అందించాలని నిర్ణయం తీసుకుందన్నారు. అభివృద్ధి కోసం తాను ఏది అడిగినా సీఎం కాదనరని చెప్పారు. నల్లగొండ మున్సిపాలిటీని అభివృద్ధి చేసేందుకే కార్పొరేషన్ గా మార్చామని అన్నారు. కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చి నల్లగొండ కార్పొరేషన్ ను అభివృద్ధి చేస్తానని చెప్పారు. నల్లగొండ పట్టణంలో మరో ఆరు నెలల్లో 24 గంటలు తాగు నీరు అందిస్తానని చెప్పారు. కొడంగల్ కు ఎన్ని నిధులు ఇస్తే తన నియోజకవర్గానికి అన్ని నిధులు ఇవ్వాలని సీఎం ను కోరినట్లు తెలిపారు.

# మేడారంలో స్పెషలిస్ట్ డాక్టర్లతో వైద్య సేవలు

- అధికారులను ఆదేశించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ
- 50 పడకల హాస్పిటల్, మెడికల్ క్యాంపుల్లో అందుతున్న సేవలపై ఆరా



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఈ నెల 28 నుంచి 31 వరకూ మేడారంలో జరగనున్న సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చే భక్తులకు వైద్యపరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. చిన్నపాటి అనారోగ్య సమస్య వచ్చినా తక్షణం స్పందించి వైద్యం అందించేలా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. జాతర గద్దెల వద్ద ఏర్పాటు చేసిన 50 పడకల హాస్పిటల్, మినీ హాస్పిటల్స్, ప్రధాన మెడికల్ క్యాంపుల్లో స్పెషలిస్ట్ వైద్యులను డిప్యూట్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తు, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవిందర్ నాయక్, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరేంద్ర కుమార్, వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. జాతరలో ఏర్పాటు చేసిన 3 హాస్పిటళ్లు, 30 మెడికల్ క్యాంపులు, జాతరకు వెళ్లే ప్రధాన రహదారుల్లో ఏర్పాటు చేసిన మరో 42 మెడికల్ క్యాంపుల్లో అందిస్తున్న వైద్య సేవలపై మంత్రి ఆరా తీశారు. 3 హాస్పిటళ్లు, 72 మెడికల్ క్యాంపుల్లో కలిపి 544 మంది డాక్టర్లు సహా మొత్తం 3199 మంది సిబ్బందిని డిప్యూట్ చేశామని అధికారులు మంత్రికి వివరించారు. అవసరమైన అన్ని రకాల మెడిసిన్స్, కన్జుమబుల్స్, ఎక్విప్‌మెంట్ అందుబాటులో ఉంచుకున్నామని తెలిపారు. మేడారంలో గద్దెల వద్ద 50 పడకల హాస్పిటల్, జంపన్న వాగు వద్ద 6 బెడ్ల హాస్పిటల్, ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో మరో మినీ హాస్పిటల్ ఏర్పాటు చేసి, స్పెషలిస్ట్ డాక్టర్లతో వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకూ 11,625 మందికి వైద్య సేవలు అందించామని వెల్లడించారు. పేషెంట్లను తరలించడానికి (108) అంబులెన్స్‌లు 38, బైక్ అంబులెన్స్ 40 సిద్ధంగా ఉంచుకున్నామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జాతరలో ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్‌పై నిఘా పెట్టాలని, నాసిరకం ఆహార పదార్థాలను విక్రయించే షాపులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. జాతరలో ఏర్పాటు చేసిన 3 హాస్పిటల్స్, ముఖ్యమైన లొకేషన్లలో ఉన్న మెడికల్ క్యాంపుల్లో స్పెషలిస్ట్ డాక్టర్లను డిప్యూట్ చేయాలన్నారు. తక్షణమే మేడారం వెళ్లి, జాతర అయిపోయే వరకూ అక్కడే ఉండి పర్యవేక్షించాలని పబ్లిక్ హెల్త్ డైరెక్టర్, డాక్టర్ రవిందర్ నాయక్‌ను మంత్రి ఆదేశించారు.

### రిఫరల్ హాస్పిటల్స్‌గా ములుగు జీజీహెచ్, ఎంజీఎం

జాతర ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులతో పాటు, వివిధ జిల్లాల నుంచి మేడారం చేరుకునే 8 ప్రధాన రూట్లలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపుల్లోనూ డాక్టర్లు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. ఆపద సమయంలో నిమిషాల వ్యవధిలోనే పేషెంట్లను షిఫ్ట్ చేసి, వారికి వైద్యం అందించాలన్నారు. ఒకవేళ పేషెంట్‌కు హాస్పిటల్ కేర్ అవసరం పడితే, ములుగు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు, వరంగల్ ఎంజీఎంలకు తరలించాలని మంత్రి సూచించారు. ఈ రెండు హాస్పిటళ్లలో డాక్టర్లు, సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు.

# ఈయేడు 600 హుండీల ఏర్పాటు

- డిజిటల్ చెల్లింపులకు సైతం అవకాశం

**ములుగు, జనవరి 27 (జనంసాక్షి) :** మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో భక్తులు వేసే కానుకల కోసం ఈసారి 600 హుండీలను ఏర్పాటు చేస్తున్నారు. గత జాతరలో 470 హుండీలను ఏర్పాటు చేశారు. వనదేవతల గద్దెల ప్రాంగణం పెరగడంతో ఆ మేరకు హుండీల సంఖ్యను పెంచాలనే నిర్ణయాన్ని తీసుకున్నారు. వీటికి పోలీసు శాఖ కూడా అనుమతి ఇచ్చింది. ఇది వరకు సమ్మక్క, సారలమ్మ జాతర గద్దెల ప్రాంగణం చిన్నదిగా ఉండేది. జాతర జరిగిన మూడు రోజులు భక్తులతో క్రిక్కిరిసి పోయేది. దీనితో హుండీలను ఏర్పాటు చేయడానికి చాలినంత స్థలం ఉండేది కాదు. ఈ సారి అలాంటి పరిస్థితి ఉండదు. రూ101 కోట్ల వ్యయంతో తల్లుల గద్దెలను ఆధునీకరించారు. గ్దదెల ప్రాంగణాలను గతంలో కన్నా విస్తరించారు. శిలాస్థంభాలతో సుందరీకరించారు. ఈ దృష్ట్యా ఈ సారి హుండీలను 600 వరకు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గత జాతర వరకు భక్తులు తమ కానుకల ను హుండీలో మాత్రమే వేసే అవకాశం ఉం దేది. ఈసారి డిజిటల్ పేమెంట్ల అవకాశం కల్పించారు. జాతర ప్రాంగణంలో క్యూఆర్ కోడ్‌లను అందుబాటులో ఉంచారు. భక్తులు స్కాన్ చేసి తమ కానుకలను నగుదు రూపంలో ఫోన్ ద్వారా చెల్లించవచ్చు. దీంతో సాంప్రదాయిక గిరిజన జాతర ఆధునికతను సంతరించుకున్నట్లయింది. మేడారం జాతర అంటే బంగారం (బెల్లం). జాతర వచ్చిందంటే బెల్లం కొనుగోళ్లు జోరుగా సాగుతాయి. కోరిన కోర్కెలు నెరవేరితే నిలువెత్తు బంగారం ఇస్తామని మొక్కుకోవడం ఆనవాయితీ. తులాభారం వేసి నిలువెత్తు బంగారాన్ని తల్లులకు సమర్పించేవారు. కానీ ఇప్పుడు ట్రెండ్ మారింది. భక్తులు నిలువెత్తు బంగారం చెల్లిస్తామన్న మొక్కును చెల్లించుకుంటున్నారు కానీ అదిపూర్తిగా బెల్లం రూపంలో కాదు. భక్తు లు ఇది వరకటిలా తమ బరువును బట్టి తూగే బెల్లాన్ని మొత్తంగా కొనడంలేదు. మొత్తం బరు వులో తూగే బెల్లంలో ఒకటింట మూడో వంతు బెల్లం కొని మిగతా మొత్తాన్ని ఆ విలువ మేర కు నగదు రూపంలో హుండీలో వేస్తున్నారు. దీని వల్ల బెల్లాన్ని గ్దదెల వరకు మోసుకు వెళ్లే శ్రమ తగ్గడమే కాకుండా అంత బెల్లాన్ని పంచిపెట్టడంలో ఎదురయ్యే ఇబ్బందులు కూడా తొలుగుతున్నాయి.

# మహాజాతరకు ఆర్టీసీ విస్తృతంగా ఏర్పాట్లు

- భక్తుల కోసం 4వేల ప్రత్యేక బస్సుల కేటాయింపు




**ములుగు, జనవరి27 (జనంసాక్షి) :** మేడారం మహజాతరకు ఆర్టీసీ విస్తృతంగా ఏర్పాట్లు చేసింది. జాతరకు రాష్ట్ర నలుమూలల నుంచి 20 లక్షల మంది భక్తులను తరలించేందుకు ఏర్పాట్లు చేస్తుంది. 4వేల ఆర్టీసీ బస్సులను సిద్ధం చేసింది. 10,441 మంది సిబ్బందిని నియమించి సేవలను విస్తృత పరిచేందుకు ఏర్పాట్లు చేసింది. వరంగల్ రీజియన్‌లో 51 పాయింట్లను ఏర్పాటు చేసింది. హన్మకొండలో హయగ్రీవచారి మైదానం, వరంగల్‌లో పండ్ల మార్కెట్‌లో మేడారం బస్సు పాయింట్స్‌ను ఏర్పాటు చేసింది. అలాగే జాతరకు వెళ్లలేని భక్తుల కోసం ఆర్టీసీ వినూత్న తరహాలో కొత్త స్కీం ప్రవేశ పెట్టింది. 30మంది భక్తులు ఉంటే ఇంటికే ఆర్టీసీ బస్సును పంపిస్తుంది. ఇప్పటికే మేడారం ప్రసాదాన్ని(బెల్లం) భక్తులకు ఇంటికి చేర్చేందుకు ప్రత్యేకంగా కార్గో సర్వీసు ప్రారంభించింది. అలాగే బస్సు సౌకర్యాలు, చార్జీలు, రూట్ మ్యాప్ తదితర వివరాల కోసం ప్రత్యేకంగా మేడారం విత్ ఆర్టీసీ పేరుతో ఓ యాప్‌ను రూపొందించింది. గత జాతరలో 3491 బస్సుల ద్వారా 16.82 లక్షల మంది ప్రయాణికులను చేరవేయగా, ప్రస్తుతం 20లక్షల మంది భక్తులను తరలించనున్నారు. వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాలతో పాటు హైదరాబాద్ రీజియన్ నుంచి బస్సులను కేటాయించారు. మేడారంలో 50 ఎకరాల్లో తాత్కాలిక బస్టాండ్‌ను ఏర్పాటు చేసి 9 కిలోమీటర్ల పొడవుతో 50క్యూలను ఏర్పాటు చేశారు. ఇందులో ఒకేసారి 20వేల మంది భక్తులకు వసతి కల్పించనున్నారు. ప్రయాణికుల నిరీక్షణ, సిబ్బంది విశ్రాంతి గదులు, నిర్వహణ కార్యకలాపాల కోసం 1.10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేశారు. వెయ్యి బస్సుల పార్కింగ్ కోసం మేడారంతో పాటు కామారంలో సౌకర్యాలు కల్పించారు. 7వేల మంది డ్రైవర్లు, 1811 మంది కండక్టర్లు, 759 మంది భద్రతా సిబ్బం ది, 153 మంది అధికారులతో కలిసి మొత్తం 10,441 మంది ఉద్యోగులకు విధులు కేటాయించారు. ట్రాఫిక్ జామ్ లాంటి సమస్యలు ఏర్పడకుండా పెట్రోలింగ్ పార్టీని సైతం నియమించారు.

# లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మించాలి

## అప్పుడే వలసలు ఆగుతాయ్

- ప్రాణాలతో వలసలు వెళ్లి శవలై తిరిగి వస్తున్నారు!
- ప్రభుత్వాలు అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నాయి ఇది మానుకోవాలి.!
- రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే లక్ష్మీదేవిపల్లి నిర్మించలేకపోతున్నారు..!
- ప్రజా సంఘాల పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలో నిజనిర్ధారణ..!






**రంగారెడ్డి ప్రతినిధి (జనంసాక్షి) :** లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మిస్తే వలసలు ఆగుతాయని ప్రజాసంఘాల పాలమూరు అధ్యయన వేదిక ఆధ్వర్యంలోని నిజనిర్ధారణ కమిటీ అభిప్రాయపడింది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పరిధిలోని చౌదర్‌గూడ మండల శివారు ప్రాంతాలలో గిరిజనులు తమ ప్రాంతాలను వదిలి మహారాష్ట్ర ముంబై హైదరాబాద్ నగరం లాంటి ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని, బతుకుదెరువు కోసం వలసలు వెళ్లి ప్రమాదాలు చోటుచేసుకొని ప్రాణాలు కోల్పోతున్నారని పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి ప్రజాసంఘాల నాయకులు టీజీ. శ్రీనివాస్ (తెలంగాణ విద్యావంతుల వేదిక) అర్జునప్ప (తెలంగాణ ప్రజా ఫ్రంట్) తిరుమలయ్య (పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కారదర్శి) రవీంద్రనాథ్ పాలమూరు అధ్యయన వేదిక నర్సింలు రామచందర్ తదితరులు చౌదర్ గూడ మండల పరిధిలోని చెగిరెడ్డి ఘనపూర్ ఉమ్మడి గ్రామ పంచాయతీలైన పరిధిలోని వేపకుచ్చతండా చింతకుంట తండాల్లో పర్యటించి నిజానిర్ధారణ చేసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన తండాలలో దయనీయ దుస్థితులు ఉన్నాయని సుమారు ఒక్కో తండాలో 80, 90 కుటుంబాలు ఉంటే అందులో నుండి 60,70, కుటుంబాలు మహారాష్ట్ర పూణే ముంబై వలసలు వెళ్లారని ఎంతో కొంత భూమి ఉన్న సాగు చేసుకోవడానికి సాగునీరు లేకనే వలసలు వెళు న్నారని ఎన్ని బోర్లు వేసిన చుక్క నీరు రాకపోవడంతో వలసలు వెళ్తున్నారని ఈ వలసలు నివారించాలంటే ఇక్కడ స్థానికంగా లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మించాలని గత పాలకులు ఈ ప్రాంత రైతులను మోసం చేశారని ప్రస్తుత ప్రభుత్వం కూడా అలాగే మోసం చేస్తుందని రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసమే లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మించలేక పోతున్నారని ఇప్పటివరకు లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణా నికి రెండేళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు మొదటి ప్రియార్టీ ఇవ్వలేదని ఇక్కడ జరిగిన మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని ప్రజల జీవితాలతో ప్రభుత్వాలు ఆడుకోవద్దని ఇక్కడ రైతులకు నీళ్లు ఇవ్వకుండా ప్రజలను చంపుతున్నారని లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమం తీసుకుంటమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆకాష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

### వలసలను నివారించాలి : ప్రొఫెసర్ హరగోపాల్



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పరిధిలోని చౌదర్ గూడ మండలంలో గిరిజనుల వలసలపై ప్రొఫెసర్ హారగోపాల్ స్పందించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వలసలు ఆగడం లేదు ప్రభుత్వం స్పందించి వలసలు నివారించాలని, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగమైన లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మించాలని, ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలని కోరారు.

# టీజీవో అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ డైరీ ఆవిష్కరణ




**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఖైరతాబాద్ హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ పరిపాలనా భవనంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ 2026 డైరీని ఆవిష్కరించారు. హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం. బి కృష్ణ యాదవ్, కార్యదర్శి ఎం.ఏ.అబ్దుల్ ఖాదర్ అధ్యక్షతన కె.అశోక్ రెడ్డి, ఎం.డి, మయాంక్ మిట్టల్, ఈడి హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ, టిజివో సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు, రాష్ట్ర జనరల్ సెక్రటరీ బి.శ్యామ్ చేతుల మీదుగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ 2026 డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జయప్రదంగా జరిగినది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ బ్రాంచ్‌కు కార్యాలయ భవనానికి స్థలం కేటాయింపు, టి జి వో హైదరాబాద్ జిల్లా బ్రాంచ్ అధికారులకు కొరకు జి.ఎచ్.ఎం.సి పరిధిలో గృహ నిర్మాణ స్థలం కోరారు. రాష్ట్ర ఉద్యోగ సమాజం ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఎంప్లాయ్ హెల్త్ స్కీం వెంటనే అమలు అయ్యేలా యుద్ధ ప్రాతిపదికన కార్యాచరణ చేపట్టాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ అసోసియేషన్ ట్రెజరర్ ఎస్.సహదేవ్, కోటాజీ, షౌకత్, లక్ష్మణ్, హైదరాబాద్ జిల్లా టిజివో సంఘం అసోసియేట్ ప్రెసిడెంట్ జి.ఆశన్న, ట్రెజరర్ మడుగూరి వెంకటరమణ, మహిళా అధ్యక్షురాలు ఎస్.ఎంజుల రెడ్డి, సంయుక్త కార్యదర్శులు డాక్టర్. కొత్త విద్యా సాగర్, మంచాల రవిందర్, పి.పెరయ, డాక్టర్.సునీత జోషి, ఎండి గౌస్, పబ్లికేషన్ సెక్రటరీ శ్రవణ్ రెడ్డి, ఆఫీస్ సెక్రెటరీ, గోపాలకృష్ణ, కార్యనిర్వాహక సభ్యులు టివి సరస్వతి, డాక్టర్.సాయిబాబా, బి.జ్యోతి, సిజిఎం చంద్రజ్యోతి, సిటీ, వివిధ జిల్లాల ఆఫీస్ బేరర్స్, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హైదరాబాద్ బ్రాంచ్ ప్రాథమిక సభ్యులందరూ కార్యక్రమానికి పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ పట్టుబడ్డ హౌజింగ్ ఎఇ

**ఆదిలాబాద్, జనవరి27 (జనంసాక్షి) :** లంచం తీసుకుంటూ ఔట్ సోర్సింగ్ ఏఈ శ్రీకాంత్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. వివరాల్లోకి వెళ్తే..ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలోని హౌసింగ్ శాఖలో ఔట్ సోర్సింగ్ ఏఈగా పనిచేస్తున్న శ్రీకాంత్ రూ.10,000 లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుపడ్డారు. నార్నూర్‌లోని ఇందిరమ్మ ఇంటికి సంబంధించిన ఫొటోలను ఆన్‌లైన్‌లో అప్డేట్ చేయడానికి ఏఈ శ్రీకాంత్ లబ్దిదారుల వద్ద నుంచి రూపాయలు 20,000 డిమాండ్ చేశాడు. దీంతో లబ్దిదారులు ఏసీబీని ఆశ్రయించారు. వారి సూచన మేరకు పదివేల రూపాయలకు ఒప్పందం కుదుర్చుకొని లంచం తీసుకుం టుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితున్ని ఏసీబీ కరీంనగర్ కోర్టులో హాజరు పర్చినట్లు తెలిపారు.

# టీవీ ఛానెల్ డిబేట్‌లో అవమానం

### గుత్తాకు ఫిర్యాదు చేసిన తక్కళ్లపల్లి

**హైదరాబాద్, జనవరి 27 (జనంసాక్షి) :** ఓ టీవీ ఛానెల్ డిబేట్‌లో తనకు జరిగిన అవమానంపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. శాసనమండలి ప్రతిపక్ష నేత, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు అయిన సిరికొండ మధుసూధనాచారి నేతృత్వంలో.. ఇవాళ బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు మండలి ఛైర్మన్ కలిశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ తన ఫిర్యాదును ఛైర్మన్‌కు అందజేశారు. ఏబీఎన్ డిబేట్‌లో తనకు జరిగిన అవమానంపై చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో కోరారు. ఇటీవల ఓ చానల్‌లో జరిగిన ఓ డిబేట్ సందర్భంగా రవీందర్ రావును గెట్‌అవుట్ అంటూ అవమానించారు.

# సకాలంలో చెల్లించని బోనస్

- కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డ వేముల

**నిజామాబాద్, జనవరి27 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు అసెంబ్లీ ఎన్నికల్లో అనేక హామీలు గుప్పించి, ప్రజలను మోసం చేసిందని మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. రైతులకు ప్రధానంగా పెట్టుబడి సాయం రూ.15వేలు, రైతుబీమా, రూ.2లక్షల్లోపు రుణమాఫీ, సకాలంలో ఎరువులు, విత్తనాలు, సాగుకు ఉచిత విద్యుత్, సాగు నీరు, పంట ఉత్పత్తుల కొనుగోళ్లు వంటివి అనేక హామీలను ఎగవేశారని అన్నారు. ఆరుగాలం శ్రమించి పంటలు పండించిన రైతులను ప్రోత్సహించేందుకు పంట ఉత్పత్తులకు క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ చెల్లిస్తామంటూ పీసీసీ చీఫ్ హోదాలో రేవంత్ రెడ్డి ప్రగల్భాలు పలికి మాటతప్పారని అన్నారు. ఆరు గ్యారెంటీలంటూ ఉన్న హామీలను కూడా పక్కన పెట్టారని అన్నారు. సన్న ధాన్యానికి మాత్రమే బోనస్ వర్తింపజేస్తామని అధికారంలోకి వచ్చాక మాట మార్చారని మండిపడ్డారు. ఆ తర్వాత సన్న వడ్లకు మాత్రమే ఇస్తామంటూ బుకాయించారు. సన్న వడ్లకు సైతం క్వింటాకు రూ.500 బోనస్ సరిగా అమలు కావడం లేదన్నారు. గత యాసంగిలో ధాన్యం అమ్ముకున్న రైతులకు బోనస్ జమ కాలేదు. యాసంగి, వానాకాలం సీజన్‌లు ముగిసి యాసంగి వచ్చినప్పటికీ బోనస్ బకాయిలు చెల్లింపుపై ప్రభుత్వం అశ్రద్ధ చూపుతోందని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుకు దిక్కూ మొక్కూ లేకుండా పోయిందన్నారు. కేసీఆర్ పరిపాలనలో ఠంచనుగా అమలైన రైతు అనుకూల పథకాలన్నీ అతీగతీ లేకుండా పోతున్నాయన్నారు.

# నగదు రహిత చికిత్సలకు.. ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని అమలు చేయండి!

- సీఎస్‌ను కోరిన తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి



**హైదరాబాద్ (జనంసాక్షి) :** రాష్ట్రంలోని ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు, పెన్షనర్లకు, వారి కుటుంబ సభ్యులకు నగదు రహిత ఆరోగ్య పథకాన్ని అమలు చేయాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులలో అన్ని రకాల జబ్బులకు అపరిమిత, నగదు రహిత వైద్య సేవలను అందేలా చూడాలన్నారు. ఐపీ, ఓపీ చికిత్సలకు ప్రభుత్వం నుంచే కాకుండా ఉద్యోగి వాటాను కూడా ప్రతి నెల సమానంగా చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును మంగళవారం తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఛైర్మన్ వి.లచ్చిరెడ్డి నేతృత్వంలో జేఏసీ ప్రతినిధులు కలిసి ఉద్యోగుల ఆరోగ్య పథకం(ఈహెచ్ఎస్) అమలు గురించి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లచ్చిరెడ్డి, ఇతర జేఏసీ ప్రతినిధులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి పలు విషయాలను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి ఆధారిత కుటుంబ సభ్యులకు ఎంపానెల్ చేసిన ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యం అందించేందుకు ఉద్యోగుల వేతన స్థాయిని బట్టి నెలవారీగా రూ.90/- నుంచి రూ.120/- చొప్పున వాటాను ఈహెచ్ఎస్‌కు చెల్లించేందుకు రూపొందించడం జరిగిందన్నారు. కానీ, కొన్ని అనివార్య కారణాల వలన ఇది అమలు చేయకపోవడంతో వైద్య ఖర్చుల రీయింబర్స్‌మెంట్ విధానమే కొనసాగుతుందని గుర్తు చేశారు. ఉద్యోగులు, పెన్షనర్లకు ఇన్-పేషెంట్ అండ్ అవుట్-పేషెంట్ నగదు రహిత చికిత్స కోసం మార్గదర్శకాలు జారీ చేయబడినప్పటికీ అమలులో అనేక అవాంతరాలు ఏర్పడుతున్నాయన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులు హెల్త్ కార్డులను అంగీకరించకపోవడం, ఆసుపత్రి బిల్లుల చెల్లింపుల్లో తీవ్ర ఆలస్యం ఉండటం వల్ల ఈహెచ్ఎస్ లక్ష్యం నెరవేరడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రెండు పీఆర్‌సీలతో వేతనాలు గణనీయంగా పెరిగాయన్నారు. ఆరోగ్యంపై అవగాహన పెరగడం వలన ఉద్యోగులు ప్రభుత్వంతో పాటు తమ వంతు వాటాను కూడా చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. లబ్ధిదారుల సంఖ్య, వయస్సు, ప్రత్యేక సేవలను బట్టి (ఐచ్ఛికంగా) వాటాను నిర్ణయించడం సమంజసంగా ఉంటుదన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న ప్రస్తుత రీయింబర్స్‌మెంట్ విధానం ఉద్యోగులకు అనుకూలంగా లేదన్నారు. అత్యవసర చికిత్సకు గుర్తింపు పొందిన ఆసుపత్రికే వెళ్లాల్సి ఉందన్నారు. అడ్వాన్స్ కోసం అధిక వడ్డీతో అప్పులు చేయాల్సి వస్తుందన్నారు. రోగి ఉద్యోగి అయితే కుటుంబ సభ్యులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వ సీలింగ్ పరిమితుల వల్ల పూర్తి ఖర్చు రీయింబర్స్ కాకపోవడంతో భారంగా మారుతుందన్నారు.

గుండె, క్యాన్సర్, న్యూరో, కిడ్నీ మార్పిడి వంటి పెద్ద చికిత్సలకు గరిష్ట పరిమితి రూ.2 లక్షలు మాత్రమే ఉందన్నారు. దీనికి సంబంధించిన సడలింపుల ప్రక్రియకు మరింత ఆలస్యం అవుతుందన్నారు. రాష్ట్రంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు సుమారు 6 లక్షల (ఉద్యోగులు , ఉపాధ్యాయులు ది3,06,000; పెన్షనర్లు 2,88,415) మంది ఉన్నారన్నారు. వీరందరూ నెలవారీగా విరాళం చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు. అదే మొత్తాన్ని ప్రభుత్వం కూడా మ్యాచింగ్ గ్రాంట్గా చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఇది జీతపు స్లిప్‌లో డిడక్షన్ గా చూపించి ఆరోగ్యశ్రీ ట్రస్ట్ పర్యవేక్షణలో ఈహెచ్ఎస్ ఖాతాకు జమ చేయాలన్నారు. తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ప్రతిపాదనపై సీఎస్ సానుకూలంగా స్పందించారు. సంబంధిత విభాగాల అధికారులతో సంప్రదించి తుది నివేదికను ఇచ్చేలా చర్యలు చేపట్టనున్నట్టుగా స్పష్టం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ నాయకులు కె.రామకృష్ణ, రమేష్ పాక, పూల్‌సింగ్ చౌహాన్, గరికె ఉపేందర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
బుధవారం
28 జనవరి 2026

### ఐటీ విషయంలో చంద్రబాబు కోతలు కోయటం,

# డబ్బా కొట్టుకోవడం ఇకనైనా ఆపాలి



భారతదేశంలో ఐటీ సేవలు, కంప్యూటర్ల అభివృద్ధి అనేది ఒక్కసారిగా జరిగిన అద్భుతం కాదు. అది దశాబ్దాలుగా సాగిన సామాజిక, విద్యా, శాస్త్రీయ, రాజకీయ పరిణామా ల ఫలితం. ఈ చరిత్రను ఒకే వ్యక్తి ఖాతాలో వేసుకోవడం కేవలం చరిత్రకు అన్యాయం మాత్రమే కాదు, ప్రజలను తప్పుదోవ పట్టించడమూ అవుతుంది. ముఖ్యంగా హైదరాబాద్ ఐటీ అభివృద్ధిని "నేనే చేశాను" అంటూ చంద్రబాబు నాయుడు తరచూ చేసే ప్రకటనలు వాస్తవాల కాంతిలో నిలబడవు. భారతదేశంలో కంప్యూటర్ యుగాని కి విత్తనాలు స్వాతంత్ర్యం వచ్చిన కొద్ది సంవత్సరాలకే పడ్డాయి. 1950లలోనే భారత ప్రభుత్వం శాస్త్ర సాంకేతిక రంగాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. జవహర్‌లాల్ నెహ్రూ కాలంలో ఐఐటీలు (ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ), ఐఐఎస్సీ (ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్) వంటి సంస్థలు స్థాపించబడ్డాయి. ఇవే భారత ఐటీ మేధస్సుకు పునాది. 1960లలో టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ (టీఐఎఫ్ఆర్)లో తొలి కంప్యూటర్లు ప్రవేశించాయి. 1970లలో సాఫ్ట్‌వేర్ సేవలు విదేశాలకు ఎగుమతి చేసే ఆలోచన మొదలైంది.

1980లలో ఈ రంగానికి నిజమైన ఊపు వచ్చింది. రాజీవ్ గాంధీ ప్రధానిగా ఉన్న కాలంలో కంప్యూటర్లపై ఉన్న దిగుమతి పరిమితులు తగ్గించబడ్డాయి. టెలికమ్యూనికేషన్, సాఫ్ట్‌వేర్ రంగాలకు విధానపరమైన మద్దతు లభించింది. 1985లో నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ (ఎన్ఐసీ) బలోపేతం అయింది. ప్రభుత్వ కార్యాలయాల్లో కంప్యూటర్లు ప్రవేశించాయి. అదే సమయంలో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), ఇన్ఫోసిస్, విప్రో వంటి సంస్థలు ఎదగడం ప్రారంభించాయి. ఇవన్నీ కేంద్ర ప్రభుత్వ విధానాలు, ప్రపంచ ఆర్థిక మార్పులతో ముడిపడి ఉన్నాయి.

1991 ఆర్థిక సంస్కరణలు భారత ఐటీ రంగానికి కీలక మలుపు. లిబరలైజేషన్, ప్రైవేటీకరణ, గ్లోబలైజేషన్ విధానాల వల్ల విదేశీ పెట్టుబడులు, బహుళజాతి సంస్థలు భారత్ వైపు చూశాయి. తక్కువ ఖర్చుతో, నాణ్యమైన సాంకేతిక నిపుణులు భారత్‌లో అందుబాటులో ఉండడం ప్రధాన కారణం. ఈ దశలోనే బెంగళూరు, చెన్నై, పుణె, హైదరాబాద్ వంటి నగరాలు ఐటీ కేంద్రాలుగా మారాయి. హైదరాబాద్ విషయానికి వస్తే, ఐటీ అభివృద్ధి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రాకముందే మొదలైంది. నిజాం కాలం నుంచే హైదరాబాద్ విద్య, శాస్త్ర పరిశోధనలకు కేంద్రంగా ఉంది. ఉస్మానియా విశ్వవిద్యాలయం (1918), జేఎన్‌టీయూ (1965), రీజినల్ ఇంజినీరింగ్ కాలేజ్ (ఇప్పటి ఎన్ఐటీ వరంగల్) వంటి సంస్థలు వేలాది ఇంజినీర్లను తయారు చేశాయి. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీఓ), భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్), భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలు హైదరాబాద్‌లోనే స్థాపించబడ్డాయి. ఇవి నగరానికి సాంకేతిక సంస్కృతిని ఇచ్చాయి.

1990ల ప్రారంభంలోనే ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్) ద్వారా కంప్యూటర్, ఎలక్ట్రానిక్స్ రంగం విస్తరించింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రైల్వేలు, డిఫెన్స్ రంగాల్లో కంప్యూటరైజేషన్ హైదరాబాద్ నుంచే సాగింది. అంటే ఐటీకి అవసరమైన మానవ వనరులు, మౌలిక వసతులు ఇప్పటికే ఉన్నాయి. చంద్రబాబు నాయుడు 1995లో ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన కాలంలో ఐటీ రంగానికి ప్రాధాన్యం ఇవ్వడం నిజమే. హైటెక్ సిటీ (మాధాపూర్) నిర్మాణం, ఈ–గవర్నెన్స్ ప్రయత్నాలు, అంతర్జాతీయ కంపెనీలను ఆకర్షించే ప్రయత్నాలు జరిగాయి. కానీ ఇవన్నీ పూర్తిగా కొత్తగా సృష్టించినవి కావు. అప్పటికే ఉన్న విద్యా వ్యవస్థ, కేంద్ర ప్రభుత్వ సంస్థలు, జాతీయ ఆర్థిక విధానాలు లేకుండా ఇవి సాధ్యపడేవి కావు. హైటెక్ సిటీ నిర్మాణానికి అవసరమైన భూములు, రహదారులు, విద్యుత్, నీటి వనరులు అన్నీ రాష్ట్రం, కేంద్రం కలిసే కల్పించాయి. ముఖ్యంగా మైక్రోసాఫ్ట్, ఒరాకిల్ వంటి కంపెనీలు హైదరాబాద్‌కు రావడానికి కారణం ఒక్క నాయకుడి విజన్ కాదు. 2000లలో ప్రపంచవ్యాప్తంగా డాట్‌కామ్ బూమ్ జరిగింది. అమెరికా కంపెనీలు తక్కువ ఖర్చుతో సేవలు పొందడానికి భారత్‌ను ఎంచుకున్నాయి. బెంగళూరు ఇప్పటికే ఫ్బతీఫ్అశీఅ దశకు చేరడంతో హైదరాబాద్ ఒక ప్రత్యామ్నాయంగా ఎదిగింది. ఇది మార్కెట్ లాజిక్, గ్లోబల్ ట్రెండ్. దీన్ని వ్యక్తిగత ఘనతగా చెప్పుకోవడం చారిత్రక అసత్యం. "నేనే మొత్తం ఐటీ అభివృద్ధికి బాటలు వేశాను" అని చెప్పడం వెనుక రాజకీయ ఉద్దేశ్యం స్పష్టంగా కనిపిస్తుంది. ఇది ప్రజల జ్ఞాపకశక్తిని తక్కువగా అంచనా వేసే ధోరణి. చరిత్రను వ్యక్తిగత బ్రాండింగ్ కోసం వక్రీకరించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. అభివృద్ధి అనేది సమాజం మొత్తం చేసిన కృషి. ఇంజినీర్లు, కార్మికులు, విద్యాసంస్థలు, విధానాలు, అంతర్జాతీయ పరిస్థితులు –ఇవన్నీ కలిసి ఒక నగరాన్ని ఐటీ కేంద్రంగా మార్చాయి. హైదరాబాద్ ఐటీ కథ ఒక నాయకుడి కథ కాదు. అది ఒక నగరపు మేధస్సు, ఒక దేశపు విధానాలు, ఒక ప్రపంచపు అవసరాలు కలిసి రాసిన చరిత్ర. నిజాలను అంగీకరించడం నాయకత్వానికి అలంకారం. చరిత్రను కుదించి చెప్పడం కాదు, సమగ్రంగా చూడడమే బాధ్యత. లేకపోతే అభివృద్ధి కూడా ఒక రాజకీయ నినాదంగా మిగిలిపోతుంది.



డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్
9849328496.

### ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతర

# సమ్మక్క సారలమ్మ



భారతదేశం అనాది కాలం నుంచి సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక ఆచారాల సమ్మేళనంగా ప్రపంచానికి ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. ఈ దేశంలో నిర్వహించబడే ఉత్సవాలు కేవలం మతపరమైన ఆరాధనలుగా కాకుండా, ప్రజల చరిత్ర, సామాజిక పోరాటాలు, జీవన విధానాలకు ప్రతిబింబాలుగా నిలుస్తాయి. అలాంటి ఉత్సవాల్లో మహా కుంభమేళ తర్వాత భారతదేశంలోనే అత్యంత పెద్ద జాతరగా, ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తింపు పొందిన మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరకు విశిష్టమైన స్థానం ఉంది. తెలంగాణ రాష్ట్రంలోని ములుగు జిల్లా తాడ్వాయి మండలంలో అటవీ ప్రాంతంలో ఉన్న మేడారంలో ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించబడే ఈ జాతర ఈనెల 28 నుండి 31వ తేదీ వరకు జరుగుతోంది. లక్షలాది కాదు, కోట్లాది మంది భక్తులు ప్రకృతి ఒడిలో జరిగే ఈ మహా జాతరకు తరలివచ్చి తమ భక్తిని, విశ్వాసాన్ని వ్యక్తం చేస్తారు. సమ్మక్క–సారలమ్మ జాతర చరిత్ర సుమారు 13వ శతాబ్దానికి చెందినదిగా గిరిజన సంప్రదాయ కథనాలు, చరిత్రకారుల పరిశీలనలు సూచిస్తున్నాయి. కాకతీయుల పాలన కాలంలో, ముఖ్యంగా ప్రతాపరుద్రుడి పరిపాలన సమ యంలో గిరిజనులపై విధించిన అధిక పన్నులు, అణచివేతకు వ్యతిరేకంగా సమ్మక్క అనే గిరిజన మహిళ చేసిన పోరాటమే ఈ జాతరకు మూలకారణం గా భావిస్తారు. సమ్మక్క తన కుమార్తె సారలమ్మ, అల్లుడు గోవిందరాజులతో కలిసి రాజ్యాధికారానికి ఎదిరించి న్యాయం కోసం యుద్ధం చేసింది. ఈ పోరాటంలో వీరమరణం పొందిన సమ్మక్క, సారలమ్మలను గిరిజనులు తమ ఆత్మగౌరవానికి ప్రతీకలుగా భావించి దేవతలుగా ఆరాధించడం ప్రారంభించారు. ఈ విధంగా ఒక సామాజిక ప్రతిఘటన క్రమంగా ఆధ్యాత్మిక–సాంస్కృతిక మహా జాతరగా రూపాంతరం చెందింది.

ఈ జాతర ప్రత్యేకత గిరిజన సంస్కృతి సంపూర్ణంగా ప్రతిబింబించడంలోనే ఉంది. ఇక్కడ సంప్రదాయ విగ్రహాలు ఉండవు. వెదురు కర్రలు, చింత చెక్క, కుంకుమ, బంగారం వంటి ప్రకృతి మూలకాలనే దేవతల ప్రతీకలుగా భావిస్తారు. ఇది గిరిజనుల ప్రకృతి ఆరాధన భావజాలాన్ని స్పష్టంగా తెలియజేస్తుంది. కోయ, కొండరెడ్డి, గోండు వంటి అనేక గిరిజన తెగలు ఈ జాతర నిర్వహణలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. బ్రాహ్మణీయ ఆచారాలకు ప్రాధాన్యం లేకుండా, గిరిజన సంప్రదాయాల ప్రకారమే జాతర జరగడం భారతదేశంలో అరుదైన సాంస్కృతిక విశేషంగా నిలుస్తోంది. భక్తుల సంఖ్య పరంగా చూస్తే, ప్రతి జాతర సమయంలో సుమారు 1.5 కోట్లకు పైగా భక్తులు మేడారానికి తరలివస్తారని అధికారిక అంచనాలు చెబుతున్నాయి. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద మానవ సమూహాల్లో ఒకటిగా పరిగణించబడుతోంది. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా వంటి రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారు. ఈ భారీ జనసందోహం వల్ల స్థానిక ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావం పడుతుంది. రవాణా, తాత్కాలిక వ్యాపారాలు, ఆహార విక్రయాలు, వసతి సేవల ద్వారా స్థానిక ఆదాయం సుమారు 30% నుండి 40% వరకు పెరుగుతుందని వివిధ సామాజిక–ఆర్థిక అధ్యయనాలు సూచిస్తున్నాయి. గిరిజన హస్తకళాకారులు, చిన్న వ్యాపారులు ఈ జాతర ద్వారా తమ వార్షిక ఆదాయంలో ముఖ్యమైన భాగాన్ని సంపాదించుకుంటారు.

ప్రభుత్వ పరంగా చూస్తే, తెలంగాణ ప్రభుత్వం ఈ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించి ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. 2014 తర్వాత ఈ జాతరకు కేటాయిస్తున్న నిధులు గణనీయంగా పెరిగాయి. తాగునీరు, వైద్య శిబిరాలు, పారిశుధ్యం, రహదారులు, విద్యుత్ సరఫరా వంటి మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. వేలాది మంది పోలీసు సిబ్బంది, వైద్య సిబ్బంది విధుల్లో ఉండగా, సీసీటీవీ నిఘా, డ్రోన్ పర్యవేక్షణ వంటి ఆధునిక సాంకేతికతను కూడా వినియోగిస్తున్నారు.

సామాజిక కోణంలో ఈ జాతరకు మరింత ప్రాధాన్యం ఉంది. ఒక గిరిజన మహిళ దేవతగా పూజింపబడటం భారత సమాజంలో లింగ సమానత్వం, మహిళా శక్తికి ప్రతీకగా నిలుస్తోంది. కుల, మత, వర్గ భేదాలు లేకుండా ప్రజలందరూ సమానంగా పాల్గొనడం ఈ జాతరను ప్రజాస్వామ్య స్ఫూర్తికి జీవంత ఉదాహరణగా మారుస్తోంది. సమ్మక్క–సారలమ్మ జాతర గిరిజనుల స్వాభిమానం, వారి చరిత్ర, వారి పోరాటాల్ని గుర్తు చేస్తూ సమాజానికి న్యాయం, సమానత్వం అనే విలువలను బోధిస్తోంది.

ఇక్కడినుంచి జాతర యొక్క విస్తృత సామాజిక ప్రభావాన్ని పరిశీలిస్తే, ఇది కేవలం ఒక ప్రాంతీయ ఉత్సవంగా పరిమితం కాలేదని స్పష్టమవుతుంది. దేశవ్యాప్తంగా గిరిజన హక్కులపై చర్చకు, వారి చరిత్రను ప్రధాన ధారలోకి తీసుకురావడంలో ఈ జాతర కీలక పాత్ర పోషిస్తోంది. అనేక విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు సమ్మక్క–సారలమ్మ జాతరను గిరిజన అధ్యయనాలలో ఒక ముఖ్యమైన కేస్ స్టడీగా తీసుకుంటున్నాయి. ముఖ్యంగా 2000 తర్వాత గిరిజన సంస్కృతి సంరక్షణపై జరుగుతున్న పరిశోధనల్లో ఈ జాతర ప్రస్తావన 60% వరకు పెరిగినట్టు అకాడమిక్ అధ్యయనాలు చెబుతున్నాయి.

అదేవిధంగా, పర్యాటక రంగంలో కూడా ఈ జాతర విశేష ప్రభావాన్ని చూపుతోంది. తెలంగాణ రాష్ట్రానికి వచ్చే దేశీయ పర్యాటకుల్లో సుమారు 25% మంది ఈ జాతరను సందర్శించే ఉద్దేశంతోనే ప్రయాణం చేస్తున్నారని ప్రభుత్వ పర్యాటక శాఖ అంచనాలు తెలియజేస్తున్నాయి. దీని వల్ల ప్రాంతీయ మౌలిక సదుపాయాల అభివృద్ధి వేగంగా జరిగింది. రహదారులు, రవాణా సౌకర్యాలు, సమాచార వ్యవస్థలు గణనీయంగా మెరుగుపడ్డాయి.

ముఖ్యంగా గిరిజన యువతలో చైతన్యం పెరగడంలో ఈ జాతర కీలక పాత్ర పోషిస్తోంది. తమ చరిత్ర, తమ వీరత్వ గాథలు, తమ సంస్కృతి గురించి గర్వంగా మాట్లాడే ధైర్యాన్ని ఈ జాతర వారికి ఇస్తోంది. ఇది ఒక సాంస్కృతిక పునరుజ్జీవన ఉద్యమంలా మారిందని చెప్పవచ్చు. ప్రపంచీకరణ ప్రభావంతో మసకబారుతున్న స్థానిక సంస్కృతులకు ఇది ఒక రక్షణ కవచంలా పనిచేస్తోంది.మొత్తంగా చూస్తే, మేడారం సమ్మక్క–సారలమ్మ జాతర ఒక ఆధ్యాత్మిక ఉత్సవం మాత్రమే కాదు. ఇది ఒక చారిత్రాత్మక ఉద్యమం, ఒక సామాజిక ప్రతిఘటన, ఒక జీవంత సాంస్కృతిక వారసత్వం. మహా కుంభమేళ తర్వాత భారతదేశంలోనే అతిపెద్ద జాతరగా, ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తింపు పొందిన ఈ మహా ఉత్సవం, ఈనెల 28 నుండి 31వ తేదీ వరకు జరుగుతూ భారతదేశ సాంస్కృతిక వైభవాన్ని మరోసారి ప్రపంచానికి చాటిచెప్పనుంది. ఇది గిరిజన భారతానికి గర్వకారణం, సమగ్ర భారతీయ సంస్కృతికి చిరస్థాయీ ప్రతీక.



డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

# దేశభక్తి అంటే.. జెండా ఎగురవేయడమేనా..!?






"దేశం పట్ల ఉండాల్సింది భక్తి కాదు, బాధ్యత. సామాజిక బాధ్యత! ఎందుకంటే, దేశమంటే ప్రజలు కాబట్టి. సకల శ్రామికుల శ్రమలతోటే, ఈ దేశ మనుగడ కొనసాగుతోంది కాబట్టి! వాడుక భాషలో పద ప్రయోగ ప్రస్థానం ఏదైనా, ప్రజల భాషలో దేశభక్తి అంటే, 'సమాజం పట్ల, సామాజిక బాధ్యత కలిగి ఉండడమే' అని అర్థం!" ఇంతకూ ఏ కార్యాచరణ, ఏ కార్యకలాపాలు దేశభక్తిని సూచిస్తాయి?

**దేశభక్తి కలిగి ఉండడం అంటే..**

స్వాతంత్ర్య దినోత్సవం ఆగస్టు 15 న, గణతంత్ర దినోత్సవం జనవరి 26న, జాతీయ జెండా ఎగురవేసి, 'జై బోలో స్వతంత్ర భారత్ కి జై' అని నినాదాలు ఇచ్చి, జెండాలు పట్టుకొని జై కొట్టడం.. ఇంటి మీద ఒక జెండా, ఇంటెనక ఒక జెండా, కారుకు జెండా, బైకుకు జెండా పెట్టుకుని ఊరేగడం కాదు. ఈ రోజును కేవలం 'సెలవు దినంగా' భావించి, ఎంజాయ్ చేయడం అంతకన్నా కాదు!

దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, మతాలకు కులాలకు ప్రాంతాలకు అతీతంగా.. ప్రజలు వీరోచితంగా పోరాడి నేలకొరిగిన, వారి త్యాగాల జ్ఞాపకాలకు గుర్తుగా.. ఈ రోజున వారిని స్మరించుకోవాలి! ఈ ప్రత్యేక దినాన్ని 'ప్రజల్లో ఒక సామాజిక బాధ్యతను పెంపొందించడానికి తోడ్పడే, ఒక దీక్షా దినంగా, మనమంతా జరుపుకోవాలి!' అదే నిజమైన దేశభక్తి అవుతుంది!

**దేశభక్తి కలిగి ఉండడం అంటే..**

కనిపెంచిన తల్లిదండ్రుల పట్ల, ఆలు పిల్లల పట్ల, అన్నదమ్ముల పట్ల, రక్త సంబంధాల పట్ల, స్నేహ సంబంధాల పట్ల, సొంత ఊరు పట్ల, రాష్ట్రం పట్ల, దేశం పట్ల, మూగ జీవాల పట్ల, ప్రకృతి పట్ల, మొత్తం ప్రపంచ శ్రామిక ప్రజల పట్ల.. ఆత్మీయ ప్రేమాను బంధం, సామాజిక బాధ్యత కలిగి ఉండాలి! అదే నిజమైన దేశభక్తి అవుతుంది!

**దేశభక్తి కలిగి ఉండడం అంటే..**

ప్రతిరోజు ప్రజల దైనందిన అవసరాలను తీర్చే వస్తువులను, పదార్థాలను, సౌకర్యాలను.. కనపడని ముక్కోటి దేవతలు గాని, అల్లా, ఏసులు గానీ, ప్రపంచంలోని మరే ఇతర దేవుళ్ళు గానీ తీర్చడం లేదు! ప్రపంచవ్యాప్తంగా కష్టజీవులైన కార్మికులు, ఉద్యోగులు, రైతులు, పారిశుధ్య కార్మికులు, డ్రైవర్లు, డాక్టర్లు, ఉపాధ్యాయులు, పోలీసులు ముఖ్యంగా మహిళలు.. మొత్తంగా సంఘటిత – అసంఘటిత రంగాలకు చెందిన శ్రామిక ప్రజలంతా శ్రమలు చేయడం వల్లే, ఈ మానవ సమాజ మనుగడ కొనసాగుతోంది! అందుకే, 'శ్రమ సంస్కృతిని గౌరవించే, సామాజిక చైతన్య జ్ఞానాన్ని మనమంతా కలిగి ఉండడమే, నిజమైన దేశభక్తి అవుతుంది!'

**దేశభక్తి కలిగి ఉండడం అంటే..**

దేవుళ్ళ పేరుతో, మతాల పేరుతో, సంస్కృతీ సంప్రదాయాల పేరుతో.. ప్రజల్లో మూఢ విశ్వాసాలను, అశాస్త్రీయ భావాలను, కుల మత వైషమ్యాలను పెంపొందించే వారిని ప్రశ్నించాలి! 'ప్రశ్నే, ప్రగతికి సోపానం!' ముఖ్యంగా 'ఈ దేశ పౌరులు శాస్త్రీయ దృక్పథాన్ని, మానవతా వాదాన్ని కలిగి ఉండాలి' అని చెప్పే.. రాజ్యాంగంలోని 'ఆర్టికల్ 51ఎూ(ష్ట్ర)' ను గౌరవించాలి! అదే నిజమైన దేశభక్తి అవుతుంది!

**దేశభక్తి కలిగి ఉండడం అంటే.**

ప్రభుత్వోద్యోగులు తమ విధులను అత్యంత బాధ్యతయుతంగా, జవాబుదారితనంతో నిర్వర్తించాలి! లంచాలకు పైరవీలకు తలొగ్గకుండా, వృత్తి పట్ల అంకిత భావంతో ఉండాలి! బ్యూరోక్రసీ మాయాజాలంలో మునిగిపోయి, తమకు తామే ఉన్నత ఉద్యోగస్తులమని భావించుకునే ప్రభుత్వోద్యోగులు.. అసంఘటిత రంగాల్లోని కార్మికుల పట్ల, ప్రజల పట్ల తక్కువ భావనతో ఉండకూడదు! శ్రమను గౌరవించే ఈ విధమైన శ్రామిక సంస్కృతిని కలిగి ఉండడమే, నిజమైన దేశభక్తి అవుతుంది!

**దేశభక్తి కలిగి ఉండడం అంటే..**

ఈ దేశ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ పరిస్థితులపై తీవ్ర ప్రభావం చూపిన 'నక్సలైట్ సమస్య' గురించి, ఎట్లా అర్థం చేసుకోవాలి అంటే..?

ప్రజల మధ్య పేద – ధనిక వంటి సామాజిక అసమానతలు ఏర్పడడానికి ప్రధాన అంశం భూమి సమస్య! మరి ఈ భూముల అంశానికి సంబంధించి, ప్రభుత్వపరంగా ఈ విధులు నిర్వహించే రెవిన్యూ విభాగం, రెవెన్యూ అధికారులు అత్యంత బాధ్యతాయుతంగా ఉండాలి. ముఖ్యంగా పాలకులు, పాలనా సిబ్బంది.. రాజ్యాంగ విలువలకు, పాలనా వ్యవస్థకు కట్టుబడి తమ విధులను నిర్వర్తించాలి. ప్రభుత్వం వైపు నుండి ఎంతో కీలకమైన విధులను నిర్వహించే రెవిన్యూ, పోలీస్ డిపార్ట్మెంట్లలోని కొంతమంది ఉన్నత ప్రభుత్వాధికారులు.. అనాదిగా దోపిడీ వర్గాలకు కొమ్ము కాస్తూ, వాళ్ళు ఇచ్చే లంచాలకు – నజరానాలకు లొంగిపోయి, దళిత బడుగు బలహీన వర్గాల ప్రజలకు తీవ్ర నష్టాన్ని కలుగజేస్తున్నారు. వాళ్ల జీవనోపాదులను దెబ్బతీస్తున్నారు. వాళ్ళ జీవించే హక్కును కాలరాస్తున్నారు. ఈ విధంగా నాటి నుండి నేటి వరకు కూడా, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా "కొంతమంది దోపిడి స్వభావ పాలకులు, రెవెన్యూ – పోలీస్ డిపార్ట్మెంట్లలోని కొందరు ఉన్నతాధికారులు" అవలంబిస్తున్న ఈ బాధ్యతారా హిత్య, ప్రజా వ్యతిరేక విధానాల ఫలితంగానే.. మన ప్రభుత్వ వ్యవస్థలు తీవ్ర వైఫల్యానికి గురవుతున్నాయి. తద్వారా ఈ పరిణామాల నుండే ప్రజల తిరుగుబాట్లు పుట్టాయి, కొన్ని చోట్ల సాయుధ విప్లవోద్యమాలు పుట్టుకొచ్చాయి!

కాబట్టి, 'ఈ దేశ ప్రజల భాగస్వామ్యంతో ముడిపడి ఉన్న నక్సలైట్ సమస్యను, ప్రజాస్వామిక విధానాల ద్వారానే ప్రభుత్వం పరిష్కరించాల్సి ఉంటుంది!' కాబట్టి 'పాలకవర్గాలు ఈ సమస్యను, శాంతిభద్రతల సమస్యగా కాకుండా.. ఇది ఒక సామాజిక, అర్థిక, రాజకీయ, సాంస్కృతిక సమస్యగా గుర్తించి, అర్థం చేసుకోవడం ద్వారానే, ఈ సమస్య న్యాయంగా పరిష్కరించ బడుతుంది!' ఇక రెండు వైపులా మరణించిన వారంతా కూడా, మన దేశ పౌరులే కాబట్టి.. ఈ సమస్యను ఏ రకంగా చూసినా కూడా, ఇది 'శాంతి భద్రతల సమస్య' కాదు! అందుకే ఈ నక్సలైట్ సమస్యను, ఈ విధంగా సామాజిక చైతన్యంతో, మానవీయ స్పృహతో అర్థం చేసుకోవడమే, నిజమైన దేశభక్తి అవుతుంది!

**దేశభక్తి కలిగి ఉండడం అంటే.**

మనుస్మృతి ఆధారంగా, మన దేశంలో నెలకొన్న అమానవీయమైన అంటరానితనాన్ని, సామాజిక అసమానతలను, కుల వివక్షను నిరసించాలి! సొంత మతాల పట్ల, సొంత కులాల పట్ల ఉన్న అభిమానం.. ఇతర మతాల పట్ల, ఇతర కులాల పట్ల కూడా కలిగి ఉండాలి! ముఖ్యంగా మహిళలను, వృద్ధులను గౌరవించాలి. చిన్న పిల్లలను ప్రేమించాలి. వరకట్నాల పేరుతో, పురుషాధిపత్య భావనతో మహిళలను హింసించడం, సామాజిక నేరం అని భావించాలి! అదే నిజమైన దేశభక్తి అవుతుంది!

**దేశభక్తి కలిగి ఉండడం అంటే..**

రోడ్డుమీద వాహనం నడిపేటప్పుడు, ట్రాఫిక్ రూల్స్ పాటించాలి! మద్యం తాగి డ్రైవింగ్ చేయడం, సెల్ ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, రెడ్ సిగ్నల్స్ ఉన్నప్పుడు జంప్ చేయడం, ఓవర్ స్పీడ్ తో ప్రమాదాల బారిన పడి, ప్రజలకు నష్టం కలుగజేయడం వంటి చర్యలు.. సామాజిక నేరం అని గుర్తించాలి! ఈ భావనే, నిజమైన దేశభక్తి అవుతుంది!

**దేశభక్తి కలిగి ఉండడం అంటే..**

పెట్టుబడిదారీ డబ్బు సంస్కృతి మాయాజాలంలో మునిగిపోయి.. రక్త సంబంధాలను, మానవ సంబంధాలను విస్మరించకూడదు. ఆస్తి అంతస్తులు ఉన్నవారే, అధికులు అనే భావన విడనాడాలి. శ్రమను – శ్రామిక ప్రజలను గౌరవించే, సామాజిక బాధ్యత కలిగిన బుద్ధిజీవులే, సమాజంలో నిజమైన ఉన్నత మానవులు అని గుర్తించాలి. అదే నిజమైన దేశభక్తి అవుతుంది!

**దేశభక్తి కలిగి ఉండడం అంటే..**

కనిపెంచిన తల్లిదండ్రులు.. వాళ్ళు కుంటివాళ్ళు అయినా, గుడ్డివాళ్ళు అయినా, ధనికులైనా, పేదలైనా ఎలాంటి వాళ్ళైనా.. వాళ్ళు కంటికి రెప్పలా కనిపెట్టుకుని పెంచి పెద్దచేస్తేనే.. ఇప్పుడు మనిషిగా జీవించగలుగుతున్నాం' అనే జీవితసత్యాన్ని మనమంతా గ్రహించాలి! కన్నవాళ్ళ పట్ల, కఠినత్వం చూపకూడదు. బాధ్యతాయుతమైన ప్రేమను కలిగి ఉండాలి! అదే నిజమైన దేశభక్తి అవుతుంది!

**దేశభక్తి కలిగి ఉండడం అంటే..**

ఈ దేశ చరిత్రను, స్వాతంత్రోద్యమ చరిత్రను, సామాజిక ఉద్యమాల చరిత్రను, ప్రపంచ చరిత్రను, సమాజానికి ఎనలేని సేవలు అందించిన, సామాజిక ఉద్యమకారుల చరిత్రను అధ్యయనం చేయాలి, స్ఫూర్తిని పొందాలి! భారత రాజ్యాంగాన్ని చదవాలి, గౌరవించాలి, రాజ్యాంగ స్పృహను కలిగి ఉండాలి! ముఖ్యంగా స్వాతంత్ర్యో ద్యమంలో, సమాజ మార్పు కోసం జరుగుతున్న ఉద్యమాల్లో.. అమరులైన బిడ్డల త్యాగాల పట్ల, హృదయపూర్వకమైన గౌరవ భావన ఉండాలి! అదే నిజమైన దేశభక్తి అవుతుంది!

**దేశభక్తి కలిగి ఉండడం అంటే.**

మన పరిపాలనా వ్యవస్థ, ప్రజల అభిమానంతో వారి భాగస్వామ్యంతో ఏర్పడాల్సింది పోయి.. వ్యాపారస్తులు, సామాజిక స్పృహ లేని వాళ్ళు రాజకీయాల్లోకి వచ్చి, రాజకీయాన్ని పూర్తిగా వ్యాపారమయం చేసారు! ఎన్నికల వ్యవస్థను, వారికి అధికార పదవులను కట్టబెట్టే సాధనంగా మలుచుకున్నారు. ఓట్ల కోసం కోట్ల రూపాయలు కుమ్మరించి, అధికార పదవులను హస్తగతం చేసుకుంటున్నారు! గద్దెనెక్కిన వెంటనే, వారు ప్రజా ప్రతినిధులుగా ప్రమాణం చేసిన 'సామాజిక లక్ష్యాన్ని' విస్మరించి, అందిన కాడికి దోచుకోవడమే, వారి ఏకైక లక్ష్యంగా చేసుకుంటున్నారు. 'అందుకే ఎన్నికల్లో పాల్గొనే నాయకులు, ఓట్లు వేయించుకోవడం కోసం నోట్లు పంచినా.. ఓట్లు వేయడం కోసం ప్రజలు నోట్లు తీసుకున్నా.. అది సామాజిక నేరంగానే గుర్తించాలి!' అదే నిజమైన దేశభక్తి అవుతుంది!

**దేశభక్తి కలిగి ఉండడం అంటే..**

అమరుల త్యాగాలతో, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రజలు.. తెలంగాణ సోయి లేని, మన పాలకుల దళారి పాలనను చూస్తూ కూడా, మౌనంగా ఉండడం చరిత్ర క్షమించదు! ప్రజలంతా కళ్ళు తెరవాల్సిన సమయం ఆసన్నమైంది. అడుగడుగునా తెలంగాణ అస్తిత్వానికి, ప్రజల ఆత్మగౌరవానికి తూట్లు పొడుస్తున్న, ఈ పాలకుల తీరువల్ల.. తెలంగాణాకు మళ్ళీ, కష్టకాలం వచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయి! ఒకవైపు అభివృద్ధి పేరుతో ఈ ప్రాంతం భూములు, మళ్లీ అన్యాక్రాంతం చేస్తున్నారు. మరోవైపు హైదరాబాదును కేంద్ర పాలిత ప్రాంతంగా ఏర్పాటు చేయడానికి, తెర వెనుక కుతంత్రాలు పన్నుతున్నారని, సంకేతాలు వెలువడుతున్నాయి! అందుకే ఉద్యమ చైతన్యం కలిగిన తెలంగాణ సమాజం, నిరంతరం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. భవిష్యత్ తరాల కోసమైనా, మన భూములను మనమే కాపాడుకోవాలి! ముఖ్యంగా నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం, అమరుల స్ఫూర్తితో.. 'తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ రంగాలతో పాటు, ప్రైవేట్ రంగాల్లో కూడా 'స్థానికులకు తొంబై శాతం, ప్రాంతీయ రిజర్వేషన్లను' అమలు చేయాలి!'

అయితే, నిజానికి మనం సాధించుకున్నది 'భౌగోళిక తెలంగాణ రాష్ట్రం' మాత్రమే అని మనమంతా అర్థం చేసుకోవాలి. కానీ ఇప్పుడు సాధించుకోవాల్సింది, 'ప్రజాస్వామిక తెలంగాణ రాష్ట్రాన్ని!' కాబట్టి, 'తెలంగాణ రాష్ట్ర ప్రజల జీవన వికాసం కోసం, ప్రజల ఆత్మ గౌరవం కోసం, తెలంగాణ అస్తిత్వం కోసం' ప్రజలంతా ఐక్యమై 'ప్రజాస్వామిక తెలంగాణ' రాష్ట్రాన్ని సాధించుకోవాల్సిన అవసరం మన ముందుంది! ఈ విధమైన ఉద్యమ స్ఫూర్తిని, తెలంగాణ ప్రజలు కలిగి ఉండడమే, నిజమైన దేశభక్తి అవుతుంది!

ముద్దగౌని సుభాష్
సామాజిక ఉద్యమ కార్యకర్త,
స్వతంత్ర జర్నలిస్టు.
ఫోన్: 9000904284

### కీలకం!

ప్రజాస్వామ్యానికి
'కీలకం'రాజ్యాంగం!
రాజ్యాంగం స్థానంలో
మనుస్మృతిని తెచ్చే
ప్రయత్నం ఫాసిజం!
ప్రమాదంలో ఉన్నాం
వెనక్కు లాక్కుపోయే
తిరోగామిశక్తులునేడు
దొంగముసుగులతో
ముందుకొస్తున్నాయి!
అది మనుస్మృతి
చాతుర్వర్ణాలుగా
జనాన్ని విభజన!
అసమానతే లక్ష్యం!
సూద్రులు సేవకులు!
సూద్రులు ఎవరు?
బహుజనులందరు!
బిసి ఎస్సీ ఎస్టీ
మైనారిటీ ఆదివాశీ
తొంభైశాతం ప్రజలు!
నేటి పరిస్థితుల్లో
ధనిక, కార్పొరేట్లు
వీళ్ళు పదిశాతమే!
వీళ్ళకు చాకిరీలు
చెయ్యటమే సూద్రుల
కర్తవ్యమంటారు!
భారతదేశ ప్రజలు
భిన్నజాతులు మతాలు!
బౌద్ధం నుండి నేటికీ
ఎన్ని పోరాటాలో!
వాటినుండి బైటపడి
ప్రజాస్వామ్యానికొచ్చాం!
అంబేద్కర్ విరచిత
రాజ్యాంగమే మనకు
నేడు తలమానికం!
రాజ్యాంగ రక్షణే
మనందరి కర్తవ్యం!
సర్వ సత్తాక
సామ్యవాద లౌకిక
ప్రజాస్వామ్య గణతంత్ర
రాజ్యాంగం మనది!
అది మానహీనమైన
మనువాదం కాదు!
కులమతాలు కాదు
అందరూ సమానం!
సమానత్వ సిద్ధాంతం!
రాజ్యాంగ రక్షణే
నేడు మనకు'కీలకం'!

-తమ్మినేని అక్కిరాజు

# నగలకోసమే ఆశపడి.. మహిళ హత్య

**ఇద్దరు నిందితుల రిమాండుకు తరలింపు డీఎస్పీ నర్సింగ్ యాదయ్య**




**తాండూరు జనవరి 27(జనంసాక్షి)**
నగలకోసమే ఆశపడి మహిళ హత్య చేశారని డీఎస్పీ నర్సింగ్ యాదయ్య వేల్లడించారు. ఈనెల 24న పెద్దేముల్ మండలం రేగొండి అటవి ప్రాంతంలో జరిగిన మహిళ హత్య కేసును పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి చేధించారు. మంగళవారం తాండూరు డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ నర్సింగ్ యాదయ్య రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్, పెద్దేముల్ ఎస్ఐ శంకర్ తో కలిసి కేసు వివరాలను మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా డీఎస్పీ నర్సింగ్ యాదయ్య మాట్లాడుతూ యాలాల మండలం పగిద్యాల గ్రామానికి చెందిన బందెమ్మ (54) తాండూరు ప్రాంతంలో లేబర్ కూలీగా పనిచేసేది. పెద్దేముల్ మండలం బండమీదిపల్లి గ్రామానికి చెందిన మాల నర్సింలు(54), కర్ణాటక రాష్ట్రం బసవ కళ్యాణ్ ప్రాంతానికి చెందిన కిశోష్ షిండే (29)లు కూడా అడ్డా కూలీలుగా పనిచేసే వారు. కూలీగా పనిచేసే బందెమ్మ ఒంటిపై ఉన్న కాళ్ల కడియాలు, పుస్తెల దండ, ముక్కు పుడక ఆబరాణాలపై మాల నర్సింలు, కిషోర్ షిండేల కన్నుపడింది. ఆమె నుంచి వాటిని సొంతం చేసుకోవడంలో భాగంగా ఆమెను హత్య చేసేందుకు నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా ఈనెల 21న మాల నర్సింలు, కిషోర్ షిండేలు బందెమ్మను పెద్దేముల్ మండలంలో పని ఉందని చెప్పి వెంట తీసుక వెళ్లారు. మంబాపూర్ నుంచి రేగోండీ ఆటవిప్రాంతం వైపు తీసుకవెళ్లారు. అక్కడ నర్సింలు బందెమ్మ గొంతుపై పదునైన ఆయుధంతో దాడి చేశాడు. ఇందుకు కిషోర్ షిండే సహాకారం అందించాడు. ఆమె మృతి చెందిన తరువాత ఒంటిపై ఉన్న కాళ్ల కడియాలు, 2.4 గ్రాముల పుస్తెల దండ, ముక్కు పుడకతో పాటు మృతురాలి సెల్ ఫోన్ కూడా తీసుకుని వెళ్లిపోయారు. దొంగలించిన ఆభరణాలను శంకర్ పల్లిలో రూ.49వేలకు విక్రయించారు. మంగళవారం తాండూరు పట్టణంలోని అడ్డా వద్దకు నిందితులు నర్సింలు, కిషోర్ షిండేలు వచ్చిన విషయం తెలుసుకున్న పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించినట్లు డీఎస్పీ నర్సింగ్ యాదయ్య తెలిపారు. ప్రధాన నిందితుడు నర్సింలుపై 2021లో హత్య కేసు నమోదు కావడంతో జైలుకు వెళ్లి వచ్చాడని తెలిపారు. మరోవైపు కేసు చేధనలో చాకచక్యంగా పనిచేసిన హెడ్ కానిస్టేబుల్ దస్త్రయ్య, మున్యయ్య, ప్రతాప్, కిష్టారెడ్డి, అంజద్, శివలతో పాటు ప్రైవేటు సిబ్బంది అంజిలకు అభినందించి రివార్డులను అందజేశారు.

# అగ్ని ప్రమాద ఘటనలపై హైడ్రా ఫోకస్

**జీహెచ్ఎంసీ, ఫైర్‌తో కలిసి హైడ్రా తనిఖీలు నాంపల్లి ఘటనాస్థలాన్ని పరిశీలించిన హైడ్రా కమిషనర్**



**హైదరాబాద్, జనవరి 27 (జనంసాక్షి) :** నగరంలో తరచూ జరుగుతున్న అగ్ని ప్రమాదాలను హైడ్రా సీరియస్‌గా పరిగణించింది. అగ్ని ప్రమాదాలకు గల కారణాలపై దృష్టి పెట్టింది. భవిష్యత్తులో అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై కార్యాచరణ రూపొందించింది. జీహెచ్ ఎంసీ, అగ్నిమాపక శాఖలతో సమన్వయంగా పని చేసి తనిఖీలను ముమ్మరం చేయాలని నిర్ణయించింది. నిబంధనలను కచ్చితంగా అమలయ్యేలా చర్యలు తీసుకునేందుకు నడుం బిగించింది. శనివారం అగ్ని ప్రమాదానికి గురైన నాంపల్లిలోని బచ్చాస్ ఫర్నీచర్ దుకాణాన్ని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ మంగళవారం సందర్శించారు. హైడ్రా అదనపు సంచాలకులు వర్లపాపయ్యతో పాటు డీఎఫ్‌వో యజ్ఞనారాయణ కమిషనర్ వెంట ఉన్నారు. ఫర్నీచర్ దుకాణ నిర్వాహకుల నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘనలే ఈ ప్రమాదానికి ప్రధాన కారణమని ప్రాథమికంగా భావిస్తున్నామన్నారు. సెల్లార్లు, కారిడార్లు ఖాళీ లేకుండా అగ్ని ప్రమాదానికి ఆస్కారం ఉన్న ఫర్నీచర్‌ను భారీ స్థాయిలో నిలువ ఉంచడంతో ఈ ప్రమాదానికి ఆస్కారం ఏర్పడిందని అన్నారు.




**జాగ్రత్తలు సూచించడమే కాదు తనిఖీలుంటాయి..**

సెల్లార్లను వాహనాల పార్కింగ్‌కోసమే వినియోగించాలని హైడ్రా కమిషనర్ సూచించారు. సెల్లార్లలో అగ్ని ప్రమాదానికి ఆస్కారం ఉన్న వస్తువులను నిలువ చేయరాదు. అలాగే నివాసాలు ఏర్పరచరాదు. వంటలుచేయడం తగదని హెచ్చరించారు. ఒక వేళ షార్టు సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం జరిగినా దుకాణాల్లో ఉన్న వారు క్షణాల్లో బయట పడేందుకు వీలుగా దారులు చూపించాలని సూచించారు. మెట్ల దారులు, కారిడార్లలో నిలువలు ఉంచరాదన్నారు. అగ్ని ప్రమాదం జరిగితే వెంటనే మానవ ప్రమేయం లేకుండా మంటలను ఆర్పేందుకు ఉద్దేశించిన స్ప్రింక్లర్లు ఏర్పాటు చేసుకోవడమే కాకుండా.. అవి సరిగా పని చేస్తున్నాయోలేదో చూసుకోవాలని సూచించారు. ఇలా ఫైర్ నిబంధనలన్నీ తూచా తప్పకుండా పాటిస్తున్నారా లేదా అనే విషయాన్ని జీహెచ్ ఎంసీ, ఫైర్, హైడ్రా సంయుక్తంగా తనిఖీలు చేస్తాయని హెచ్చరించారు. నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# కాచవాణి సింగారంలో రహదారి ఆక్రమణపై చర్యలు

**కిలోమీటర్ పొడవున్న ప్రహరీని తొలగించిన హైడ్రా**

**బోడుప్పల్ (జనంసాక్షి) :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి మండలం కాచవాణి సింగారంలో రోడ్డు ఆక్రమణను మంగళవారం హైడ్రా తొలగించింది. 40 ఫీట్ల రహదారిలోకి 13 అడుగుల మేర జరిగిన పక్కనే ఉన్న తన పొలం హద్దులుగా పేర్కొంటూ కిలోమీటరు మేర ప్రహరీ నిర్మించారు. దివ్యానగర్ సింగరేణియన్స్ వెల్ఫేర్ సొసైటీ ఫిర్యాదు మేరకు హైడ్రా రంగంలోకి దిగింది. నారాపల్లి - దివ్యనగర్ - కాచవాణి సింగారం గ్రామాలను కలుపుతూ సాగే ఈ రహదారిని ఆక్రమించారంటూ ఫిర్యాదు చేయగా.. హైడ్రా క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులతో పరిశీలించింది. దివ్యానగర్ ఫేజ్ 5 పేరిట నాలుగు లే ఔట్లు వేసినప్పుడు 40 ఫీట్ల వెడల్పుతో రహదారిని కేటాయించారు. తర్వాత ఆ పక్కనే వ్యవసాయ భూమి ఉన్న మలిపెద్ది హనుమంత రెడ్డి తన భూమి ఉందని పేర్కొంటూ.. 13 అడుగుల మేరకు రోడ్డులోకి జరిగి ప్రహరీ నిర్మించారు. లే ఔట్‌లోని వెయ్యికిపైగా ఉన్న ప్లాట్ల యజమానులకు.. హనుమంత రెడ్డికి మధ్య దశాబ్ద కాలంగా ఈ సమస్య నలుగుతోంది. ఇదే విషయాన్ని సొసైటీ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో పిర్యాదు చేశారు. లే ఔట్ ప్రకారం రహదారిని పరిశీలించి ప్రహరీని హైడ్రా తొలగించింది. దీంతో రహదారి పూర్తి వెడల్పుతో తిరిగి ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. ప్రజా రహదారుల పరిరక్షణకు హైడ్రా తీసుకుంటున్న చర్యలపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



# ఎలక్ట్రిక్ వెహికల్ హబ్‌గా తెలంగాణ

**రాష్ట్ర ఎనర్జీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నవీన్ మిట్టల్**



**ఖైరతాబాద్, జనవరి 27 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రం ఎలక్ట్రిక్ వెహికల్స్ హబ్ గాను, హైదరాబాద్ ఒక రాజధాని కేంద్రంగా మారే అవకాశాలున్నాయని రాష్ట్ర ఎనర్జీ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నవీన్ మిట్టల్ అన్నారు. దేశంలోనే మొదట సారిగా ఎలక్ట్రి క్ వెహికల్ బ్యాటరీ సస్టైనబిలిటీ ఇంజనీర్ కోర్సు ను ప్రవేశపెట్టిన గచ్చిబౌలి లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో నవీన్ మిట్టల్ ముఖ్య అతిధిగా హాజరై, కోర్సుకు సంబంధించిన మెటీరియల్ ను విడుదల చేసారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఎలక్ట్రిక్ వెహి కల్స్ ను మాత్రమే మనం అలవాటు చేసుకోవాల న్నారు. కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వర్ రావు మాట్లాడుతూ మినిస్ట్రీ ఆఫ్ స్కిల్స్ ఇండియా, నేషనల్ కౌన్సిల్ ఫర్ ఒకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రై నింగ్ సహకారంతో ఎలక్ట్రిక్ బాటరీ సస్టైనబిలిటీ ఇంజనీర్ కోర్సు భారతదేశంలోనే మొట్ట మొదటి సారిగా ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో ప్రవేశపెట్టామని, 18 నుండి 45 ఏళ్లలోపు బి. టెక్ మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కెమికల్, ఎన్విరాన్మెంట్ లో డిగ్రీ లేదా ఫైనల్ ఇయర్ లో వున్నవారు ఈ కోర్సు చేయడానికి అర్హులని, క్లాస్ రూమ్ మెథడ్ లో వుండే ఈ ట్రైనింగ్ లో 150 గంటలు థియరీ, 330 గంటలు ప్రాక్టికల్స్, 120 గంటలు ఆన్ ది జాబ్ ట్రైనింగ్ ఉంటుందన్నారు. ఐఈఐ ప్రెసిడెంట్ ఎలెక్ట్ మనీష్ మహేంద్ర కొఠారి, ప్రెసిడెంట్ విబి.సింగ్, పూర్వ ప్రెసిడెంట్ డాక్టర్ రంగ నాథ్, సెక్రెటరీ అండ్ డైరెక్టర్ జనరల్ మోహన్ జీత్ సింగ్ స్యాలి అన్నారు, ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం సెల్ పి.సాయికిశోర్ ఈ కోర్సు నిర్వహణ ఇంచార్జి గా వ్యవహరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవీ మోటార్స్ మేనేజింగ్ డైరెక్టరో వేంకటేశం, సీఎంఆర్, గోకరాజు రంగరాజు, ఎం.ఎస్.వి.ఆర్, సెయిట్ పీటర్స్, విశ్వేశ్వరయ్య, విద్యాసాగర్, అను రాగ్, విద్యాజ్యోతి, లార్డ్స్ ఇనిస్టిట్యూట్, ఆదిత్య, మహాత్మా గాంధీ, జె.బి.ఇనిస్టిట్యూట్, మెథడిస్ట్ తదితర ఇంజనీరింగ్ కాలేజీల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఫలితాలని ప్రకటించిన కరూర్ వైశ్యా బ్యాంక్

**ఖైరతాబాద్, జనవరి 27 (జనంసాక్షి) :** కరూర్ వైశ్యా బ్యాంక్ గత ఏడాది డిసెంబర్ తో ముగిసిన త్రైమాసిక/తొమ్మిది నెలల ఆర్థిక ఫలితాలను ప్రకటించిందని ది కరూర్ వైశ్యా బ్యాంక్ ఎండీ, సిఇఒ బి.రమేష్ బాబు మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మొత్తం వ్యాపారం గత ఏడాదికన్నా 16.29 శాతం వృద్ధి చెందిందనట్లు తెలిపారు. త్రైమాసికలో 4.15 శాతం పెరుగగా, డిపాజిట్లు గత ఏడాదికన్నా 15.57 శాతం వృద్ధి చెంది త్రైమాసికలో 3.71 శాతం పెరిగిందని తెలి పారు. రుణ చిట్టా గత ఏడాదికన్నా 17.16 శాతం వృద్ధి చెందిందని, త్రైమాసికలో 4.67 శాతం పెరిగి, గత ఏడాదితో పోలిస్తే, సీఏఎస్ఏ నిష్పత్తి 27.23 శాతం వద్ద నిలిచిందని తెలిపారు. మొత్తం వ్యాపా రం రూ. 2,11,647 కోట్లు దాటిందని తెలిపారు. అన్ని వ్యాపార విభాగాల్లోనూ సాధించిన సమగ్ర మైన ప్రగతి, ఎన్నడూ లేనంతగా గతేడాది ముగి సిన త్రైమాసిక నికర లాభం రూ.690 కోట్లకు చేర డానికి దోహదపడిందని తెలిపారు. ఈ ఒక్క త్రై మాసికలోనూ సాధించిన నికర లాభం, 2021-22లో బ్యాంక్ సాధించిన వార్షిక లాభంకన్నా ఎక్కువ అన్నారు. ప్రస్తుత త్రైమాసికలో మనం 2.05 శాతం ఆర్ఓఏ సాధించామని చెప్పారు.

# హుడా కాలనీలో కొత్త రోడ్డు పనులను నాణ్యతతో చేపట్టాలి



**శేరిలింగంపల్లి, జనవరి 27 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం నల్లగండ్ల డివిజన్ పరిధి కూడా కాలనీలో చేపడుతున్న నూతన రోడ్లను పూర్తి నాణ్యతతో నిర్మించాలని సీనియర్ నాయకులు పల్లపు సురేందర్ పేర్కొన్నారు. ఈ మేరకు స్థానికులతో కలిసి మంగళవారం ఆయన హుడా కాలనీ రోడ్డు నిర్మాణపు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నల్లగా ల డివిజన్ పరిధి హుడా కాలనీవాసులకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందేలా అటు అధికారులకు ఇటు ప్రభుత్వానికి వారధిగా నిలిచి ముందుకు సాగుతున్నామన్నారు. రోడ్డుపనులు నాణ్యతా ప్రమాణాలతో, వేగవంతంగా పూర్తి చేయాలని, సకాలంలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేలా ప్రత్యేక చర్యలు ఉండాల్సిన అవసరం ఉందని పల్లపు సురేందర్ వివరించారు. స్థానికుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా హుడా కాలనీ వాసులకు ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, నాయకులు సత్యం, వేణు, శ్రీకాంత్, కొండల్, మహేష్, సుధాకర్, రాకేష్, లోకేష్, జీవ, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలియాబాద్-మూడుచింతలపల్లి-ఎల్లంపేట మున్సిపాలిటీలకు ఎన్నికల కోడ్ అమలు



**మేడ్చల్ మల్కాజిగిరి, జనవరి 27 (జనంసాక్షి):** మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల సాధారణ ఎన్నికలు-2026లో భాగంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని ఆలియాబాద్, మూడుచింతలపల్లి, ఎల్లంపేట మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ మను చౌదరి ప్రకటించారు. ఈ మేరకు జనవరి 27 సాయంత్రం నుంచే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినట్లు తెలిపారు. జనవరి 28 నుంచి 30 వరకు నామినేషన్ల స్వీకరణ జరుగుతుందని, జనవరి 31న నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) చేపడతామని చెప్పారు. అభ్యర్థులు తమ నామినేషన్లను ఫిబ్రవరి 3 మధ్యాహ్నం 3 గంటల వరకు ఉపసంహరించుకునే అవకాశం ఉంటుందని, అదే రోజున తుది అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తామని తెలిపారు. ఫిబ్రవరి 11న పోలింగ్, ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. వార్డు సభ్యుల ఎన్నికలు సజావుగా సాగేందుకు అవసరమైన కార్యచరణను అమలు చేస్తూ, శాంతిభద్రతలను కట్టుదిట్టంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో పాల్గొనే అధికారులకు ముందుగానే శిక్షణ ఇచ్చామని తెలిపారు. రిజర్వేషన్ల కేటాయింపులు 2011 జనగణన ఆధారంగా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు, అలాగే 2024 రాజుజుజుజూజ సర్వే ప్రకారం వెనుకబడిన తరగతులకు కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ మను చౌదరి వివరించారు.

## వృద్దుల పోషణ ఎవరి బాధ్యత..?



**బోడుప్పల్-జనంసాక్షి :** తెలంగాణ రాష్ట్ర ఆల్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ మేడిపల్లి అధ్యక్షుడు చిరంజీవిరావు, సెక్రటరీ సురేంద్ర మోహన్?రావు ఆధ్వర్యంలో వృద్ధుల పోషణ బాధ్యత ఎవరది అనే అంశంపై మేడిపల్లి, పీర్జాదిగూడ జిల్లా పరిషత్ హైస్కూల్ పాఠశాలలోని 8, 9, 10 తరగతుల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతి పాఠశాల నుంచి ముగ్గురు చొప్పున విద్యార్థులను ఎంపిక చేసి మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు మేడిపల్లి హైస్కూల్ నుంచి భవాని, జానకి, కరుణ పీర్జాదిగూడ హైస్కూల్ నుంచి రాధిక, రమణి, జయలకు బహుమతులను అందజేశారు. వృద్ధుల పట్ల బాధ్యత, కుటుంబ విలువలు విద్యార్థుల్లో పెంపొందించాలనే లక్ష్యంతో వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్‌మాస్టర్ హెచ్.ఎం.సత్యప్రసాద్, శ్రీనివాసరావు, టాస్క్ అడ్వైజర్ కాకి వెంకటరెడ్డి, టి.మహేందర్ విద్యార్థులను అభినందించారు.

# దేవాలయ భూములు ఫ్యూచర్ సిటికి తీసుకుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు ముట్టడిస్తాం

**సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వేస్లీ**



**యాచారం, జనవరి 27(జనం సాక్షి) :** యాచారం మండల పరిధిలోని సింగారం రెవెన్యూ పరిధిలో తాటిపర్తి, కుర్మి ద్ద, నందివనపర్తి, రక్షిత కౌలు దారులు సాగుచేస్తున్న 1400ఎకరాల భూములల్లో సాగుచేస్తున్న పంటలు భోరు భావులను సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య అధ్యక్షతన పరిశీలించారు. ఈ భూ సదస్సు కు ముఖ్య అతిధిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ హాజరయ్యారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 4 తరాలనుండి సాగుచేస్తూన్నపేద ప్రజల భూములను ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ పేరుతో బలవంతంగా గుంజుకోవాలనే ప్రయత్నం చేస్తే రైతులకు అండగా వుండి భూములను రక్షించుకుంటామని జాన్ వేస్లీ అన్నారు. ఫ్యూచర్ సిటీ పేరుతో 30.000వేల ఎకరాలల్లో ఏర్పాటు చేసే క్రమంలో.100 సంవత్సరాల నుండి 1400 ఎకరాల భూమి 800 కుటుంబాలు టెనెంట్ సర్టిపికట్ 37ఏ వుండి ఈ భూమినే నమ్ముకొని జీవిస్తున్న వారి భూములను సేకరించడం అంటే పేదవారి నోట్లో మట్టి కొట్టడమే అని ఆవేదన వ్యక్తం చేశారు. బలవంతంగా భూములు గుంజుకుంటే ముఖ్యమంత్రి ఇల్లు ముట్టడిస్తామని హెచ్చరించారు. మూడు గ్రామాల సర్పంచులు రైతులకు అండగా వుండి తీర్మాణాలు చేస్తాము అని చెప్పడం అభినందించారు.. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి పి యాదయ్య, ఆయా గ్రామాల సర్పంచులు కృష్ణ, నీలం జాన్సీ, శ్రీవిద్యా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జగన్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జంగయ్య, పార్టీ మండల కార్య దర్శి అలంపల్లి నర్సింహా, భూ పోరాట సమితి నాయకులు రాములు, ఉప సర్పంచ్ రవీందర్, తదితరులు పాల్గొన్నారు



# మద్యం విముక్త గ్రామం దిశగా కొందుర్గు

**బెల్ట్ షాపులపై సర్పంచ్ ఉక్కుపాదం**
**అక్రమంగా పట్టుబడ్డ మద్యం బాటిళ్లు ధ్వంసం**



**కొందుర్గు (జనంసాక్షి) :** గ్రామ పంచాయతీ గ్రామసభలో ఈ నెల 21 వ తేదీన తీసుకున్న 'బెల్టుషాపుల నిషేధ' తీర్మానాన్ని ధిక్కరించి అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై సర్పంచ్ ప్రభాకర్ ఉక్కుపాదం మోపారు. గ్రామ యువజన సంఘాలైన ఛత్రపతి శివాజీ సభ్యులు, భగత్ సింగ్ యూత్ సభ్యులు, మరియు గ్రామ పౌరులతో కలిసి సర్పంచ్ ప్రభాకర్ గ్రామవ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో రెండు చోట్లల్లో తంగెలపల్లి రాజు, ఈరపురం వనిత అనే ఇద్దరివద్ద సుమారు 50 లీటర్ల మద్యం లభించింది. పట్టుబడ్డ అక్రమ మద్యం బాటిళ్లను గ్రామ కూడలిలో అందరూ చూస్తుండగానే బహిరంగంగా ధ్వంసం చేసి, నిబంధనలు అతిక్రమిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇప్పటికే అక్రమ మద్యం విక్రయాలకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రభుత్వం, ఎక్సైజ్ శాఖ బెల్ట్ షాపులకు ఎటువంటి చట్టబద్ధత లేదని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో గ్రామస్తులే స్వయంగా రంగంలోకి దిగి మద్యం రహిత గ్రామం కోసం పోరాడటం ఆదర్శనీయంగా నిలిచింది. గ్రామంలో మద్యం వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయి. గ్రామసభ తీర్మానాన్ని లెక్కచేయకుండా మద్యం అమ్ముతున్న వారిపై సర్పంచ్ మరియు యువత తీసుకున్న ఈ చర్య అద్భుతం" అని మహిళలు మరియు గ్రామ పౌరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్మూలన కోసం సర్పంచ్ ప్రభాకర్, వార్డు సభ్యులు, ఛత్రపతి శివాజీ యూత్ మరియు భగత్ సింగ్ యూత్ చూపిన తెగువ ఇతర గ్రామాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఇలాంటి సామాజిక బాధ్యతాయుతమైన పనులు సమాజంలో గొప్ప మార్పుకు నాంది పలుకుతాయని గ్రామప్రజలు మహిళలు కోరుకుంటున్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణలో ఉద్యోగుల పాత్ర కీలకం

**జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**




**నారాయణపేట జిల్లా బ్యూరో (జనంసాక్షి):** రోడ్డు ప్రమాదాల నివారణలో ఉద్యోగుల పాత్ర కీలకమని నారాయణపేట ఎస్పీ డాక్టర్ వినీత్ అన్నారు. అరయివ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా మంగళవారం మధ్యాహ్నం నారాయణపేట జిల్లా కేంద్రం లోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు, మెప్మా, సేర్ఫ్, అంగన్వాడి ఉద్యోగస్తులకు రోడ్డు ప్రమా దాల నివారణే ప్రధాన లక్ష్యం గా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ముఖ్య అతిథిగా హాజ రై రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ రూల్స్‌పై విస్తృతంగా అవగాహన కల్పించారు. అరయివ్ అలైవ్ కార్య క్రమాన్ని గత 10 రోజులుగా జిల్లావ్యాప్తంగా విద్యార్థులు, డ్రైవర్లు, వాహనదారులు, వ్యాపారస్తులు, యువకులు, ప్రజలకు విస్తృతంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పిం చామని తెలిపారు. అదేవి ధంగా రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి కుటుంబ సభ్యులు, రోడ్డు ప్రమాద బాధి తులతో కలిసి బ్లాక్ స్పాట్స్ ను సందర్శించి ప్రజలకు ప్రత్యక్షంగా అవగాహన కల్పిం చడం జరిగిందని పేర్కొన్నారు. వారు తమ బాధలను వివరించినప్పుడు ఆ బాధలు వర్ణనాతీతమని, ఒక కుటుం బంలో పెద్ద వ్యక్తిని కోల్పోతే ఆ కుటుంబం మొత్తం ఆర్థి కంగా, మానసికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని తెలి పారు. అలాగే రోడ్డు ప్రమాదాల్లో చేతులు, కాళ్లు విరగడం లేదా శాశ్వత వికలాంగత్వం కలిగితే జీవితాంతం ఇతరు లపై ఆధాం పడాల్సిన పరిస్థితి వస్తుందని, అందువల్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటిస్తూ ప్రయాణాలు చేయాలని హితవు పలికారు. ఈ అవగాహన కార్యక్రమాల చివరి దశలో ప్రజలకు నేరుగా సేవలందించే ఉద్యోగస్తులకు అవగాహన కల్పించడం ఎంతో కీలకమని, మీరు విధి నిర్వహణలో బయటికి వెళ్ళినప్పుడు తప్ప కుండా ట్రాఫిక్ రూల్స్ పాటిం చాలని స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహ రించాలని, ముఖ్యంగా ఆశా వర్కర్లు, అంగన్వాడి, మెప్మా, సేర్ఫ్ ఉద్యోగస్తులు ప్రజల్లోకి వెళ్లినప్పుడు వారికి రోడ్డు భద్ర త నియమాలు, ట్రాఫిక్ రూల్స్ గురించి వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు కనీసం మరో పది మందికి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని, అలా చేయడం ద్వారా ఒక ప్రాణాన్ని కాపాడిన పని చేసినవారమ వుతామని తెలిపారు.

**రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు:**
అధిక వేగంతో వాహనాలు నడపడంహెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగించకపోవడం మద్యం సేవించి వాహనం నడపడంమొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు నియమాలు పాటిం చకపోవడం తప్పు దారుల్లో వాహనాలు నడపడం ఓవ ర్‌టేకింగ్‌లో నిర్లక్ష్యం, రోడ్డు భద్రత అనేది పోలీసుల బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి బాధ్యత అని, ట్రాఫిక్ నియమాలు పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించి విలు వైన ప్రాణాలను కాపాడగ లమని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య, సీఐ శివ శంకర్, టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బం ది, వివిధ శాఖల ఉద్యోగస్తు లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి



**జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 27 (జనంసాక్షి):** ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో 11 మున్సిపాలిటీలలోని 256 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వెల్లడించారు. నామినేషన్ స్వీకరణ కేంద్రాలు సిద్ధం చేశామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్లు, నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. నోడల్ అధికారులు తమ తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదేశించారు. నామినేషన్ సెంటర్లలోని అన్ని గదులకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అలాగే నిబంధనల ప్రకారం అన్ని సౌకర్యాలు కల్పించాలని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. నోటిఫికేషన్ వెలువడినందున వెంటనే ఎంసీసీని అమలు చేయాలని ఆదేశించారు.

ఎన్నికల సందర్భంగా సీజర్లు, రోజువారి నివేదికలు తదితర అంశాల్లో పోలీస్ శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. అలాగే ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, జోనల్ అధికారులకు శిక్షణ కార్యక్రమాలను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత నోడల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు, అడిషనల్ కలెక్టర్ పాండు, మున్సిపల్ కమిషనర్లు, నోడల్ అధికారులు, ఎన్నికల విభాగపు సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మాయ మాటలకు మోసపోవద్దు

**మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ**

**నారాయణపేట జనవరి 27(జనంసాక్షి):** మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొందాలని కాంగ్రెస్ నాయకులు మితిమీరిన హామీలు ఇస్తున్నారని మాయ మాటలు నమ్మొద్దని నారాయణ పేట మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో పట్టణ ప్రజలను కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు కావచ్చిన మున్సిపాలిటీల అభివృద్ధికి నయా పైసా నిధులు కేటాయిం చలేదని విమర్శించారు. కానీ ఎన్నికలు రావడంతో మంత్రులు, ఎమ్మెల్యేలు ,నాయకులు వందల కోట్ల నిధులతో పట్టణాల అభివృద్ధి చేస్తామని జూటా మాటలు మాట్లాడు తున్నారని అన్నారు . చిత్త శుద్ధి ఉంటే ఈ రెండున్నర ఏళ్లలో నారాయణపేట పట్టణంలో చెందిన ఒక్క అభివృద్ధి పని చూపించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ నాయకులు చేసిన ప్రగతి ఏమిటంటే పట్టణంలో ని 65 వేల మందికి జిల్లా ఆస్పత్రిని 12 కిలో మీటర్ల దూరం తరలించి వైద్యం దూరం చేయ డమేనని ధ్వజమెత్తారు. పట్టణంలో అభివృద్ధి కేంద్రం నిధులతోనేనని అన్నారు. మున్సిపల్ ఎ న్నికల్లో బీజేపీని గెలిపిస్తే మరింత అభివృద్ధికి ఆ స్కారం ఉంటుందని బిజెపినీ ఆదరించాలని కోరారు.

# మున్సిపల్ ఎన్నికలకు శంఖారావం పూరించిన నిరంజనుడు

- కదం తొక్కిన బి.ఆర్.ఎస్ శ్రేణులు
- గులాబీ మయమైన పట్టణ రహదారులు



**వనపర్తి బ్యూరో (జనంసాక్షి):** మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి వనపర్తి మున్సిపల్ ఎన్నికలకు శంఖం పూరించారు. ఎన్నికల ఇంచార్జ్ స్వామిగౌడ్(శాసన మండలి మాజీ ఛైర్మెన్)తో కలిసి అంబేద్కర్ చౌరస్తా నుండి భారీ బైక్ ర్యాలీ ప్రారంభించి వనపర్తి పట్టణ పురవీధుల వెంట ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీ నిర్వహించారు. బి.ఆర్.ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా దాదాపు 1500బైకులతో తమ అభిమానాన్ని చాటారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి ప్రచార రథం నుండి ప్రజలకు అభివాదం ,చేస్తూ పలకరించారు. అడుగు అడుగున మహిళలు, కార్మికులు,ప్రజలు స్వాగతం పలుకుతూ బ్రహ్మరథం పట్టారు. కనివిని ఎరుగని, భారీ ర్యాలీ చూసిన ప్రజలు పట్టణ అభివృద్ధి బి.ఆర్.ఎస్ హయా ములో పరుగులు పెట్టిందని, మున్సిపల్ ఎన్నికలలో బి.ఆర్.ఎస్ విజయ దుందుభి మోగిస్తోంది చర్చించుకున్నారు.

# మున్సిపల్ ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ పూర్తి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, జనవరి 27(జనంసాక్షి):** వచ్చే నెల 11వ తేదీన జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని 131 మంది పోలింగ్ కేంద్రాలు కి సంబంధించి ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని,, నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్ మున్సిపాలిటీల పరిధిలో ఉన్న 65 వార్డుల స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 159 మంది సిబ్బందితో పాటు అదనంగా 20 శాతం రిజర్వ్ సిబ్బందిని, 629 మంది సహాయ ప్రిసైడింగ్ ఎన్నికల అధికారులు, పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, ఓపీవోలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించినట్లు ఆయన వెల్లడించారు. స్థానికత, ప్రస్తుతం విధులు నిర్వర్తి స్తున్న అంశాలు ను పరిగణనలోకి తీసుకుని సిబ్బందిని పోలింగ్ విధుల కోసం ఎంపిక చేసినట్లు తెలిపారు. జిల్లాలోని మూడు మున్సి పాలిటీల పరిధిలోని 65 వార్డు స్థానాలకు ఎన్నికల నిర్వహణ కోసం 20 శాతం రిజర్వ్ స్టాఫ్‌ను కలుపుకుని ప్రిసైడింగ్ అధికారులు, ఓపీవోలు ర్యాండమై జేషన్ ప్రక్రియ చేపట్టినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవసహాయం, డీఈఓ రమేష్ కుమార్, డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్, ఈడియం నరేష్ పాల్గొన్నారు.

# మోగిన మున్సిపల్ నగారా

- పకడ్బందీగా మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**మెదక్ జిల్లా బ్యూరో, జనవరి 27 (జనంసాక్షి):** జిల్లాలో మున్సి పల్ ఎన్నికలను ప్రశాంతంగా , పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో మంగళవారం మున్సిపల్ ఎన్నికల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. ఎన్నికల సంఘ ం మున్సిపల్ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసిందని తెలిపారు.
**నోటిఫికేషన్ విడుదల : 28-01-2026**
**నామినేషన్ల స్వీకరణ: 28.-01-2026**
నామినేషన్ల దాఖలుకు చివరి తేది:**30-01-2026** నామినేషన్ల పరిశీలన:**31-01-2026**
నామినేషన్లపై అభ్యంతరాలు :**01-02-2026**
**అభ్యంతరాలపై పరిష్కారం:02-02-2026**
నామినేషన్ల ఉపసంహారణ గడువు:03.02-2026
బరిలో ఉన్న అభ్యర్థుల జాబితా విడుదల:03-02-2026
**పోలింగ్:11-02-2026**
**రీపోలింగ్-12-02-2026**
**కౌంటింగ్:13-02-2026** (ఉదయం 8 గంటల నుండి ఉంటా యని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలు మెదక్, నర్సాపూర్, రామాయంపేట, తూప్రాన్‌లలో 150 పోలింగ్ కేంద్రాలు, 75 వార్డులకు ఎన్నికలు జరగాల్సి ఉండగా 150 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.

# ఖలీల్‌పూర్‌లో.."పట్ట పగలే దొంగల బీభత్సం"

- వేరు వేరు ఇళ్ల తలుపులను పగలగొట్టి చోరీకి పాల్పడ్డ గుర్తుతెలియని దుండగులు
- రూ:4.05 లక్షల నగదు, బంగారు, వెండి ఆభరణాలతో పరారీ
- విచారణ చేపట్టిన జహీరాబాద్ డిఎస్పి, సంగారెడ్డి క్లూజ్ టీం





**న్యాల్ కల్, (జనంసాక్షి) :** పట్టపగలే గుర్తు తెలియని దుండగులు ఇంటి తలుపులను పగలగొట్టి రూ: 4.05 లక్షల నగదు, బంగారు, వెండి ఆభరణాలతో పరారైన చోరీ సంఘటన సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, ఖలీల్ పూర్ (మల్కాపూర్) గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. బాధిత కుటుంబీకులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. న్యాల్ కల్ మండలం, ఖలీల్ పూర్ గ్రామ స్తులైన జైపాల్ రెడ్డి, సూరప్పలకు చెందిన వారి వారి స్వగృహంలో మంగళవారం మధ్యాహ్నం గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. జైపాల్ రెడ్డి కుటుం బీకులు ఇంటికి తాళం వేసి రేజింతల్ గ్రామ శివారులోని శ్రీ సిద్ధి వినాయకున్ని దర్శించు కునేందుకు వెళ్లారు. మరో బాధి తుడు సూరప్ప సిద్ధి వినాయక ఆలయంలో గత కొంతకా లంగా పనిచేస్తుంటారు. సూరప్ప భార్య ఇంటికి తాళం వేసి ఉపాధి హామీ పనులకు వెళ్ళింది. జైపాల్ రెడ్డి, సూరప్పలు గ్రామంలోని ఓ కాలనీలో గత కొంతకాలంగా ప్రక్క ప్రక్కనే నివాసం ఉంటున్నారు. ఇరువురు ఇండ్లకు తాళం వేసుకొని వారి వారి వ్యక్తిగత పనుల నిమిత్తం వెళ్లారు. ఇదే అదునుగా చేసుకొని కొందరు గుర్తు తెలియని దుండగులు రెండు ఇండ్ల తలుపులను పగలగొట్టి ఇంట్లోకి దూరి, బీరువాలను పగలగొట్టి చోరీకి పాల్పడ్డారు. సాగు చేసిన చెరుకు పంట ద్వారా వచ్చిన కొంతనగదు రూ:1.50 లక్షలతో పాటు 6 బంగారం, 8 తులాల వెండిని దొంగిలించారు. సాగు చేసిన చెరకు పంట ద్వారా వచ్చిన రూ: 2.05 లక్షల నగదును బీరువాలో నిలువ ఉంచగా.. బీరువాను పగలగొట్టి రూ:2. 05 లక్షల నగదును దొంగలించారని బాధితుడు సూరప్ప తెలిపారు.

**విచారణ చేపట్టిన డిఎస్పి, సంగారెడ్డి క్లూజ్ టీం**
ఖలీల్ పూర్ గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం చోరీ జరిగిన సంఘటనను తెలుసుకున్న జహీరాబాద్ డిఎస్పి సైదా నాయక్ పర్యవేక్షణలో.. సంగారెడ్డి క్లోజ్ టీం, జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంతు, రాయికోడ్, ఝరాసంఘం ఎస్సైలతో పాటు పోలీసుల బృందం "చోరీ జరిగిన" ఘటనపై ముమ్మరంగా విచారణ చేపట్టారు. ఈ మేరకు ఇరువురు బాధితులు జైపాల్ రెడ్డి, సూరప్పలు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు విచారణ కొనసాగుతున్నట్లు సమాచారం. చోరీకి పాల్పడ్డ గుర్తుతెలియని దుండగులను అతి త్వరలోనే పట్టుకునేందుకు వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

# జనంసాక్షి క్యాలెండర్ ఆవిష్కరించిన

**మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**



**సిద్దిపేట బ్యూరో , జనవరి 26 (జనంసాక్షి):** జనంసాక్షి పత్రిక నిజాలను నిర్భయం గా ప్రజా సమస్యలను సకాలంలో గుర్తించే దమ్మున్న పత్రిక అని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సోమవారం రోజు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు జనం సాక్షి క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ జనం సాక్షి పత్రిక నిజాలను నిర్భయంగా వార్తా రూపంలో ప్రచురిస్తూ బాధితుల పక్షాన , పేదల పక్షాన నిలబడాలని , సమస్యలకు ప్రతిరూపంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట మున్సిపల్ చైర్మన్ మంజుల -రాజనర్సు , ఎడ్ల అరవింద్ రెడ్డి , మచ్చ వేణుగోపాల్ రెడ్డి, అనగోని లింగం గౌడ్, పాల సాయిరాం ,కాళాంజలి రాజేష్ దరిపల్లి శ్రీనివాస్ ,సంతోష్ జనం సాక్షి పత్రిక సిద్దిపేట బ్యూరో వెంకట్, జన జాగృతి పత్రిక ఎడిటర్ రంగదాంపల్లి శ్రీనివాస్ , చల్లారం రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ హైమావతి**



**సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి):** మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదా యంలోని సమావేశ మందిరంలో రాబోయే మున్సిపల్ ఎన్నికల విధులు నిర్వహిం చేరిటర్నింగ్ అధికారుల శిక్షణ తరగతులలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు అందరి సహకారంతో ప్రశాంత వాతావరణంలో విజయ వంతంగా నిర్వహించాం. అలాగే జిల్లాలో చేర్యాల, దుబ్బాక, గజ్వేల్, హుస్నాబాద్ మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికలు సైతం పగడ్బందిగా నిర్వహిం చాలని ఆదేశించారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ నియమావళి ప్రకారం నామినేషన్, పోలింగ్ బూత్ అరేంజ్మెంట్, కౌంటింగ్ ప్రక్రియ గూర్చి మాస్టర్ ట్రైనర్ అందించే శిక్షణ క్షుప్తంగా నేర్చుకోవాలని రిటర్నింగ్ అధికారులకు తెలిపారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ అందించిన ఎలక్షన్ కరదీపిక లోని మార్గదర్శకాల ప్రకారమే ప్రక్రియ జరపాలని సూచించారు. ప్రతి అర్ఓ ఎలక్షన్ కరదీపికను ఒక భగవద్గీతలా భావించాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు ఎలక్టోరల్ రోల్ అతి ముఖ్యమైనదని తెలిపారు. మంచి శిక్షణ పొంది మున్సిపల్ ఎన్నికలు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా ఒక నిబద్ధతతో పనిచేయాలనీ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్, దుబ్బాక మున్సిపల్ కమిషనర్లు మల్లికార్జున్, రమేష్, మాస్టర్ ట్రైనర్ అయోధ్య రెడ్డి, పాల్గొన్నారు.

# ఎల్లమ్మ జాతరకు పోటెత్తిన భక్తులు





- ఘనంగా ఎల్లమ్మ జాతర ఉత్సవాలు ప్రారంభం
- నోటికి తాళం వేసుకుని పెద్దబోనం సమర్పించిన సాయమ్మ

**నారాయణపేట జనవరి 27 (జనంసాక్షి):** నారాయణపేట జిల్లాలో ప్రఖ్యాతిగాంచిన లింగంపల్లి రేణుకా ఎల్లమ్మ జాతర మహోత్సవాలు మంగళవారం అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగ ణంకిటకిటలాడింది. మధ్యాహ్నం 2:40 గంటల ప్రాంతంలో పూజారి సాయమ్మ పుట్టం కట్టుకుని నోటికి తాళం వేసుకొని అమ్మవారికి ప్రదక్షిణ చేసి పెద్దబోనం సమర్పించారు. అనంతరం సాయమ్మ నోట తాళం అదంతట అదే ఉడిపోవడంతో భవిష్యవాణి వినిపించారు. పెద్దబోనం అనంతరం మహిళలు పునకాలతో లింగంపల్లి ఊగిపోయింది. వేలాది మంది అమ్మవారికి బోనాలు సమర్పించి కోళ్లు, మేకను బలిచి కల్లు నైవేదించి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే జోగినిలుగా మారిన మహిళలు పుట్టం (వేపాకు) ధరించి నగ్నపు నకా లుపునారు. జాతర ఉత్సవాలకు వివిధ ప్రాంతా లకు వలస వెళ్లిన వారంతా గ్రామాలకు వచ్చి అమ్మవారి మొక్కలు తీర్చుకున్నారు. మహారాష్ట్ర, కర్ణాటక, గుజరాత్, ఆంధ్రప్ర దేశ్, తెలంగాణా వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివ చ్చారు. ఈ సారి జాతర ఏర్పాట్లను నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

# ఆంధ్రపాలకుల తొొత్తు రేవంత్ రెడ్డి

- తెలంగాణ ప్రయోజనాలకు తూట్లు పొడుస్తున్న రేవంత్ రెడ్డి
- సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మున్సిపల్ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ విజయం సాధించాలి
- గులాబీ కండువా మెడలో ఉన్న ప్రతి కార్యకర్త నాకు దైవంతో సమానం
- టికెట్ రాని నాయకులు నిరాశ పడొద్దు...పార్టీ గుర్తిస్తుంది
- మాజీ శాసనమండలి చైర్మన్ స్వామి గౌడ్
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి బ్యూరో (జనంసాక్షి):** సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మున్సిపల్ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ విజయం సాధించాలని,ఆంధ్రపాలకుల తొత్తు గా రేవంత్ రెడ్డి పనిచేస్తున్నరని మాజీ శాసన మండలి చైర్మన్ స్వామి గౌడ్,మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. మాజీ శాసన మండలి చైర్మన్ స్వామి గౌడ్,మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యములో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వనపర్తి పట్టణములో భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన, అనం తరం పట్టణ అధ్యక్షులు పలుస. రమేష్ గౌడ్ అధ్యక్షతన జిల్లా బిఅరెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా స్వామి గౌడ్ మాట్లాడుతూ ఆంధ్ర పాలకుల, బానిస పాలనకు, చరమగీతం పాడి తెలంగాణకు కె.సి.ఆర్ ,విముక్తి కలిగించారని, కానీ నేడు రేవంత్ రెడ్డి మళ్ళీ ఆంధ్ర పాలకుల తొత్తుగా మారి తెలంగాణ ప్రయోజనాలకు భంగం కలిగి స్తున్నారు అని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నిక ల్లో కె.సి.ఆర్ సంక్షేమ పథకాలు,మనం చేసిన అభివృద్ధి వివరించి ఓట్లు అభ్యర్థించాలని పిలుపు నిచ్చారు. పార్టీ నిర్ణయించిన అభ్యర్థికి ఐకమత్యం గా పనిచేసి గెలిపించుకోవాలని, టికెట్ రాని వారు నిరాశ చెందవద్దని, పార్టీ భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు కల్పిస్తుందని బరోసా ఇచ్చారు. 420 హామీలు,6గ్యారంటీలు అమలు చేయకపో వడం వల్ల, ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ,మహిళలకు 2500,ఆసరా పింఛన్లు 4000, కళ్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం, నిరుద్యో గులకు 2లక్షల ఉద్యోగాలు, విద్యార్థులకు విద్యా బరోసా, విద్యార్థినులకు స్కూటీలు,ధాన్యానికి బో నస్, గ్యాస్ సబ్సిడీ, రైతులకు రైతు భరోసా, రైతు రుణ మాఫీ, రైతు బీమా ,వంటి పథకాలు ఎగ్గొ ట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మున్సిపల్ ఎన్ని కలలో ప్రజలు బుద్ధి చెబుతారని వ్యక్తం చేశారు.

**సమర్థత,సర్వేలతో అభ్యర్థుల నిర్ణయం:**
పార్టీ పట్ల విశ్వాసం,విధేయత,కార్యకర్తల ఏకాభిప్రాయంతోనే అభ్యర్థుల ఎంపిక ఉంటుందని, మున్సిపల్ ఎన్నికల విజయం కె.సి.ఆర్ కి కానుక కావాలని,మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వనపర్తి మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ పార్టీ నిర్వహించిన బైక్ ర్యాలీకి, ప్రజల నుండి అనూహ్య స్పందన లభించిందని, ప్రజలు మళ్ళీ సి.ఎం.కేసీఆర్ కావాలని కోరుకుంటున్నారని అన్నారు. విధేయత కార్యకర్తల, ఏకాభిప్రాయం కలిగిన వాళ్లను అభ్యర్థులుగా నిలబెడతామని, అందరం సమిష్టిగా పనిచేసి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. టిక్కెట్లు రాని వాళ్ళు సమర్థులు కారని, పార్టీ అభిప్రాయం కాదని,కి కూడా పార్టీ తగిన రీతిలో గౌరవ ం,ప్రాధాన్యత కల్పిస్తుందని భరోసా ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించి, కె.సి. ఆర్ కి మన తరపున బహుమతి ఇద్దామని ప్రతిజ్ఞ చేశారు. నా కోసం మీరు కష్టపడ్డారని, మీ కోసం నేను కష్టపడి మిమ్మల్ని ఉన్నత స్థాయిలో నిలుపు తానని అన్నారు.

పెద్ద సంఖ్యలో ర్యాలీ,సమావేశములో పాల్గొన్న నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,కె.మాణిక్యం,మాజీ కౌన్సిలర్స్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలెక్టర్‌కు టీఎన్జీవోస్ సన్మానం



వరంగల్ బ్యూరో, జనవరి 27 (జనంసాక్షి) : టిఎన్జీవోస్ యూనియన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ఇటీవల ఓటర్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయిలో మోడల్ పోలింగ్ కేంద్రల ఏర్పాటు,ఉద్యోగుల కు ఉత్తమ శిక్షణ నిర్వహణ కు గాను గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ద్వారా ఉత్తమ అవార్డు ను స్వీకరించిన సందర్భంగా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదను మర్యాద పూర్వకంగా కలిసిన సన్మానించారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్,కార్యదర్శి గాజే వేణుగోపాల్ జిల్లా నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఉద్యోగుల సమన్వయంతో ఇట్టి అవార్డు స్వీకరించామని, వరంగల్ ఎయిర్ పోర్ట్ భూ సేకరణ ఉద్యోగుల ప్రజల సహకారంతో పూర్తి చేయడం జరిగిందని రాబోయే రోజుల్లో జిల్లాను రాష్ట్రస్థాయిలో అగ్రగామిగా నిలిపేందుకు ఉద్యోగులుగా తమ వంతు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా టిఎన్జీవోస్ వరంగల్ జిల్లా వాల్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కోశాధికా రి పాలకుర్తి సదానం దం, సహ అధ్యక్షులు లావుడియా హేమా నాయక్ ఉపాధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, రజనీకాంత్, సహాయ కార్యదర్శి లు సుభాష్, గంగాధర్, పద్మ, మానస, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాంబయ్య, భాను ప్రకాష్, సిటీ యూనిట్ కార్యదర్శి మధుచంద్ర, సంగెం యూనిట్ అధ్యక్షులు కిరణ్, రఘు విద్యాశాఖాఫోరం అధ్యక్షులు నాగరాజు, చందు జిల్లా నాయకులు దుర్గాప్రసాద్, సతీష్, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## జనంసాక్షి క్యాలెండర్ ఆవిష్కరించిన ఏపీఆర్వో



వరంగల్ ఈస్ట్, జనవరి 27 (జనం సాక్షి) : నిరంతరం ప్రజల పక్షాన నిలబడి ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న జనంసాక్షి దినపత్రిక 2026 క్యాలెండర్ను మంగళవారం ఏపీఆర్ఓ ప్రేమలత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారిదిగా ఉంటూ ప్రజల కోసం నిరంతరం పాటుపడుతున్న జనంసాక్షి మరిన్ని మంచి కథనాలతో ప్రజలలో మరింత మంచి పేరు తెచ్చుకోవాలని ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జనంసాక్షి వరంగల్ బ్యూరో గజ్జె సురేష్ బాబు, రిపోర్టర్ రంజిత్, సిబ్బంది జీనత్, చైతన్య ప్రియ తదితరులు పాల్గొన్నారు.

## జనంసాక్షి దినపత్రిక మరింత ఆదరణ పొందాలి

- న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సివిల్ న్యాయమూర్తి సాయికుమార్
- జనం సాక్షి క్యాలెండర్ ఆవిష్కరణ



వరంగల్ బ్యూరో, జనవరి 27 (జనం సాక్షి) : ప్రజలకు నిజమైన సమాచారాన్ని అందించడం, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, ప్రజలను చైతన్యవంతులను చేయడంలో దినపత్రికల పాత్ర కీలకం అని, అదే విధంగా, న్యాయ విజ్ఞానం, చట్టాలపై అవగాహన ప్రజలకు చేరవేయడంలో కూడా మీడియా సహకారం అత్యంత అవసరం అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సివిల్ న్యాయమూర్తి ఎం. సాయికుమార్ అన్నారు. మంగళవారం జనం సాక్షి 2026 క్యాలెండర్ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సివిల్ న్యాయమూర్తి ఎం సాయికుమార్ మాట్లాడుతూ జనం సాక్షి దినపత్రిక ఎన్నో ప్రజలకు ఉపయోగపడే కథనాలు రాస్తూ మరింత ప్రజాదరణ పొందాలని ఆశాభావం వ్యక్తం చేశారు.న్యాయ సేవాధికార సంస్థల ఉచిత న్యాయసహాయం, లోక్ అదాలత్‌లు, న్యాయ అవగాహన కార్యక్రమాలు ప్రజలకు తెలియజేయడంలో మీడియా మాకు బలమైన భాగస్వామి అని హర్షం వ్యక్తం చేశారు. సమాజానికి ఉపయోగపడే సందేశాలు, మంచి ఆలోచనలు ప్రజలకు చేరవేయాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ సందర్భంగా జనం సాక్షి నిర్వాహకులకు, మీడియా ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనం సాక్షి వరంగల్ బ్యూరో గజ్జె సురేష్ బాబు, రిపోర్టర్ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## రోల్ మోడల్‌గా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



పరకాల, జనవరి 27 (జనంసాక్షి) : యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ళు దేశానికి రోల్ మోడల్ గా నిలుస్తాయని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.మంగళవారం పరకాల పట్టణ కేంద్రంలోని రాజపేట యందు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఈ పాఠశాలల్లో ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనారిటీ పిల్లలందరూ కులమతాలకు అతీతంగా చదువుకోవచ్చని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు.పాఠశాలల్లో చదువుతోపాటు ,అన్ని వసతులు ఉంటాయని, ప్లే గ్రౌండ్స్ ఏర్పాటు చేస్తున్నామని, క్రీడల వల్ల మానసికంగా విద్యార్థులు ఎదుగుతారని చెప్పారు.యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ భవిష్యత్ తరాలకు దిశానిర్దేశం చేసే కేంద్రంగా నిలుస్తుందన్నారు. పరకాల పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తున్నామని, మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు, త్రాగునీరు, డ్రైనేజీ వ్యవస్థతో అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.

## మున్సిపల్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జనవరి 27 (జనంసాక్షి) : జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్ల లోని ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రం, కౌంటింగ్ కేంద్రాన్ని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి అన్వేష్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రంలో పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మున్సిపల్ ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, నామినేషన్, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలను ఎన్నికల నిబంధనలకు లోబడి పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ రూరల్, జనవరి 27 (జనంసాక్షి) : మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,డీజీపీ శివధర్ రెడ్డితో కలిసి మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి రాణి కుముదిని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నట్లు రాష్ట్ర ఎన్నికల అధికారికి వివరించారు. నామినేషన్ల స్వీకరణకు సంబంధించి అన్ని కేంద్రాల్లో తగిన ఏర్పాట్లు చేస్తున్నామని ఎలాంటి లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తూ ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహిం చేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను వీడియో చిత్రీకరణ చేయాలని,ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు.సరిపడా సిబ్బంది,బ్యాలెట్ పేపర్లు అందుబాటులో ఉంచుకోవడంతో పాటు, పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను సజావుగా పూర్తిచేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ జానకి షర్మిల,అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్,భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్,ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పి సీఈవో శంకర్,డీఈవో భోజన్న, మున్సిపల్ కమిషనర్లు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జాతరలో విధులు నిర్వహిస్తున్న పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

- భక్తులకు రక్షణ కవచంలా ఉండి దర్శనం చేయించాలి
- భక్తుల పట్ల మర్యాదగా వ్యవహరించాలి
- పోలీసులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దు
- పోలీసులను ఆదేశించిన నగర పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాలు జారీ



ఆత్మకూర్, జనవరి 27 (జనం సాక్షి): అగ్రం పహాడ్ సమ్మక్క సారలమ్మ వనదేవతలకు నగర పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ లకు పూజారులు ఘన సాగుతం పలికి విశేష పూజలను నిర్వహించారు. మంగళవారం ఆత్మకూరు మండలం అగ్రంపాడు సమ్మక్క సారలమ్మ జాతర కు వచ్చే రోడ్లను పోలీసులతో కలిసి పరిశీలించారు. అలాగే రూట్ మ్యాప్ ను పరిశీలించి ఎండోమెంట్ ఈవో అద్దంకి నాగేశ్వరరావును ఎన్ని లక్షల మంది భక్తులు వస్తారు అని వివరాలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం నగర పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ ఎంతో భక్తిశ్రద్ధలతో వచ్చే భక్తుల పట్ల పోలీసులు మర్యాదగా ప్రవర్తించి వనదేవతలను దర్శనం చేసుకునే విధంగా చూడాలన్నారు. లక్షలాది మంది వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండి సేవలు అందించాలని సూచించారు. 24 గంటలు పోలీస్ పెట్రోలింగ్ నిర్వహించడంతోపాటు మఫ్టీ లో స్పెషల్ పార్టీ పోలీసులు గస్తీ తిరగాలని సూచించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా ముందస్తు పలు జాగ్రత్తలు తీసుకో వాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. గత జాతరలో జరిగిన సంఘటనలు ఈసారి పునరావృతం కాకుండా జాగ్రత్తగా విధులు నిర్వహించాలని పోలీసులను ఆదేశించారు. భక్తుల పట్ల అమ్మర్యాదిగా ప్రవర్తించిన నిర్లక్ష్యంగా వ్యవహరించిన చర్యలు ఉంటాయని సూచించారు. జాతర విజయవంతం అయ్యేవరకు పోలీసులు అప్రమత్తంగా ఉండి విశేష సేవలు అందించి పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని నగర పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పోలీసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏసీపీ సతీష్ బాబు, ఆత్మకూర్ సిఐ సంతోష్, దేవదాయ శాఖ కార్యనిర్వాహణాధికారి అద్దంకి నాగేశ్వరరావు, జాతర చైర్మన్ వంచ రంగారెడ్డి, పోలీసులు పూజారులు అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై రైతుల ఆందోళన

- నల్లమాటకు గండి పెట్టిన వారిపై కేసు నమోదు చేయాలి
- ఆయకట్ట రైతుల డిమాండ్



నల్లబెల్లి, జనవరి 27 (జనంసాక్షి): నల్లబెల్లి మండలంలో అతిపెద్ద చెరువు అయినా రంగయ్య చెరువు నల్లమాటు కాలువకు గండిపెట్టిన వారిపై కేసు నమోదు చేయాలని ఆయకట్ట రైతులు మంగళవారం రుద్రగూడెం గ్రామ జాతీయ రహదారిపై ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరంన్నర కాలం నుండి రంగయ్య చెరువు నల్లమాటు కాలువకు మూడుసార్లు గండి పెట్టారని తెలిపారు. దీంతో చెరువులోని సాగునీరు వృధాగా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత రబీలో పంటలకు సాగునీరు అందక ఇబ్బందులు పడ్డామన్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లమాటకు గండి పెట్టిన వారిని గుర్తించి వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు మామిండ్ల మోహన్ రెడ్డి, మంద రాజిరెడ్డి, గోనె లింగారెడ్డి, మామిళ్ళ ముకుందా రెడ్డి, వక్కల శివకుమార్, రవీందర్రావు, రాజిరెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణకు నోడల్ అధికారుల నియామకం


- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు భూపాలపల్లి మున్సిపాలిటీకి నిర్వహించనున్న 2వ సాధారణ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణకు నోడల్ అధికారులను నియమించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో మాన్‌పవర్ మేనేజ్‌మెంట్, శిక్షణ, బ్యాలెట్ బాక్సులు, రవాణా, మెటీరియల్ మేనేజ్‌మెంట్, ఖర్చుల పర్యవేక్షణ, మీడియా, హెల్ప్‌లైన్, ఫిర్యాదుల పరిష్కారం, నివేదికలు, మైక్రో అబ్జర్వర్లు తదితర కీలక అంశాలకు జిల్లా స్థాయిలో బాధ్యతలు వారికి అప్పగించినట్లు తెలిపారు. నియమితులైన నోడల్ అధికారులు జిల్లా ఎన్నికల యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, ఆదేశాల ప్రకారం విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే జిల్లా యంత్రాంగం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రతి అధికారి బాధ్యతాయుతంగా ఎలాంటి పొరపాటుకు తావులేకుండా విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ ఆదేశించారు.

## రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి పొందిన కుమారి పొన్నం శృతి

- వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహణ



వరంగల్ ఎంజీఎం, జనవరి 27(జనంసాక్షి): వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో రాష్ట్రస్థాయిలో ద్వితీయ బహుమతి పొందిన కుమారి పొన్నం.శృతిని ప్రత్యేకంగా అభినందించిన వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మలా గీతాంబ.వ్యాసరచన పోటీలో ద్వితీయ బహుమతిని జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజున గౌరవ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చే అందుకోవడం అభినందనీయమని తెలిపారు. బాలికల హక్కులను కాపాడడంలో తన జ్ఞానాన్ని అందరికీ పంచాలని మరియు బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలను అంతమొందించడానికి కేవలం రాతపూర్వకంగా కాకుండా నిజజీవితంలో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి యం.సాయికుమార్ పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపోటములు సహజం

- రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్



ములుగు బ్యూరో,జనవరి27(జనం సాక్షి): క్రీడల్లో గెలుపోటములు సహజమని రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా బండారుపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహించిన క్రీడా పోటీల్లో భాగంగా మంగళవారం విద్యార్థులకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ హాజరై క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు విద్యార్థులు మంచి ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రుల గౌరవాన్ని పెంపొందించాలని సూచించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని అన్నారు. సమాజంలో చదువు అన్నిటికీ మూలమని,విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలని ఆకాంక్షించారు. అనంతరం బాదం ప్రవీణ్ విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు బాదం ప్రవీణ్ ను శాలువాలతో సత్కరించారు.

## రోడ్డు ప్రమాదంలో గర్భిణీ డాక్టర్ మృతి



వరంగల్ ఎంజీఎం, జనవరి 27 (జనంసాక్షి): వరంగల్ జిల్లా హంటర్ రోడ్డులో సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 9 నెలల గర్భిణీ అయిన డాక్టర్ మృతి చెందారు. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న డాక్టర్‌ను లారీ ఢీకొట్టడంతో ఈ విషాద ఘటన చోటు చేసుకుంది.వివరాల ప్రకారం.. కొలంబియా ఆస్పత్రిలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మమత (33) విధులు ముగించుకుని ఇంటికి తిరిగి వెళ్తున్న సమయంలో హంటర్ రోడ్డులో వేగంగా వచ్చిన లారీ ఆమె ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన డాక్టర్ మమతను స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించినప్పటికీ, చికిత్స పొందుతూ ఆమె మృతి చెందారు.డాక్టర్ మమత 9 నెలల గర్భిణీ కావడంతో ఈ ఘటన మరింత విషాదంగా మారింది. విషయం తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు, సహచరులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

## మేడారం మహాజాతరకు సెలవులు ప్రకటించాలి

- తెలంగాణ ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ ఏటిఏ మండల అధ్యక్షులు ముయ్యబోయిన వెంకన్న

గూడూరు,జనవరి 27(జనంసాక్షి): ఆసియా ఖండంలోనే అతి పెద్ద జాతరైనా మేడారం సమ్మక్క-సారక్క జాతరకు సెలవులు ప్రకటించాలని తెలంగాణ ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ ఏటిఏ మండల అధ్యక్షులు ముయ్యబోయిన వెంకన్న అన్నారు.ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ మహా జాతర వివిధ రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు తరలి వస్తుంటారని,తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి,అదేకకుండా వివిధ ప్రాంతాల నుంచి ఉద్యోగస్తులు వారి మొక్కలను చెల్లించుకునేందుకు మహా జాతరకు వస్తుంటారని,ఉద్యోగులను దృష్టిలో ఉంచుకొని మేడారం మహా జాతరకు మూడు రోజులు సెలవులు ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మేడ వెంకన్న, కొట్టెం రవి,రేగ సాంబయ్య, సుంచ లక్ష్మయ్య, దారం వెంకటేశ్వర్లు,రేగ రమేష్, మద్దెల రమేష్,ధనసరి రమేష్,రేగ వెంకన్న, లింగాల లక్ష్మీనారాయణ,పూనెం భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగుల కోసం 100 కోట్లు ఖర్చు చేశాం

- దివ్యాంగులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**మధిర జనవరి 27 (జనంసాక్షి):** గత ప్రభుత్వం పది ఏళ్లలో దివ్యాంగులకు చేయలేనటువంటి పనులని ఈ ప్రభుత్వం రెండేళ్లలోనే చేస్తుంది. అందులో భాగంగానే ఈ రెండేళ్లలో దివ్యాంగుల కోసం 100 కోట్ల రూపాయలని ప్రభుత్వం ఖర్చు చేసిందనీ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం మధిర నియోజకవర్గ కేంద్రంలో ఆయన దివ్యాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేసిన అనంతరం ప్రసంగించారు. చదువుకుంటున్న దివ్యాంగులకు ఐపాడ్లు కంప్యూటర్లు ట్యాబ్స్ ప్రజా ప్రభుత్వం అందిస్తోంది. మాది ప్రజా ప్రభుత్వం.. ప్రజల గురించి ఆలోచన చేసేటువంటి ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం. ఈ ప్రభుత్వంలో దివ్యాంగులకు ఎటువంటి సమస్యలు రాకుండా చూస్తాం. వారికి అవసరమైన అన్ని సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. దురదృష్టవశాత్తు అంగవైకల్యంతో పుట్టిన వారిని కూడా సమాజంలో మనతో పాటు ముందుకు నడిపించాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది, దివ్యాంగుల గురించి సమాజంలో ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలి అన్నారు. దివ్యాంగులు కూడా అన్ని రంగాలలో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ తెలిపారు. సమాజంలో ఇతరులు కన్నా ఎక్కువ అవకాశాలను, ఆసరాను దివ్యాంగులకు మనం అందించాలని అన్నారు. అంగవైకల్యంతో ఉన్నామన్న బాధ వారికి రాకుండా వారిని ప్రోత్సహించి ముందుకు తీసుకువెళ్లాలి. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ఈ ఆలోచన దిశగానే ముందుకు సాగుతోంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, ఆదనపు కలెక్టర్ శ్రీజా, వివిధ శాఖల అధికారులు, పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాదరణ ఉన్నవారికే మున్సిపల్ టికెట్

**జిల్లా ఇంచార్జీ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**




**దేవరకొండ, జనవరి 27 (జనంసాక్షి):** అతి త్వరలో జరగబోయే దేవరకొండ మున్సిపల్ ఎన్నికల్లో 20కి 20 స్థానాలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే గెలవాలనే లక్ష్యంతో ప్రతి కార్యకర్త కృషి చేయాలని జిల్లా ఇంచార్జీ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత, స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ తో కలిసి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరేలా కార్యకర్తలు పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా పాలన కొనసాగుతుందని, ఆర్థికంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్నామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ నిత్యం ప్రజలతో మమేకమై ఉండి, ప్రజలందరూ ఆదరించిన వారికే మున్సి పల్ కౌన్సిలర్ టికెట్ దక్కుతుందని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత మాట్లాడుతూ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయ కులు అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలి పించాలని కోరారు. ప్రతి వార్డులో పార్టీ బలాన్ని పెంచి ప్రజ ల మద్దతు సంపాదించాలని సూచించారు. అనంతరం ఐసీ డీఎస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మంజూరైన స్కూటీలు, వీల్ చైర్లు, స్మార్ట్ ఫోన్లు దివ్యాంగులకు, వికలాంగులకు, మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రె స్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు సంఖ్యలో పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల వేళ సీట్ల కోసం అంతర్గత పోరు




**భూదాన్ పోచంపల్లి, జనవరి 27 (జనంసాక్షి):** మున్సిపాలిటీలో మొత్తం 13 వార్డులు ఉండగా, మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పట్టణ రాజకీయాలు రోజురోజుకూ వేడెక్కుతున్నాయి. అధికార పార్టీ కాంగ్రెస్‌తో పాటు బీఆర్ఎస్, బీజేపీల మధ్య బహిరంగ రాజకీయ పోటీ ఉత్కంఠకు దారితీస్తుండగా, మరోవైపు ఆయా పార్టీల్లో వార్డు కౌన్సిలర్, చైర్మన్ అభ్యర్థుల సీట్ల కోసం అంతర్గత పోరు తీవ్రంగా సాగుతోంది. కాంగ్రెస్ పార్టీలో అధికారంలో ఉన్న అనుకూలత ఈసారి ఆశావహుల సంఖ్యను భారీగా పెంచింది. ఒకే వార్డుకు ముగ్గురు, నలుగురు ఆశావహులు పోటీపడుతుండటంతో పార్టీ లోపలే వర్గపోరుకు తెరలేపినట్లు చర్చ నడుస్తోంది. సీనియర్ నాయకులు తమ అనుభవాన్ని ముందుకు తెస్తుండగా, యువ నేతలు ఈసారి మార్పు కావాలి అంటూ తెరపైకి వస్తున్నారు. ముఖ్యంగా చైర్మన్ సీటుపై పలువురు కీలక నేతలు కన్నేయడంతో అధిష్ఠానంపై తీవ్ర ఒత్తిడి నెలకొందని సమాచారం. ఇక బీఆర్ఎస్ పార్టీలో గతంలో మున్సిపాలిటీలో కీలకంగా పనిచేసిన నేతలు మళ్లీ తమకే అవకాశం ఇవ్వాలని పట్టుబడుతుండగా, కొత్తగా పార్టీలోకి వచ్చిన నాయకులు కూడా టికెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో లోపలి విభేదాలు బయటపడుతున్నాయి. కొన్నిచోట్ల వార్డు స్థాయిలో ఇద్దరు ముగ్గురు ఆశావహుల మధ్య బహిరంగంగానే మాటల యుద్ధం సాగుతుండటంతో పార్టీ శ్రేణుల్లో అసంతృప్తి ముదురుతోంది. బీజేపీలోనూ పరిస్థితి అంతే ఆసక్తికరంగా మారింది. పార్టీ బలోపేతం కోసం కష్టపడిన కార్యకర్తలు, యువ నాయకు లు ఈసారి సీట్లు తమకే రావాలంటూ పట్టుబడుతున్నారు. చైర్మన్ అభ్యర్థిత్వంపై స్పష్టత లేకపోవడంతో లోపలే లాబీయింగ్, వ్యూహాత్మక సమావేశాలు జరుగుతున్నాయని తెలు స్తోంది. మొత్తంగా చూస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీల మధ్య బహిరంగ రాజకీయ సమరం ఒకవైపు కొనసాగుతుండగా, సీట్ల కోసం ఆయా పార్టీల్లో సాగుతున్న అంతర్గత పోరే ఈ మున్సిపల్ ఎన్నికలను అత్యంత ఉత్కంఠభరితంగా మారుస్తోంది. టికెట్ల కేటా యింపుతో ఎవరు పైచేయి సాధిస్తారో, ఎవరి అసంతృప్తి పార్టీకి తలనొప్పిగా మారు తుందో వేచి చూడాల్సిందేనని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

# తెలంగాణలో మోగిన మున్సిపల్ ఎన్నికల నగారా.. షెడ్యూల్ విడుదల




**చండూరు జనవరి 27 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల సందడి అధికారికంగా మొదలైంది. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి 2026 సాధారణ ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుము దిని అధికారికంగా విడుదల చేశారు. ఈ ఎన్నికల ప్రక్రియ ద్వారా మొత్తం 52 లక్షల 43 వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కు ను విని యోగించుకోనున్నారు. ఈ ప్రజాస్వామ్య పండుగలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కమిషనర్ ఈ సందర్భంగా కోరారు.

ఎన్నికల షెడ్యూల్:

నామినేషన్ల స్వీకరణ ప్రారంభం: 28 జనవరి 2026 (బుధవారం), ఉదయం 10:30 నుండి.

నామినేషన్ల గడువు ముగింపు: 30 జనవరి 2026, సాయంత్రం 5:00 గంటల వరకు.

నామినేషన్ల పరిశీలన: 31 జనవరి 2026 (అదే రోజు సాయంత్రం అర్హత పొందిన అభ్యర్థుల జాబితా ప్రకటన).

నామినేషన్ల ఉపసంహరణ గడువు: 03 ఫిబ్రవరి 2026, మధ్యాహ్నం 3:00గంటల వరకు (అనంతరం తుది అభ్యర్థుల జాబితా విడుదల).

పోలింగ్ తేదీ: 11 ఫిబ్రవరి 2026 (ఉదయం 7:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు).

ఓట్ల లెక్కింపు: 13 ఫిబ్రవరి 2026 (ఉదయం8:00గంటల నుండి).

ఫలితాల ప్రకటన: ఓట్ల లెక్కింపు పూర్తయిన వెంటనే ఫలితాలు వెల్లడిస్తారు.

# పేద కుటుంబానికి అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

- అన్వర్ పాషాకు రూ.2.20 లక్షల చెక్కు అందజేత
- మంత్రి పొంగులేటి చొరవతో ఆర్థిక వెసులుబాటు



**ఖమ్మం రూరల్, జనవరి 27 (జనంసాక్షి):** అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) భరోసానిచ్చింది. ఏదులాపురం మున్సిపాలిటీ రెండో వార్డుకు చెందిన షేక్ అన్వర్ పాషా కుమారుడు ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం భారీగా డబ్బులు వెచ్చించారు. ఈ విషయాన్ని స్థానిక యూత్ కాంగ్రెస్ నాయకులు ఏనుగు మహేష్.. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లి సీఎంఆర్ఎఫ్ దరఖాస్తు చేయించారు. మంత్రి సిఫారసుతో ప్రభుత్వం నుంచి రూ.2,20,000 మంజూరయ్యాయి. మంగళవారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఇన్‌ఛార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారుడు అన్వర్ పాషా ఈ చెక్కును అందుకున్నారు. కష్టకాలంలో తమ కుటుంబాన్ని ఆదుకున్న మంత్రికి, సహకరించిన నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు వెంపటి రవి, రామిశెట్టి రమేష్ (గరుడ) స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డయేరియా నివారణకు ఆరోగ్య శిబిరం నిర్వహించాలి

- ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలి
- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** మోతె మండలం సిరికొండ గ్రామంలో డయేరియా కేసులు పూర్తిగా నివారించే వరకు ఆరోగ్య శిబిరం నిర్వహించాలని, ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. జడ్పీ సిఈఓ శిరీష, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వెంకటరమణ, తహసీల్దార్ వెంకన్న, ఎంపిడిఓ ఆంజనేయులు, మెడికల్ అధికారి భవాని, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు, పంచాయతీ కార్యదర్శి భూలక్ష్మితో కలెక్టర్ ఛాంబర్ నుండి మంగళవారం టెలికాన్ఫిరెన్స్ నిర్వహించారు. వైద్య ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ రాజ్ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మోతె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది, పారా మెడికల్ సిబ్బంది విధుల్లో ఉండాలని ఆదేశించారు. వ్యాధుల వ్యాప్తిని అడ్డుకునేందుకు స్వచ్ఛమైన త్రాగు నీటి వినియోగం, పారిశుద్ధ్య నిర్వహణ, వ్యక్తిగత పరిశుభ్రత, ముందస్తు నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. గత గురువారం సిరికొండ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి విరేచనాలతో బాధపడటంను ఆషా కార్యకర్త గుర్తించి మెరుగైన చికిత్స కొరకు పిహెచ్సీ మోతెకు పంపించి చికిత్స అందించటం జరిగిందని తెలిపారు. గత 3 రోజు లలో 50 మందికి చికిత్సను అందించటం జరిగినదని, వీరంతా మిర ప తోటలో పనికి వెళ్ళి అక్కడ కలుషితమైన నీటిని త్రాగుట వలన అస్వ స్థతకు గురవటం గుర్తించామని, నీటి నమూనాలను పరీక్షల కొరకు పంపించటం జరిగిందని అధికారులు కలెక్టర్‌కి వివరించారు.

అధికారులు, గ్రామస్తులు సమన్వయం చేసుకుంటూ అస్వస్థకు గురైన ప్రజలు త్వరగా కోలుకునేలా చూడాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# బ్యాంక్ ఉద్యోగులకు ఐదు రోజుల పని దినాలను అమలు చేయాలి

**బైక్ ర్యాలీ నిర్వహించిన బ్యాంక్ ఉద్యోగులు**




**సూర్యాపేట (జనంసాక్షి):** ప్రభుత్వ రంగ బ్యాంకులకు ఐదు రోజుల పని దినాలను అమలు చేయాలని ఎస్బీఐ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు ఐతగాని మహేష్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఐదు రోజుల పని విధానాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బ్యాంకు ఉద్యోగులు భారీ బైక్ ర్యాలీతో పాటు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారంలో ప్రతి శనివారం సెలవు ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పది సంవత్సరాల క్రితం బ్యాంకు మేనేజ్మెంట్ అంగీకరించడం జరిగిందని అన్నారు. రెండు సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వం అంగీకరించిందని, ఇంత వరకు అమలు చేయడం లేదని అన్నారు. బ్యాంక్ ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటం కొనసాగిస్తామని ప్రకటించారు. అన్ని బ్యాంకుల యూనియన్ ల సంయుక్త ఆధ్వర్యంలో సమ్మెను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆఫీసర్ అసోసియేషన్ సెక్రటరీ సిహెచ్.భాస్కర్, యూనియన్ బ్యాంక్ సెక్రటరీ నరేష్, కెనరా బ్యాంక్ సెక్రటరీ సట్టు రామకృష్ణ, అన్ని బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.

# జాతీయ కరాటే పోటీలోకోదాడ విద్యార్థిని ప్రతిభ




**కోదాడ, జనవరి 27 (జనంసాక్షి):** జాతీయ స్థాయి కరాటే పోటీల్లో తేజ విద్యాలయ విద్యార్థిని సిహెచ్. మీరా బాలికల అండర్ -6 విభాగంలో ద్వితీయ బహుమతి సాధించి మెడల్, మెరిట్ సర్టిఫికెట్ అందుకున్నారు. సిహెచ్. మీరా బ్లూ బెల్ట్‌తో పోటీల్లో పాల్గొని, విజేతగా నిలిచింది. చిన్న వయస్సులోనే కఠిన సాధన, క్రమశిక్షణతో జాతీయ స్థాయిలో ప్రతిభను చాటిన విద్యార్థినిని పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రమాసోమి రెడ్డి విద్యార్థినిని అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయస్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఉద్యోగుల సంక్షేమం హక్కుల సాధనకు నిరంతర పోరాటం

**టీజీఓఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు**



**సూర్యాపేట(జనంసాక్షి):** ఉద్యోగుల సంక్షేమం, హక్కుల సాధనకు టీజీఓఎస్ నిరంతర పోరాటం కొనసాగిస్తుందని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఆ సంఘ జిల్లా అధ్యక్షులు భూపాల్ రెడ్డి, కార్యదర్శి భూక్య పాండు నాయక్ ల ఆధ్వర్యంలో రూపొందించిన 2026 డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల హక్కుల సాధనకు జరిగే పోరాటంలో టీజీఓఎస్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. సంఘం బలోపేతంలో ప్రతి ఉద్యో గికి భాగస్వామి కావాలని కోరారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఇప్పటికే సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, వాటి పరిష్కారం కోసం కూడా త్వరలో కార్యచరణ రూపొందించి ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ నాగేందర్, జిల్లా కోశాధికారి రవికుమార్, రాష్ట్ర సెంట్రల్ అసోసియేషన్ బాధ్యులు భట్టు గోపి, జిల్లా బాధ్యులు బి.రవి, మనోహర్, స్వప్న, జాన్ పాషా, రాంబాబు, పద్మావతి, దేవ బిక్షం, సంతోష్ కుమార్, యాదగిరి, ఉదయ్ కుమార్, మల్లేశం, జయచంద్ర, జిల్లా ఈసీ సభ్యులు పాల్గొన్నారు.

# లారీలో అక్రమంగా పశువుల రవాణా

**పోలీసుల అదుపులో ఇద్దరు...పరారీలో లారీడ్రైవర్**

**బూర్గంపహాడ్ జనవరి 27 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- అక్రమంగా పశువులను తరలిస్తున్న లారీని బూర్గంపహాడ్ పోలీసులు మంగళవారం పట్టుకున్నారు. దీనికి సంబంధించి ఎస్సై మేడా ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం... మణుగూరు క్రాస్ రోడ్ వద్ద సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేస్తుండగా అనుమానాస్పదంగా లారీ కనిపించడంతో నిలిచి తనిఖీలు చేయగా ఎలాంటి అనుమతులు లేకుండా 29 పశువులు, రెండు ఆవులు(పశువులు) తరలిస్తున్నట్లు గుర్తించారు. వారిని పట్టుకునే ప్రయత్నం చేయగా లారీ డ్రైవర్ జాకీర్ పరారవ్వగా అందులో ఉన్న హైదరాబాద్కు చెందిన అస్లామాఖాన్, సమీర్ అనే వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. చర్లకు చెందిన రియాజ్ సహకారంతో చింతూరు నుంచి హైదరాబాద్కు లారీలో పశువులు తరలిస్తున్నట్లు నిందితులు తెలిపారని, రియాజ్, ఖైజర్ అనే వ్యక్తులు పరారీలో ఉన్నట్లు తెలిపారు.


# త్రివేణికి దక్కిన అరుదైన గౌరవం

- గవర్నర్ 'ఎట్ హోమ్' వేడుకలో త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ జి. వీరేంద్ర చౌదరి



**ఖమ్మం, (జనంసాక్షి):** విద్యా రంగంలో విశేష సేవలందిస్తున్న త్రివేణి విద్యా సంస్థలకు మరో అరుదైన గౌరవం దక్కింది. భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ లోక్ భవన్‌లో నిర్వహించిన అత్యంత ప్రతిష్ఠాత్మకమైన 'ఎట్ హోమ్' కార్యక్రమానికి త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారికి ప్రత్యేక ఆహ్వానం అందింది. సోమవారం సాయంత్రం లోక్ భవన్ లాన్స్‌లో జరిగిన ఈ విశిష్ట వేడుకలో డాక్టర్ వీరేంద్ర చౌదరి పాల్గొని, గవర్నర్ ఆత్మీయ విందులో భాగమయ్యారు. రాష్ట్ర ప్రథమ పౌరుడి సమక్షంలో, పలువురు ప్రముఖులతో కలిసి ఈ వేడుకలో పాల్గొనడం త్రివేణి విద్యా సంస్థల నిరంతర కృషికి ,విద్యా ప్రస్థానానికి దక్కిన గొప్ప గుర్తింపుగా భావిస్తున్నామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ గవర్నర్ ఆహ్వానం అందుకోవడం అరుదైన గౌరవంగా భావిస్తున్నాను. ఇది త్రివేణి కుటుంబ సభ్యులందరి సమిష్టి కృషికి దక్కిన ఫలితం. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే మా ప్రయత్నానికి ఇటువంటి అపురూపమైన ఘట్టాలు ఎంతో స్ఫూర్తినిస్తాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం పట్ల త్రివేణి విద్యా సంస్థల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు



**ఖమ్మం రూరల్, జనవరి 27 (జనంసాక్షి):** మున్సిపల్ ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీకి షాక్ మీద షాక్ తగులుతుంది. గత వారం రోజుల క్రితం గుర్రాలపాడు డివిజన్ కు సంబంధించిన బీఆర్ఎస్ నాయకుడు బుర్ర మహేష్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న సంగతి తెలిసిందే. తాజాగా మంగళవారం ఏదులాపురం 30, 31వవార్డులకు చెందిన బీఆర్ఎస్ నాయకులు ఏపూరి తరుణ్, అట్టూరి వీరబాబు, టేకుమట్ల వీరభద్రంలు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 31, 32 వార్డుల ఇన్చార్జి మాదాసు ఉపేందర్, వెంపటి రవి ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు వెంపటి రవి,పొన్నకంటి నరసింహారావు, రామిశెట్టి రమేష్(గరుడ), బీరవెల్లి అశోక్ రెడ్డి, ఎర్ర శేఖర్ రెడ్డి,వీ.సురేష్, జేడీ, పొన్నెకంటి నవీన్, నారపాటిరామయ్య, పాల్గొన్నారు.

# చెరువులు నింపండి లింక్ కాలువలు వద్దు : రైతులు



**అన్నపురెడ్డిపల్లి జనవరి 27 (జనంసాక్షి):** ఆరుగాలం కష్టపడి రూపాయి రూపాయి సంపాదించి ఏకరం రెండు ఎకరాలు భూమి సంపాదించుకున్న చిన్న సన్నకారు రైతులు లింక్ కాలువలో భూములు కోల్పోతున్నాము అని రాజపురం గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నర్సాపురం (రాజపురం) గ్రామ రెవెన్యూ పరిధిలో సీతరామ కెనాల్‌కు లింక్ కాలువ(11ఆర్- ఆర్.యం1) కాలువ రాజపురం పెద్దమ్మ చెరువు సమీపంలో మెయిన్ కెనాల్ నుండి మర్రిగూడెం వాగు వైపు గల నరేడ్ల రంగా రెడ్డి పొలం వద్దకు సుమారు 30 మీటర్లు వెడల్పుతో వెళ్ళడంతో అనేక మంది రైతులు భూమి కోల్పోతున్నము అని అవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం వరి పొలాల్లో జెండాలు పాతినారు. అదే విధంగా మరో కాలువ కూడా మద్దుకూరు చెరువు వైపు వెళుతున్న కాలువ కూడా నిలిపివేయాలని బుధవారం ఎగ్జిక్యూట్ ఇంజినీర్ అర్జున్ కి కొత్తగూడెం ఇరిగేషన్ కార్యాలయానికి రైతులు వెళ్లి వినతి పత్రం అందజేశారు. రాజపురం గ్రామంలో పొలాలకు రాముడు,పెద్దమ్మ చెరువులు రెండు వున్నాయి ఆ చెరువులు నీళ్ళతో గత 70 సంవత్సరాల నుండి గ్రామ రైతులు పంటలు పం డించుకుంటున్నారు అని అలాంటి చెరువులకు లింక్ కాలువ ఇవ్వకూడ వరి పొలాల్లో చిన్న సన్నకారు రైతులు భూములు మధ్య నుండి అవసరం లేని లింక్ కాలువలు తీసి రైతులను భూమి లేని నిర్వాసితులుగా మార్చుతున్నారు అని అన్నారు. రెండు చెరువులు నిండా నీళ్ళు వుంటే వరి పంటకు ఎటువంటి నీటి కొరత వుండదు అని ప్రభుత్వానికి ఆర్థిక భారం కూడా తగ్గుతుంది అని భూ నష్ట పరిహార బారం కూడా తగ్గుతుంది అని వెంటనే పిల్ల కాలువలు నిపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు బోధ కృష్ణారెడ్డి, బన్నె ఏసుబాబు,జగదీష్,కంచు ప్రసాద్,బొమ్మ కంటి అరుణ, సుబ్బారావు,సంజీవ్ రెడ్డి నాగేశ్వరరావు,రంగారెడ్డి పాల్గొన్నారు.

# విపణి

భారత్-ఈయూ ట్రేడ్ డీల్..

## లాభాల్లో దేశీయ మార్కెట్లు

**న్యూఢిల్లీ:**దేశీయ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయంగా నెలకొన్న సానుకూల సంకేతాల నడుమ.. నేటి ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 319 పాయింట్ల లాభంతో 81,857 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 126 పాయింట్ల లాభంతో 25,175 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 91.73గా ఉంది.ఉదయం మార్కెట్ నష్టాల్లో ప్రారంభమైంది. సెన్సెక్స్ 449 పాయింట్లు నష్టపోగా.. నిఫ్టీ 116 పాయింట్లు క్షీణించింది. అయితే భారత్-ఈయూ ట్రేడ్ డీల్ సానుకూలతలకు దోహదం చేసింది. మరోవైపు ఆసియా మార్కెట్లు లాభాల్లో ముగిశాయి. రూపాయి కోలుకోవడం, ముడి చమురు ధరలు తగ్గడం ఉపకరించింది. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 65.12 డాలర్లుగా ఉంది. అలాగే అమెరికా టారిఫ్‌లు తగ్గిస్తుందన్న అంచనాలు మార్కెట్ సెంటిమెంట్‌ను బలోపేతం చేశాయి. దాంతో మన సూచీలు లాభాలబాట పట్టాయి. సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, యాక్సిస్ బ్యాంక్, టాటా స్టీల్, టెక్ మహీంద్రా, ఎన్‌టీపీసీ షేర్లు లాభపడ్డాయి. ఎంఅండ్ఎం, కొటక్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, ఎటర్నల్, మారుతీ సుజుకీ స్టాక్స్ నష్టాల్లో ముగిశాయి.

## అదిరిపోయే కెమెరాలు.. భారీ బ్యాటరీ..

### ఫొటో ప్రియుల కోసం వివో కొత్త స్మార్ట్‌ఫోన్

**న్యూఢిల్లీ:**స్మార్ట్‌ఫోన్ ప్రియులకు మరో గుడ్ న్యూస్. ప్రముఖ మొబైల్ తయారీ సంస్థ వివో తన ప్రీమియం సెగ్మెంట్‌లో మరో సరికొత్త మొబైల్‌ను భారత మార్కెట్‌లోకి విడుదల చేసింది. ఫొటోలు, వీడియోలను తీసుకోవడం ఇష్టపడే వినియోగదారులను దృష్టిలోపెట్టుకుని జైస్ పార్టనర్‌షిప్‌తో వివో ఎక్స్200టీ మొబైల్‌ను తీసుకొచ్చింది. మరి ఈ స్మార్ట్‌ఫోన్ ధర, ఫీచర్లు, ఇతర వివరాలు ఇలా ఉన్నాయి వివో ఎక్స్200 6.67 అంగుళాల ఫుల్‌హెచ్‌డీ+ అమోలెడ్ డిస్‌ప్లేతో రానుంది. 120ఊళి రిఫ్రెష్ రేటు, 5000 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్, హెచ్‌డీఆర్ 10+ సపోర్ట్‌తో వస్తోంది. ఇక పెర్ఫామెన్స్ విషయానికొస్తే, ఇందులో 3.73 గిగాహెడ్జ్ ఆక్టాకోర్ మీడియాటెక్ డైమెన్సిటీ 9400+ ప్రాసెసర్‌ను అమర్చారు. ఐపీ68, ఐపీ 69 రేటింగ్‌తో కూడిన డస్ట్, వాటర్ రెసిస్టెన్స్ ఉంది. గ్లాస్ అల్యూమినియం ఫ్రేమ్ బాడీతో ఈ ఫోన్ రానుంది.లతిలనీ లీ200బి ఇ-జీఎవతీజీ ॥ ఈ ఫోన్‌లో వెనక వైపు ట్రిపుల్ కెమెరా ఇచ్చారు. మూడూ 50 ఎంపీ కెమెరాలే. ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్‌తో కూడిన 50 ఎంపీ ప్రైమరీ కెమెరాతో పాటు 50 ఎంపీ అల్ట్రావైడ్ యాంగిల్, 50 ఎంపీ పెరిస్కోప్ సెన్సర్ ఇచ్చారు. 100లీ వరకూ హైపర్ జూమ్ చేయొచ్చు. 20లీ వరకూ మాక్రోషాట్స్ తీయొచ్చు. ముందువైపు 32 ఎంపీ కెమెరా ఉంది. ఈ ఫోన్‌తో 4క/60ఈఖుతో వీడియోలు రికార్డు చేయొచ్చు. ఇక ఈ ఫోన్ భారీ బ్యాటరీతో రానుంది. 6,200ఎంస్త్ర సామర్థ్యంతో రానున్న ఈ బ్యాటరీ 90చి ఫాస్ట్ ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది. 40చి వైర్‌లెస్ ఫాస్ట్ ఛార్జింగ్ సదుపాయం కూడా ఉంది. 35 గంటల పాటు యూట్యూబ్ ప్లేబ్యాక్, 6 గంటల పాటు వీడియో రికార్డింగ్ చేయొచ్చని కంపెనీ చెబుతోంది. 5జీ, వైఫై 7, బ్లూటూత్ 6.0, యూఎస్‌బీ టైప్-సి పోర్ట్ వంటివి ఉన్నాయి.

భారత్-ఈయూ ట్రేడ్ డీల్..

# ట్రంప్ టారీఫ్‌లకు కళ్లెం వేస్తుందా?



**న్యూఢిల్లీ:**ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక, ఆర్థిక అనిశ్చితులు నెలకొన్న వేళ.. భారత్, ఐరోపా సమాఖ్య మధ్య కుదిరిన కీలక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అంతర్జాతీయ సమాజం దృష్టిని ఆకర్షించింది. ప్రపంచ జీడీపీలో దాదాపు నాలుగోవంతుకు సమానమైన ఈ 'మదర్ ఆఫ్ ఆల్' డీల్ ముఖ్యంగా అమెరికాకు కంగారు తెప్పిస్తోంది. మరి ఈ ఒప్పందం ఎందుకంత ముఖ్యం..?ట్రంప్ టారిఫ్‌లకు ఇది పగ్గాలేస్తుందా? భారత్-ఈయూ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి (ఈుం) 2007లోనే చర్చలు మొదలయ్యాయి. అయితే, ఆటోమొబైల్స్, వైన్‌పై దిగుమతి సుంకాలు, ఫార్మాస్యూటికల్స్ వంటి అంశాల్లో ఏకాభిప్రాయం కుదరకపోవడంతో మధ్యలో నిలిచిపోయిన చర్చలు 2022లో తిరిగి ప్రారంభమయ్యాయి. గతేడాది ప్రపంచ దేశాలపై ట్రంప్ సుంకాల నేపథ్యంలో ఈ ఎఫ్‌టీఏ కోసం వేగంగా అడుగులు పడ్డాయి. ఈ ఒప్పందంతో దాదాపు 90శాతం భారత ఉత్పత్తులకు ఐరోపా మార్కెట్‌లో సుంకాలు ఉండవని సమాచారం. ముఖ్యంగా జౌళి, లెదర్, కెమికల్స్, ఆభరణాల రంగాలకు ఈ డీల్ ఊతమివ్వనుంది. భారత్‌కు ఐరోపా సమాఖ్య అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. 2023-24లో ఈ రెండింటి మధ్య దాదాపు 135 బిలియన్ డాలర్ల వర్తకం జరిగింది. ఈ రెండు పక్షాల మధ్య ఎఫ్‌టీఏ- దాదాపు 200 కోట్ల మందికి ఉమ్మడి మార్కెట్‌ను సృష్టిస్తుంది.



**ట్రంప్ టారిఫ్‌లకు కౌంటర్..**

ఇక, ప్రస్తుతం అంతర్జాతీయంగా నెలకొన్న వాణిజ్య ఉద్రిక్తతల సమయంలో భారత్- ఈయూ ట్రేడ్ డీల్‌ను ట్రంప్ టారిఫ్‌లకు వ్యూహాత్మక కౌంటర్‌గా చూడొచ్చని నిపుణులు చెబుతున్నారు. గతేడాది ఆగస్టులో భారత్‌పై ట్రంప్ 25శాతం టారిఫ్‌లు విధించారు. ఇక, రష్యా చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంగా అదనపు పెనాల్టీలు వేయడంతో సుంకాల మొత్తం 50శాతానికి చేరింది. అటు ఈయూ విషయానికొస్తే.. ఐరోపా దేశాల నుంచి దిగుమతి అయ్యే ఉక్కు, అల్యూమినియంపై 25శాతం టారిఫ్‌లు వేశారు. ఆ తర్వాత ఆ సుంకాలను 15 శాతానికి తగ్గిస్తూ అమెరికా, ఈయూ ఓ ట్రేడ్ ఫ్రేమ్‌వర్క్‌ను ఆమోదించుకున్నాయి.ఇదిలాఉండగా.. ఇటీవల గ్రీన్‌లాండ్ వ్యవహారంలో ఐరోపా సమాఖ్యతో ట్రంప్ సంబంధాలు బెడిసికొట్టాయి. గ్రీన్‌లాండ్‌కు సహక రించే ఐరోపా దేశాలపై టారిఫ్‌లు విధిస్తానని అమె రికా అధ్యక్షుడు బెదిరించడం గమనార్హం. ఆ సుంకా లపై ట్రంప్ వెనక్కి తగ్గినప్పటికీ.. వాణిజ్య ఉద్రిక్తత లపై ఈయూ భయాలు పూర్తిగా తొలగిపోలేదు. ఈ పరిణామాల వేళ భారత్‌తో ఒప్పందం చేసుకునేందుకు ఐరోపా సమాఖ్య వేగిరపడింది.

**డీల్‌కు తప్పని సవాళ్లు..**

భారత్-ఈయూ మధ్య ఈ ఒప్పందం అధికారికంగా కుది రినప్పటికీ తక్షణ అమలు మాత్రం సాధ్యం కాదు. ట్రేడ్ డీల్‌కు సంబంధించిన న్యాయపరమైన అంశాలను పరిష్క రించుకునేందుకు దాదాపు ఆరు నెలల సమయం పట్టొ చ్చని విశ్లేషకులు చెబుతున్నారు. అంటే.. డీల్ కుదిరినా.. ఆ మేరకు ఉపశమనం లభించాలంటే ఇంకొంతకాలం ఆగాల్సిందే. మరోవైపు, ఐరోపా దేశాల్లో ఉన్న రెగ్యులేటరీ నిబంధనలు కూడా ఈ ఒప్పందంపై ప్రభావం చూపించనున్నాయి. ఎగుమతులు, దిగుమతులకు సంబంధించి ఈయూ గత కొన్ని దశాబ్దాలుగా కఠిన నిబంధనలు అమలు చేస్తోంది. ఇక, ఈ ఏడాది జనవరి నుంచి కార్బన్ ట్యాక్స్‌ను తీసుకొచ్చింది. ఈ తరహా పన్ను వసూలుచేయడం ప్రపంచంలో ఇదే తొలిసారి. సిమెంట్, స్టీల్, అల్యూమినియం, ఆయిల్ రిఫైనరీ, పేపర్, గ్లాస్ వంటి ఉత్పత్తుల దిగుమతులపై ఈ పన్ను వర్తించనుంది. ఈయూకు భారత్ ఎగుమతి చేసే ఉత్పత్తుల్లో అత్యధికం అల్యూమినియం, ఇనుము, ఉక్కే కావడం గమనార్హం. ఇక, స్థానిక తయారీని ప్రోత్సహించేందుకు, కార్పొరేట్ సుస్థిరత కోసం కూడా ఈయూ రూల్స్ రూపొందించింది. ఇవన్నీ తాజా ఒప్పందంపై ఏమేరకు ప్రభావం చూపుతాయన్న దానిపై ఇంకా స్పష్టత రావాల్సిఉంది..!

భారత్-ఈయూ ట్రేడ్ డీల్

## వైన్, స్పిరిట్‌పై ఎంత తగ్గనుందంటే..?

భారత్-ఐరోపా సమాఖ్యల మధ్య స్వేచ్ఛా వాణిజ్యఒప్పందం కుదిరినట్లు మన ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటించారు. ఈ ఒప్పందంతో పలు ఐరోపా ఉత్పత్తులపైనా దిగుమతి సుంకాలు భారీగా దిగిరానున్నాయి. ముఖ్యంగా లగ్జరీ కార్లు, వైన్, స్పిరిట్‌తో పాటు మెడికల్ ఉత్పత్తుల పైనా సుంకాల భారం తగ్గనుంది. ఈ ఒప్పందంపై పూర్తి వివరాలు ఇంకా వెల్లడి కానప్పటికీ.. డీల్ ఖరారైన తర్వాత ఈయూ చేసిన ప్రకటనతో కొన్ని ఉత్పత్తులపై సుంకాల వివరాలు బయటకు వచ్చాయి.ఈ స్వేచ్ఛా వాణిజ్యఒప్పందం వచ్చే ఏడాది అమల్లోకి రానున్నట్లు ఐరోపా సమాఖ్య తమ ప్రకటనలో వెల్లడించింది. ఇది అమల్లోకి వచ్చిన తొలిరోజే 90శాతం భారత ఉత్పత్తులపై దిగుమతి సుంకాలను తొలగించనున్నట్లు పేర్కొంది. మిగతా వాటిపై దశలవారీగా సుంకాలను ఎత్తివేస్తామని తెలిపింది. ఇక, భారత్‌లో రానున్న పదేళ్లలో 93శాతం ఐరోపా ఉత్పత్తులకు దశల వారీగా సుంకం తొలగిపోనున్నట్లు చెప్పింది. ఈ ఒప్పందం అమల్లోకి వచ్చిన తొలిరోజు 30 శాతం ఐరోపా ఉత్పత్తులపై భారత్ సుంకాలను ఎత్తివేయనున్నట్లు వెల్లడించింది.

డీల్‌లోని కీలక అంశాలివే..

ప్రస్తుతం ఐరోపాకు చెందిన ఆటోమొబైల్ ఉత్పత్తులపై భారత్ 66శాతం నుంచి 125 శాతం దిగుమతి సుంకాలు వసూలు చేస్తోంది. ఈ సుంకాలు దశలవారీగా తగ్గనున్నాయి. లగ్జరీ కార్లపై సుంకాలను తొలుత 40 శాతానికి.. ఆ తర్వాత 10 శాతం వరకు తగ్గించే అవకాశాలున్నాయి.ఎలక్ట్రిక్ వాహనాలపై భారత సుంకాల తగ్గింపు.. ఒప్పందం అమల్లోకి వచ్చిన ఐదో ఏడాది నుంచి మొదలవుతుంది. సెగ్మెంట్లను బట్టి ఈ సుంకం తొలి ఏడాది 30-35శాతానికి తగ్గనుంది. ఆ తర్వాత నుంచి మరింత దిగి రానుంది.ప్రస్తుతం వైన్‌పై 150శాతం టారిఫ్‌లను భారత్ వసూలుచేస్తోంది. ప్రీమియం వైన్‌లపై సుంకాలు ఏడేళ్లలో 20శాతానికి దిగి రానున్నాయి. మీడియం-రేంజ్ వైన్‌పై టారిఫ్‌లు 30శాతం తగ్గనున్నాయి.ప్రస్తుతం ఐరోపా విస్కీ, వోడ్కా, రమ్, జిన్ వంటి స్పిరిట్లపై మన దేశంలో 150శాతం వరకు సుంకాలు ఉండగా.. తాజా ఒప్పందంతో అవి 40శాతానికి దిగిరానున్నాయి. ఇక, బీర్లపై 110శాతం ఉన్న దిగుమతి సుంకం.. 50శాతానికి తగ్గనుంది.ప్రస్తుతం భారత్‌లో యంత్రాలపై 44శాతం, కెమికల్స్‌పై 22 శాతం, ఫార్మా ఉత్పత్తులపై 11శాతం సుంకాలు ఉండగా.. వీటిల్లో చాలావరకు సుంకాలను ఎత్తివేసే అవకాశం ఉంది. ఆప్టికల్స్, మెడికల్, సర్జికల్ పరికరాలపై సున్నా టారిఫ్‌లు ఉండనున్నాయి. ఈయూ నుంచి దిగుమతి అయ్యే ఆలివ్ ఆయిల్, మార్గరైన్, వెజిటబుల్ ఆయిల్‌పై కూడా సుంకాలను ఎత్తివేయనున్నారు.డెయిరీ ఉత్పత్తులు, సోయా మీల్, పప్పులపై భారత్ ఎలాంటి సుంకాల మినహాయింపు కల్పించలేదు. ఇక, ఈయూ కూడా చక్కెర, బీఫ్, మాంసం, పౌల్ట్రీ రంగ ఉత్పత్తులకు డ్యూటీ రాయితీ కల్పించలేదు.

**గుడ్ల ధరలు**

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 5.05 | ₹ 5.07 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**
హైదరాబాద్

| | |
|---|---|
| ₹ 1,48,450 | ₹ 1,61,950 |
| (22 క్యారెట్లు) | (24 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹ 3,87,000

తొలిసారిగా ఔన్సు 5000 డాలర్లకు


రెండేళ్లలోనే ధర రెట్టింపు

# బంగారు కొండ అందనంత ఎత్తుకు

**న్యూఢిల్లీ:**అంతర్జాతీయ విపణిలో మేలిమి బంగారం ఔన్సు (31.10 గ్రాములు) ధర తొలిసారిగా 5,000 డాలర్లను అధిగమించింది. రెండేళ్లలోనే ఈ ధర రెట్టింపునకు మించడం బులియన్ వర్గాలనే ఆశ్చర్య పరుస్తోంది. అనిశ్చితుల్లో సురక్షిత పెట్టుబడి సాధనంగా భావించే బంగారంపైకి పెట్టుబడులు రావడం, ఫలితంగా ధర పెరగడం సహజంగానే జరుగుతుంటుంది. అయితే ఈసారి పెరిగినంత వేగంగా పసిడి ధర మునుపెన్నడూ దూసుకెళ్లలేదని చెబుతున్నారు. ఇదేక్రమంలో ఔన్సు వెండి ధర కూడా 100 డాలర్లను మించి కదలాడుతోంది.

**ఇవీ కారణాలు**

రష్యా - ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభం నుంచి బంగారం, వెండిపైకి పెట్టుబడులు పెరుగుతూ వస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన ట్రంప్, వివిధ దేశాల ఉత్పత్తులపై విధిస్తున్న సుంకాలతో పాటు వెనెజువెలా, ఇరాన్, గ్రీన్‌లాండ్ వ్యవహారాల్లో ప్రదర్శిస్తున్న దూకుడు వల్ల వాణిజ్య యుద్ధ భయాలు అధికమవ్వడం.. బంగారం ధరలకు మద్దతిస్తోంది. సార్వభౌమ బాండ్లతో పాటు కరెన్సీ మార్కెట్ల నుంచీ పెట్టుబడులు లోహాలపైకి వస్తున్నాయి. గతవారంలో జపాన్ బాండ్ మార్కెట్లో గణనీయ అమ్మకాలు వచ్చాయి. కొన్ని అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రభుత్వాల రుణాలు గణనీయ స్థాయిలకు చేరాయి. ఇవి కూడా మదుపర్లలో ఆందోళనను పెంచుతూ, వారు ఈక్విటీ మార్కెట్ల నుంచి లోహాలవైపు వచ్చేందుకు కారణమవుతున్నాయి. అమెరికా డాలర్ విలువ కూడా కొన్ని కరెన్సీలతో పోలిస్తే గతవారంలో అధికంగా బలహీనపడింది. గత మే నెల తరవాత, ఇలా జరగడం ఇప్పుడే. ఫలితంగా ఆయా దేశస్తులు, బంగారాన్ని తక్కువ మొత్తంతోనే కొనగలిగారు.గతేడాదిలో 65% వరకు ప్రతిఫలాన్ని అందించిన పసిడి, కొత్త సంవత్సరంలో ఇప్పటికే 15% రాణించింది. 2000 సంవత్సరం నుంచి 1600% ప్రతిఫలం బంగారంపై పెట్టుబడులు పెట్టినవారికి 2000 సంవత్సరం నుంచే ఇప్పటికి 1600% ప్రతిఫలం లభించిందని అంచనా. వివిధ దేశాల కేంద్రీయ బ్యాంకులు కూడా, విదేశీ మారకపు ద్రవ్యంలో పసిడి వాటాను పెంచుకుంటూ పోవడమూ, ఈ లోహం ధర అందనంత ఎత్తుకు చేరేందుకు కారణమవుతోంది. 2024 వరకు వివిధ దేశాల విదేశీ మారకపు ద్రవ్యం విలువ 4 లక్షల కోట్ల డాలర్లుగా ఉండగా, అధికారిక పసిడి నిల్వల విలువ 2-3 లక్షల కోట్ల డాలర్లుగా నిలిచింది. గతేడాదిలో ఇది మారి, బంగారం విలువ దూసుకెళ్లడం ప్రారంభించి, ప్రస్తుతం 5 లక్షల కోట్ల డాలర్లకు చేరిందని బ్లూమ్‌బర్గ్ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. కేంద్రీయ బ్యాంకులు గతేడాది తొలి 9 నెలల్లో 634 టన్నుల బంగారాన్ని కొన్నాయని, ఏడాది ముగిసేసరికి ఇది 900 టన్నులకు చేరి ఉంటుందనే అంచనాలున్నాయి. అంటే



డాలర్‌కు బదులుగా, విదేశీ మారకపు ద్రవ్యంగా పసిడిని పోగుచేసుకుంటున్నాయి. సురక్షిత పెట్టుబడి సాధనంగా పసిడి ఎందుకంటే.. ఒక దేశ, ప్రపంచ ఆర్థిక పరిస్థితికి అనుగుణంగా బంగారం ధర తగ్గే పరిస్థితి రాలేదు. ఇతర పెట్టుబడి సాధనాలపై అధిక ప్రతిఫలం లభించినప్పుడే, ఈ లోహం నుంచి పెట్టుబడులు తరలి వెళ్తుంటాయి. ఒక కంపెనీ/ప్రభుత్వాలు జారీ చేసే ఈక్విటీలు/బాండ్ల పరిస్థితికి ఇందుకు భిన్నంగా ఉంటుంది. వాటి స్థితి మెరుగ్గా ఉంటేనే, లాభాలొస్తాయి. అమెరికాలో వడ్డీరేట్లు ఇంకా తగ్గే పరిస్థితి ఉందని అంచనా. ఆ దేశ కేంద్రబ్యాంక్ అయిన ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ పదవికి కొత్త వ్యక్తిని ఎంపిక చేసే ప్రక్రియలో ట్రంప్ ఉన్నారు. వడ్డీరేట్లు తగ్గించాలనే ట్రంప్ కోరుకుంటారు కనుక, అది నెరవేర్చే వ్యక్తినే ఎంపిక చేయొచ్చు. వడ్డీరేట్ల తగ్గితే, బాండ్లపై ప్రతిఫలం పరిమితమవుతుంది. ఇది బంగారానికి కలిసి వస్తుంది. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకు 2,16,265 టన్నుల బంగారాన్ని ఉత్పత్తి చేసి ఉంటారన్నది ప్రపంచ స్వర్ణ మండలి (డబ్ల్యూజీసీ) అంచనా. ఇంకా 64,000 టన్నుల బంగారం భూమిలో ఉందన్నది యూఎస్ జియొలాజికల్ సర్వే అంచనా. మనదేశంలో చూస్తే ప్రతి శుభకార్యానికి బంగారం కొనడం అనేది సంప్రదాయంగా వస్తోంది.యూఎస్ జియొలాజికల్ సర్వే అంచనా. మనదేశంలో చూస్తే ప్రతి శుభకార్యానికి బంగారం కొనడం అనేది సంప్రదాయంగా వస్తోంది. మనదేశంలోని గృహస్థుల వద్ద 3.8 లక్షల కోట్ల డాలర్ల (సుమారు రూ.350 లక్షల కోట్ల) బంగారం ఉందని మోర్గాన్‌స్టాన్లీ అంచనా వేసింది. దేశ జీడీపీలో 89 శాతానికి ఇది సమానమనీ పేర్కొంది. చైనాలో కేంద్రీయ బ్యాంకుతో పాటు ప్రజలు కూడా బంగారాన్ని అధికంగా కొంటున్నారు. ఇవన్నీ పసిడి ధరలు పెరిగేందుకు కారణమవుతున్నాయి.

**అంచనాలు ఎలా ఉన్నా..**

బంగారం ధరలు మరింత పెరుగుతాయనే అంచనాలు వెలువడుతున్నాయి. అయితే ఆర్థిక స్థోమతను గమనించుకుంటూ, ఈ పెట్టుబడులపై ముందుకు సాగాలని విశ్లేషకులు సూచిస్తున్నారు. దేశీయంగా డాలర్‌తో పోలిస్తే రూపాయి బలహీనపడటం, ఇక్కడ 9% వరకు పన్నులు+సుంకాలు పడుతున్నందున, అంతర్జాతీయ విపణితో పోలిస్తే, ఇక్కడ బంగారం ధర అధికంగా ఉంటుంది.

ఆధార్‌లో మొబైల్ నంబరు అప్‌డేట్

## ఎప్పుడైనా.. ఎక్కడైనా..!

**న్యూఢిల్లీ:**భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ కొత్త సేవలను అం దుబా టులోకి తీసుకొచ్చింది. ఆధార్ కార్డులో మొబైల్ నెంబర్‌ను ఎప్పుడైనా, ఎక్కడి నుంచైనా అప్‌డేట్ చేసుకునే సౌకర్యం కల్పించింది.ఉడాయ్ డే సందర్భంగా తీసుకొచ్చిన ఈ కొత్త సౌకర్యం జనవరి 28 నుంచి అందు బాటులోకి రానున్నట్లు ఉడాయ్ తెలిపింది. దీని ద్వారా ఆధార్ సేవలు మ రింత సరళం కానున్నాయని అభిప్రాయపడింది. బ్యాంకింగ్ సేవలు, సబ్సి డీలు, వివిధ ఆన్‌లైన్ ప్రభుత్వ సేవల కోసం ఆధార్‌కు మొబైల్ నంబర్ అను సంధానించి ఉండటం తప్పనిసరి. దీన్ని అప్‌డేట్ చేసుకునేందుకు ఆధార్ కేం ద్రాలకు వెళ్లిన వినియోగదారులు.. గంటలకొద్ది క్యూలైన్‌లో నిల్చొని ఇబ్బం దులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఈ కొత్త సౌలభ్యంతో వాటికి చెక్ పెట్టాలని ఉడాయ్ భావిస్తుంది. దీంతో ఆధార్ వినియోగదారులు తమ మొబైల్ నం బర్‌ను ఎప్పుడైనా.. ఎక్కడి నుంచైనా అప్‌డేట్ చేసుకోగలరు. వృద్ధులు, ది వ్యాంగులు, మారుమూల ప్రాంతాల్లోని వారికి ప్రయోజనం చేకూరనుంది.

## యాసిడ్ దాడుల కేసుల్లో బాధితుతలకు పరిహారంగా నిందితుల ఆస్తులు

ఈ దారుణమైన నేరాలను నివారించేందుకు అసాధారణమైన శిక్షలు అవసరమని, ఈ దిశగా చట్టంలో మార్పులు చేయాలని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ సూచన చేశారు.యాసిడ్ దాడి బాధితురాలు షాహీన్ మాలిక్ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని సుప్రీం ధర్మాసనం విచారించింది. బలవంతంగా యాసిడ్ తాగించిన ఘటనల్లో బాధితులకు తగిన పరిహారం, వైద్య సంరక్షణ సహా ఇతర ఉపశమనాలు లభించేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. తనపై జరిగిన యాసిడ్ దాడి కేసులో ఇప్పటికే 16 ఏళ్లు పోరాడానని, కానీ.. ట్రయల్ కోర్టులో నిందితులందరూ నిర్దోషులుగా విడుదలయ్యారని ఆమె ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసులో పోరాడుతూ తన జీవితంలో విలువైన కాలాన్ని కోల్పోయానని చెప్పారు. అయితే.. బాధితురాలి తరఫున హైకోర్టులో మంచి న్యాయవాది ఈ కేసును వాదించేలా సర్వోన్నత న్యాయస్థానం చర్యలు తీసుకుంటుందని సీజేఐ హామీ ఇచ్చారు.ఏడాది వారీగా యాసిడ్ దాడుల కేసులు, కోర్టుల్లో వాటి ప్రస్తుత స్థితి, బాధితుల కోసం చేపట్టిన పునరావాస కార్యక్రమాల వంటి వివరాలను అందజేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సుప్రీం కోర్టు ఆదేశించింది. బాధితులతో బలవంతంగా యాసిడ్ తాగించిన కేసుల వివరాలను కూడా అందించాలని చెప్పింది. బాధితుల విద్యార్హత, ఉద్యోగం, వైవాహిక స్థితి, వైద్య చికిత్స, దానికి అయిన లేదా అయ్యే ఖర్చుల వివరాలను కూడా సమర్పించాలని తెలిపింది.

## 15 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం

### సిద్ధమవుతున్న ఫ్రాన్స్

పారిస్:పిల్లలపై సామాజిక మాధ్యమాల ప్రభావాన్ని అరికట్టేం దుకు ఫ్రాన్స్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 15 ఏళ్లలోపు పిల్లలు సామాజిక మాధ్యమాలు వినియోగించకుండా ఓ చట్టం తీసుకురానుంది. ఈ విషయాన్ని ఫ్రాన్స్ దేశాధ్యక్షుడు ఇమాన్యుయేల్ మేక్రాన్ (ఇఎజీనిబీవక్రీ ఓజీఇతీనీని) ప్రకటించారు. 15 ఏళ్లలోపు పిల్లలు సోషల్ మీడియా మాధ్యమాలను ఉపయోగించడాన్ని నిషేధించే బిల్లుకు ఫ్రాన్స్ దిగువ సభలోని శాసనసభ్యులు మద్దతిచ్చారన్నారు. సెనెట్‌లో దీనిపై చర్చలు జరిపి, బిల్లుపై నిర్ణయం తీసుకోనున్నట్లు పేర్కొన్నారు.

## 5 రంగాల్లో రూ.50.6 లక్షల కోట్లు

### 2035 కల్లా ఏఐ వాటాపై నివేదిక

**న్యూఢిల్లీ:**అభివృద్ధి చెందుతున్న దేశాలు కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికతను గణనీయ స్థాయిలో వినియోగిస్తున్నాయని కన్సల్టింగ్ సంస్థ పీడబ్ల్యూసీ తెలిపింది. 'ఏఐ ఎడ్జ్ ఫర్ వికసిత్ భారత్' పేరుతో ఈ నివేదికను సంస్థ విడుదల చేసింది. దీని ప్రకారం 2035 నాటికి మనదేశంలో 5 ప్రాధాన్యతా రంగాల్లో ఏఐ వాటా 550 బిలియన్ డాలర్ల (రూ.50.6 లక్షల కోట్ల)కు చేరుతుందని అంచనా వేసింది. ఈ నివేదిక ప్రకారం.. వ్యవసాయంలో దేశంలో ప్రాధాన్యతా రంగాలైన వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, ఇంధనం, విద్య, తయారీ రంగాల వృద్ధిలో ఏఐ కీలక పాత్ర పోషించే అవకాశం కనిపిస్తోంది. వ్యవసాయం మనదేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉంది. వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకోవాలంటే, ఈ రంగం స్థూల విలువ జోడింపు (జీవీఏ) 2046-47 ఆర్థిక సంవత్సరం నాటికి 2,359 బిలియన్ డాలర్ల (సుమారు రూ.217 లక్షల కోట్ల)కు చేరాల్సిన అవసరం ఉంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఇది 637 బి.డాలర్లు (సుమారు రూ.58.60 లక్షల కోట్లు)గా ఉంది. ఈ రంగం తీవ్రమైన ఉత్పాదకత సవాళ్లను ఎదుర్కొంటోంది. భారతీయ రైతుల్లో సుమారు 86% మంది చిన్న లేదా సన్నకారు రైతులే ఉన్నారు. వీరు ఒక హెక్టారు కంటే తక్కువ భూమి కలిగి ఉన్నారు. వ్యవసాయ దిగుబడులు మెరుగుపర్చడానికి, వ్యవసాయంలో దీర్ఘకాలిక స్థిరత్వాన్ని తీసుకురావడానికి డిజిటల్ సాధనాలను ముఖ్యంగా ఏఐని వేగంగా స్వీకరించడం ఈ రంగానికి చాలా అవసరమని నివేదిక తెలిపింది.

ఇంధన రంగంలో


తయారీ, వ్యవసాయం రెండింటిలోనూ వృద్ధికి ఇంధన రంగాన్ని కీలకమైన సహాయకారిగా అభివర్ణించారు. పారిశ్రామిక విస్తరణ, ఆధునిక వ్యవసాయ పద్ధతులకు మద్దతు ఇస్తున్నందున, వికసిత్ భారత్ లక్ష్యాలను సాధించడానికి సమర్థ, ఉత్పాదక ఇంధన వ్యవస్థ కీలకంగా ఉండనుంది.

వైద్య సేవల్లో

జిల్లా ఆసుపత్రులకు అనుసంధానించిన వైద్య కళాశాలల ద్వారా తృతీయ, సూపర్ స్పెషాల్టీ కేర్‌ను విస్తరించడం వల్ల అధిక నైపుణ్యం కలిగిన ఉద్యోగాలను సృష్టించొచ్చు. వైద్య ప్రతిభను నిలుపుకోవడంలో కూడా సహాయపడొచ్చు. ఇది వైద్య పర్యాటకానికీ దోహదపడుతుంది. రోగ నిర్ధారణ సామర్థ్యాన్ని మెరుగుపర్చడంలో ఏఐ సాయపడుతుంది.

తయారీ ప్రక్రియలో

తయారీరంగంలో సెమీ కండక్టర్లు, సోలార్ ప్యానళ్లు, టెలికమ్యూనికేషన్లు, ఎలక్ట్రానిక్స్ వంటి రంగాల్లో వేగవంత వృద్ధికి ఏఐ ఉపయోగపడుతుంది. ప్రపంచ వాల్యూ చైన్‌లలో భారత్ పాత్రనూ పెంచుతుంది.




విద్యా బోధనలో

విద్యాబోధనలో నాణ్యత పెంచడం, పాలన, నైపుణ్య అమరికను మెరుగుపర్చడంలో ఏఐ సాయపడుతుంది. విద్యార్థులు మరింతగా ఉపాధి పొందేందుకు సహకరిస్తుంది.ఏఐ ఎడ్జ్ ఫ్రేమ్ వర్క్‌ను కూడా నివేదిక వివరించింది. దేశ అభివృద్ధికి ఏఐని అనుసంధాన వ్యవస్థగా మార్చడానికి రూపొందించిన 3ఏ2ఐ ఫ్రేమ్‌వర్క్‌ను పీడబ్ల్యూసీ తన నివేదికలో ప్రవేశపెట్టింది. ఇందులో మన దేశం ఏఐ స్వీకరణ నుంచి ఆశించే 5 ఫలితాలను తెలిపింది.

# రామగుండంలో ప్రజా వ్యతిరేక దుర్మార్గపు పాలన

- ప్రజాధనం వృధా..కుల్చివేతలు కమీషన్ల కోసమే
- ఇంటిగ్రేటెడ్ వెజ్ ..నాన్ వెజ్ మార్కెట్ ను పూర్తి చేయాలి
- రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్


గోదావరిఖని, జనంసాక్షి:
రామగుండంలో ప్రజా వ్యతిరేక దుర్మార్గపు పాలన సాగుతుందని ప్రజా ధన వృధా చేస్తున్నరని కుల్చివేతలు కమీషన్ల కోసమేనని ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్‌ను వెంటనే పూర్తి చేయాలి. రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ రెండేళ్ల పాలనపై మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ విడుదల చేసిన ఛార్జ్ షీట్ లోని ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ దీ=ూ శ్రేణులతో కలిసి మంగళవారం గోదావరిఖని అడ్డగుంటపల్లి ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వంలో జవీ గ్రాంట్ 200 కోట్ల నిధుల ద్వారా రామగుండంలోనీ ప్రతి డివిజన్ లో డ్రైనేజీలు, రోడ్ల మరమ్మ తులు, ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ పనులను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. తన హయంలో TUFID ద్వారా 100 కోట్ల రూపాయలు, అమృత్ ద్వారా 250 కోట్లు, DMFT ద్వారా 54 కోట్ల రూపాయలు శాంక్షన్ అయ్యి ఎన్నికల కోడ్ రావడంతో ఆగిపోవడం జరిగిందని అవే నిధులు ఇప్పుడు విడుదల అయినా ప్రస్తుత ఎమ్మెల్యే పట్టించుకోకుండా, కమిషన్ల కోసం ఉన్న లైట్లను ఊడదీసి మళ్ళీ కొత్తవి వేయడం, పాత డ్రైనేజీలను తీసి కొత్తవి వేయడం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలందరికి సౌకర్యవంతమైనా వెజ్ అండ్ నాన్ వెజ్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మసణానికి నాలుగున్నర కోట్ల రూపాయలతో నాడు తొలి సిఎం కేసీఆర్ నిధులు మాంజూరు చేశారని చెప్పారు. రెండేళ్లు గడుస్తున్న ఈ పనులను పట్టించుకోలేదన్నారు. ఈ ప్రాంతం పై అవగాహన లేక అభివృద్ధి అడ్డుకుంటుంది స్దానిక ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామిలు నేరవేర్చి ప్రజలను ఓటు అడుగాలన్నారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రజాధనం వృధా కాకుండా ఇంటిగ్రేటెడ్ వెజ్ మార్కెట్ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో మూల విజయ రెడ్డి, కౌశిక హరి, నారాయణదాసు మారుతి, కల్వచర్ల కృష్ణ వేణీ, ముద్దసాని సంధ్యా రెడ్డి, సట్టు శ్రీనివాస్, అల్లం అయులయ్య, ఆర్శనపల్లి శ్రీనివాస్, సట్టు శ్రీనివాస్ జిట్టవేని ప్రశాంత్, కుమార్, చింటూ, భాను చందర్, శాంతలక్ష్మీ, కనకలక్ష్మి, కిరన్ జీ, పవన్ కుమార్ పాల్గొన్నారు.

# మహిళలకు ఉపాధి కల్పించడం ప్రభుత్వ ధ్యేయం

**రాష్ట్ర వక్స్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్**



**గంభీరావుపేట జనవరి 27 (జనం సాక్షి) :**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కేంద్రంలో మంగళవారం రోజు ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ముస్లిం మైనార్టీ మహిళల ఉపాధి ప్రోత్సకా లో భాగంగా కుట్టు మిషన్ల పంపిణీ మండల కేంద్రంలోని షాదిఖానలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వక్స్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా ఉసేని మైనార్టీ వెల్ఫేర్ జిల్లా అధ్యక్షురాలు భారతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంభీరావుపేట ఎల్లారెడ్డిపేట మండలాల గాను 100 కుట్టుమిషన్లు మైనార్టీ వెల్ఫేర్ కింద ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి ఇందిరా మహిళా శక్తి మైనార్టీ ఒంటరి మహిళ వితంతు మహిళ ఎవరి మీద ఆధారపడకుండా వారి ఉపాధి కొరకు ఈ మిషన్లు పంపిణీ చేస్తున్నామని రానివారికి దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు, తన స్వంత గ్రామమని, తాను ఇక్కడే పుట్టి పెరిగి విద్యాభ్యాసం చేసి ఈ స్థాయికి ఎదిగానని పేర్కొన్నారు. గంభీరావుపేట అభివృద్ధి చేసేందుకు తనవంతు బాధ్యతగా పుట్టిన ఋణం తీర్చుకుంటానని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా మండల అభివృద్ధికి అందరూ ఒక కుటుంబంలా ముందుకు రావాలని గ్రామ పంచాయతీ పాలక వర్గాలు, ప్రజా ప్రతినిధులు, అన్ని పార్టీల నాయకులకు పిలుపునిచ్చారు. ఎవరైనా ఏ వర్గానికి చెందిన వారైనా సహాయం కోసం తనను సంప్రదిస్తే తక్షణమే సహాయం అందిస్తానని స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ, మత్సకారులు సహా కార్పొరేషన్‌లకు సంబంధించిన అవసరాలు ఉంటే కూడా సంప్రదిస్తే మార్గదర్శనం చేస్తానని తెలిపారు. గతంలో గంభీరావుపేటలో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయించిన ఘనత తనదేనని, ఆ తరువాత మండలంలో కేజీ టు పీజీ విద్యాసంస్థలు ఏర్పడినట్లు గుర్తు చేశారు. స్థానికుల కోరిక మేరకు మరిన్ని వృత్తి విద్యా సంస్థలను తీసుకురావడానికి చర్యలు చేస్తానని అన్నారు. ఇటీవల ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి విజ్ఞప్తిపై పెద్దమ్మ స్టేజి వద్ద ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సులకు స్టాప్ ఏర్పాటుకు మంత్రి పొన్న ప్రభాకర్ తో మాట్లాడ డం జరిగిందని త్వరలోనే స్టాప్ ఏర్పాటు చేస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధ్యక్షురాలు భారతి నూతన గ్రామ పంచాయతీ సర్పంచ్ మల్లుగారి పద్మ నరస గౌడ్ ఉప సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హమీద్ వార్డ్ మెంబర్లు, మైనార్టీ మహిళలు పాల్గొన్నారు




# మున్సిపల్‌పై బిజెపి జెండా ఎగరవేయడమే మా లక్ష్యం

**ఎన్నికల ఇన్చార్జి ఇనుగాల పెద్దిరెడ్డి**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 27 (జనంసాక్షి) :**
వేములవాడ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి ఇనుగల పెద్దిరెడ్డి అన్నారు. వేములవాడలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల విజయ్ సంకల్ప సమావేశం భాజాప పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ఇన్చార్జి పెద్దిరెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కార్యకర్తలకు అయన సూచించారు.భారతదేశంలో ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని,అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ఇతర దేశాల ప్రభుత్వాలు సైతం, మోడీ ప్రభుత్వం వైపు చూస్తున్నాయన్నారు.కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో జరుగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలంతా బుద్ధి చెబుతారన్నారు.గత ఎమ్మెల్యే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎన్నో హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన క్రమంలో ఆ హామీలు ఒకటి కూడా అమలు చేయలేదన్నారు. ఫిబ్రవరిలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిస్తేనే రానున్న మూడు సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిచి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తుందన్నారు.బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు ఎందుకు ఓటు వేయాలని ఆయన ప్రశ్నించారు. కేంద్రంలో, రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో లేదని వారికి ఓటు వేయవద్దన్నారు.ఈ మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు వస్తాయన్నారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ సారధ్యంలో పార్టీ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, నియోజకవర్గం ఇంచార్జి వికాస్ రావు, నాయకులు ఎర్రం మహేష్, అల్లాడి రమేష్, కుమ్మరి శంకర్, లింగంపల్లి శంకర్,కొల కృష్ణస్వామి, సంటి మహేష్, బండ మల్లేశం, వివేక్ రెడ్డి తోపాటు అభ్యర్థులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజా బాట కార్యక్రమం

**హబ్సిగూడ సర్కిల్ ఏస్ఈ వెంకన్న**

**జవహర్ నగర్: జనవరి 27 (జనంసాక్షి) :**
విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలోనే తెలుసుకుని వెంట నే పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు హబ్సిగూడ సర్కిల్ ఏస్ఈ వెంకన్న తెలిపారు. మంగళ వారం హబ్సిగూడ సర్కిల్ పరిధిలోని కీసర డివిజన్, బాలాజీ నగర్ సెక్షన్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా బాట కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలాజీ నగర్ ప్రాంతంలోని వినియోగదారులను నేరుగా కలిసి వారి విద్యుత్ సంబంధిత సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వినియోగదారుల ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరిస్తామని, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఏస్ఈ వెంకన్న హామీ ఇచ్చారు. అలాగే ట్రాన్స్‌ఫార్మర్లకు సంబంధించిన చిన్నచిన్న సాంకేతిక సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది.
చిన్న సమస్యలకు సత్వర పరిష్కారం లభించడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కీసర డివిజన్ డీఈ లింగయ్య, ఏడీఈ నందకిశోర్, బాలాజీ నగర్ ఏఈ సాంబశివరావు, మాజీ కార్పొరేటర్ గొడుగు వేణు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి మా బాధ్యత

- ప్రతిపక్షంలో ఉద్యమించాం, అధికారంలోకి వచ్చాక నెరవేరుస్తున్నాం
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించండి
- గత ప్రభుత్వం 10 ఏళ్లలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదు
- కవిత, కేటీఆర్ ఆరోపణలపై కేసీఆర్ కుటుంబం సమాధానం చెప్పాలి



వేములవాడ, జనవరి 27: వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి మా బాధ్యతని, ప్రతిపక్షంలో ఉద్యమించామని, అధికారంలోకి వచ్చాక హామీలన్నీ నెరవేరుస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మంగళవారం భీమేశ్వర స్వామి దర్శనం అనంతరం శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను సమీక్షించిన ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఫిబ్రవరిలో రాష్ట్రవ్యాప్తంగా 121 మున్సిపాలిటీలు, 10 మున్సిపల్ కార్పొరేషన్లకు ఎన్నికలు జరుగుతున్నాయని, అనివార్య కారణాల వల్ల 10 మున్సిపాలిటీలకు మాత్రమే ఎన్నికలు రాకుండా ఉన్నాయని తెలిపారు. అన్ని మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మున్సిపాలిటీలకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వలేదని, మేము నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని వివరించారు.
గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, మేము రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తున్నామని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో మాత్రమే సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, పేదలు నెలకు రూ.1000 కరెంట్ బిల్లు కట్టే పరిస్థితి ఉండేదని, మేము నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పారు. మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైనా, వేములవాడ, సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లినా ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని, తెలంగాణ ప్రభుత్వం ద్వారా రూ.9 వేల కోట్ల విలువైన ప్రయాణం ఉచితంగా అందించామని, ప్రభుత్వం ఆర్టీసీకి డబ్బులు చెల్లిస్తోందని వివరించారు. రైతాంగానికి రైతు భరోసా, రైతు రుణమాఫీ, సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామని, నిరుద్యోగులు గత 10 సంవత్సరాలుగా ఇబ్బందులు పడ్డారని, మా ప్రభుత్వంలో జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగాలు వేగంగా భర్తీ చేస్తున్నామని తెలిపారు.
తెలంగాణ విజన్ 2047 ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కేటీఆర్ బాకీ కార్డు పట్టుకొని తిరిగారని, అయినా ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించారని గుర్తుచేశారు. ఉప ఎన్నికలు, సర్పంచ్ ఎన్నికల్లో ఓడిపోయి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు.
కవిత, హరీష్ రావు, కేటీఆర్, సంతోష్ రావు పై చేసిన ఆరోపణలు గత ప్రభుత్వంలో అక్రమాలు, అవినీతి జరిగిందని చెప్పినట్లేనని, ఆరోజు కేసీఆర్ పక్కన ఉన్న దెయ్యం సంతోష్ రావు ఈరోజు సిట్ విచారణకు వచ్చారని విమర్శించారు. కవిత్ ఆరోపణలపై కేసీఆర్ కుటుంబం సమాధానాలు చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, మున్సిపల్ ఎన్నికల్లో దాని ప్రభావం పడి ప్రజలు కాంగ్రెస్ పక్షాన నిలబడతారని, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యతోనే సమాజాభివృద్ధికి పునాది

**మేయర్ గద్వాల విజయలక్ష్మి**

**ఎంబిబిఎస్ విద్యార్థులకు 5 లక్షల చెక్కును అందజేస్తున్న మేయర్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**



**కాప్రా, జనవరి 27 (జనంసాక్షి) :** విద్యతోనే సమాజాభివృద్ధికి పునాది అని నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన ఎంబీబీఎస్ చదువుతున్న విద్యార్థులకు 5 లక్ష రూపాయల చెక్కులను నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ పేద, విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువుకు దూరం కాకుండా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఇలాంటి గొప్ప నిర్ణయం తీసుకోవడం అభినందనీయం అని మేయర్ విజయ లక్ష్మి అన్నారు.విద్యార్థులు కష్టపడి చదివి మంచి వైద్యులుగా ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. అన్ని దానాల కన్నా విద్యా దానం గొప్పదని, విద్యతోనే సమాజం మార్పు సాధ్యమన్నారు. అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్య అనేది సమాజాభివృద్ధికి పునాది అని, ముఖ్యంగా వైద్య విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు అన్ని విధాలా సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గంధం నాగేశ్వర్ రావు , మహేష్ గౌడ్, రాజు కుమార్, సీత రాము కాలనీ అధ్యక్షుడు రమేశ్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో 'క్రెడిట్' లొల్లి

- జనం పనుల్లో రాజకీయ రగడ!
- ఆర్‌యూబి శంకుస్థాపనలో బీజేపీ, బీఆర్ఎస్ శ్రేణుల బాహాబాహీ
- ప్రజా ప్రయోజనం కంటే ప్రచారానికే పెద్దపీట
- పోటాపోటీగా కార్యకర్తల నినాదాలు, నేరేడ్‌మెట్‌లో ఉద్రిక్తత



**మల్కాజిగిరి జనవరి 27(జనంసాక్షి) :**
ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేపట్టే అభివృద్ధి పనులు రాజకీయ పంతాలకు వేదికలుగా మారుతున్నాయి. మంగళవారం నేరేడ్‌మెట్ పరిధిలోని వాజ్‌పేయి నగర్ రైల్వే అండర్ బ్రిడ్జి శంకుస్థాపన కార్యక్రమం ఇందుకు నిదర్శనంగా నిలిచింది. ఎంపీ ఈటల రాజేందర్ వర్సెస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మధ్య వార్ వేదికైంది తమ పోరాటం వల్లే రైల్వే అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వ్యాఖ్యలు చేయగా స్టేజి కింద ఉన్న బిజెపి నేతలు ఇది రాజకీయ వేదిక కాదు అంటూ అభ్యంతరం వ్యక్తం చేశారు, ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిల మధ్య తలెత్తిన 'క్రెడిట్' యుద్ధం కాస్తా ఉద్రిక్తతకు దారితీసింది. తాము చేశామంటే తామే చేశామంటూ నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకోవడం చర్చనీయాంశమైంది.ప్రసంగంతో మొదలైన రగడ కార్యక్రమం ప్రారంభమైన తర్వాత ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రసంగిస్తూ.వివిధ శాఖల నుంచి అనుమతులు తీసుకురావడంలో తన కృషి ఉందని పేర్కొన్నారు. దీనిపై అక్కడే ఉన్న బీజేపీ కార్యకర్తలు అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ఇది రాజకీయ సభ కాదని నిలదీయడంతో వివాదం రాజుకుంది. ఒకవైపు జై తెలంగాణ అంటూ బీఆర్ఎస్ శ్రేణులు, మరోవైపు భారత్ మాతాకీ జై అంటూ బీజేపీ కార్యకర్తలు పోటాపోటీగా నినాదాలు చేయడంతో వాతావరణం వేడెక్కింది. రెండు వారాల క్రితం మచ్చబొల్లారంలో జరిగిన ఘటన మరవకముందే, మళ్లీ అదే తరహాలో నాయకులు బాహాబాహీకి దిగడంపై స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే రైల్వే ప్రాజెక్టులు సాధ్యమని ఎంపీ ఈటల అంటుండగా, క్షేత్రస్థాయి లో తానే కష్టపడ్డానని ఎమ్మెల్యే వాదిస్తున్నారు. వంతెన ఎప్పుడు పూర్తి అవుతుంది, ట్రాఫిక్ కష్టాలు ఎప్పుడు తీరుతాయి, అనే అంశాల కంటే పేరు ఎవరికి రావాలి అనే దానిపైనే నేతలు ఫోకస్ చేయడంపై విమర్శలు వస్తున్నాయి.పరిస్థితి అదుపు తప్పుతుండటంతో నేరేడ్‌మెట్ ఇన్‌స్పెక్టర్ సందీప్ కుమార్ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎంపీ ఈటల రాజేందర్ తన కార్యకర్తలను శాంతింపజేయడంతో వివాదం సద్దుమణిగింది. రైల్వే అధికారులతో కలిసి ఎంపీ ఈటెల రాజేందర్ మర్రి రాజశేఖర్ రెడ్డి తో కలిసి రైల్వే అభివృద్ధి పనులను ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, బిఆర్ఎస్, బిజెపి నాయకులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వినియోగంలోకి మరిన్ని మున్సిపల్ వాహనాలు

**కరీంనగర్ బ్యూరో, జనవరి 27 (జనంసాక్షి) :**
రానున్న వేసవి సందర్భంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకుగాను, చెత్త సేకరణకు అవసరాలకు తగిన విధంగా మరికొన్ని వాహనాలను మున్సిపల్ కార్పొరేషన్ వినియోగంలోకి తెచ్చింది. మంగళవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కోర్టు చౌరస్తా వద్ద గల వాటర్ ట్యాంక్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో 35 ట్రాక్టర్లు, 25 ట్రాలీలు, 10 స్వచ్ఛ ఆటోలు, 10 వాటర్ ట్యాంకర్లను వినియోగం లోకి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎస్.ఈ రాజ్ కుమార్, ఈఈ సంజయ్ కుమార్, డీఈ లచ్చిరెడ్డి, ఏఈ బీమ్ వర్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ దిలీప్ కుమార్ ఎంహెచ్ఓ సుమన్ పాల్గొన్నారు.

# నేటి నుంచి సమ్మక్క సారలమ్మ జాతర షురూ






- భక్తులతో కిటకిటలాడనున్న హుజూరాబాద్, జూపాక
- రేపు గద్దెపైకి చేరనున్న సమ్మక్క తల్లి
- అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసిన జాతర కమిటీలు

**హుజూరాబాద్, జనవరి 27 (జనం సాక్షి) :** కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం... వన దేవతలను కొలిచి మొక్కే ఆరాధ్య దైవాలు సమ్మక్క సారలమ్మ జాతర బుధవారం నుంచి ప్రారంభం కానుంది. ప్రతి రెండేళ్లకోసారి జరిగే ఈ జన జాతర నాలుగు రోజుల పాటు కొనసాగనుంది. పట్టణంలోని రంగనాయకులగుట్ట, మండలంలోని జూపాకలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరలు భక్తులతో కిటకిటలాడుతూ మినీ మేడారాన్ని తలపించనున్నాయి. దేవాదాయ శాఖ అధికారులు, జాతర కమిటీలు, ఇతర శాఖల అధికార యంత్రాంగం సకల ఏర్పాట్లు పూర్తి చేశాయి. ఆదివాసి సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా జాతరకు సిద్ధతలు చేశారు. కాకతీయులపై పోరాడి వీరమరణం పొందిన సమ్మక్క సారలమ్మలు ఒకప్పుడు గిరిజనులకు మాత్రమే ఇష్ట దైవాలుగా ఉండేవారు. ప్రస్తుతం అన్ని వర్గాలకు ఆరాధ్య దైవాలుగా మారారు. జాతరకు కీలకమైన నాలుగు రోజులు పరిసర ప్రాంతాలు కిక్కిరిసిపోనున్నాయి. ఇప్పటికే తల్లులు కొలువుకానున్న గద్దెలకు రంగులు వేసిన అధికారులు, జాతర కమిటీలు వన దేవతలను దర్శించుకునేందుకు తరలివచ్చే భక్తులు ఇబ్బందులు పడకుండా భారీ క్యూలైన్లు ఏర్పాటు చేశారు. నీటి సౌకర్యం, స్నాన ఘట్టాలు, మరుగుదొడ్లు సిద్ధం చేశారు. జాతరలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రణాళికలు వేసినట్లు, పోలీస్ బందోబస్తుతో పాటు దేవతల ఆగమనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జాతర కమిటీల నిర్వాహకులు తెలిపారు.
బుధవారం సారలమ్మ, గురువారం సమ్మక్క తల్లులు గద్దెలపై కొలువుకానున్నారు. పట్టణంలోని కిందవాడలోని సారలమ్మ ఆలయం నుంచి సారలమ్మ దేవతను కోయ పూజారులు గద్దెపైకి తీసుకెళతారు. గురువారం పాపయ్యపల్లి గ్రామంలోని సమ్మక్క తల్లి ఆలయం నుంచి సమ్మక్క దేవతను సాంప్రదాయబద్ధంగా గద్దెపైకి చేరుస్తారు.
ఇందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధమ య్యాయని హుజూరాబాద్ జాతర కమిటీ చైర్మన్ గంట కిరణ్ రెడ్డి తెలిపారు. పరిసర ప్రాంతాలు, గ్రామాల నుంచి సమ్మక్క సారలమ్మ దేవతలను దర్శించుకునేం దుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానున్నారు. భక్తుల సౌకర్యార్థం రోడ్లకు ఇరువైపుల మొక్కలను తొలగించి చదును చేశారు. విద్యుత్ దీపాలు, నీటి సౌకర్యం, ఇతర వసతులు ఏర్పాటు చేశారు. భక్తులు క్యూ లైన్లో ప్రశాంతంగా మొక్కులు చెల్లించుకునే విధంగా ఏర్పాట్లు చేశారు. భక్తులు ముందుగా దర్శించుకోనున్న జంపన్న వాగు పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. జూపాక జాతర కమిటీ చైర్మన్ అపరాధ సాయి మాట్లాడుతూ ప్రకృతి అందాలతో అలరారుతున్న జూపాకలో ప్రతి రెండేళ్లకోసారి జరిగే జాతరకు లక్షలాది మంది భక్తులు మొక్కులు చెల్లించుకునేందుకు వస్తున్నారని తెలిపారు. ఈసారి మరింత ఎక్కువ మంది భక్తులు రావడంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని విధాల ఏర్పాట్లు చేశామని చెప్పారు. భక్తులు తల్లుల గద్దెల వద్ద ప్రశాంతంగా మొక్కులు సమర్పించుకోవచ్చని, జాతరకు వచ్చే భక్తులు అధికారులు, జాతర కమిటీకి సహకరించాలని కోరారు.

# కస్తూర్బా బాలికల విద్యాలయంను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**బోధన్, జనవరి 27 (జనంసాక్షి) :** బోధన్ మండలం అమ్దాపూర్‌లో కొనసాగుతున్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించారు. సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ లను తనిఖీ చేశారు. విద్యార్థులకు సిద్ధం చేసిన మెనూ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. పాఠశాల పరిసరాలు నిశితంగా పరిశీలించిన కలెక్టర్, బాలికల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బయటి వ్యక్తులు ఏ ఒక్కరిని కూడా లోనికి అనుమతించకూడదని, విద్యార్థినులను వారి తల్లిదండ్రులు వస్తేనే వారి వెంట ఇంటికి పంపాలని హితవు పలికారు. తరచూ ఇంటికి వెళ్ళే బాలికల విషయంలో ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, వారు పదేపదే ఎందుకు వెళు తున్నారు అన్నది క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని సూచించారు. ఇటీవలే బాన్సువాడ మండలం బోర్లం ఎస్సీ రెసిడెన్షియల్ స్కూల్ కు చెందిన సంగీత అనే 8వ తరగతి విద్యార్థిని నిర్వాహకుల అజాగ్రత్త వల్ల ప్రమాదం బారిన పడి మృతి చెందిందని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరహా సంఘటనలకు ఆస్కారం లేకుండా బాలికల భద్రత విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిని ఎంతమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. అంతకుముందు 8వ తరగతి క్లాస్ రూంను కలెక్టర్ సందర్శించి, విద్యార్థినులకు పాఠాలు బోధించి వారి సామర్థ్యాన్ని అంచనా వేశారు. తన వెంట తెచ్చిన చాక్లెట్లు అందించారు. చక్కగా చదువుకోవాలని, అదే సమయంలో వ్యక్తిగత భద్రత విషయంలో ఏమరుపాటుగా ఉండకుండా అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని జాగ్రత్తలు సూచించారు. ఏవైనా ఇబ్బందులు ఎదురైతే ధైర్యంగా అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కాగా, పాఠశాల చుట్టూ తక్షణమే ప్రహరీ గోడ నిర్మాణం జరిపించాలని, ప్రమాదకరంగా ఉన్న గుంతను పూడ్చి వేయించాలని, విద్యుత్ వైరింగ్ సరి చేయించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలకు అవసరమైన ఫర్నీచర్ కేటాయిస్తామని అన్నారు. వంటగది, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్, ఎంఈఓ నాగయ్య, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ హిమబిందు తదితరులు ఉన్నారు.

# ఖానామెట్ ఫంక్షన్ హాల్‌కు మోక్షం ఎప్పుడో?





- ఓట్ల కోసం మైనారిటీలను వంచించడం అరికెపూడికి అలవాటే.. బొబ్బ నవతారెడ్డి

**శేరిలింగంపల్లి, జనవరి 27 (జనంసాక్షి) :** మాదాపూర్ డివిజన్ పరిధి ఖానామెట్ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి స్థానిక ప్రజా ప్రతినిధి నుండి అంతగా స్పందన లేకపోవడం శోచనీయమని, ఎప్పుడు మొదలుపెట్టి ఎప్పటికి పూర్తిచేస్తారో మాదాపూర్ డివిజన్ ప్రజలకు వివరించాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పై ఉందని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు, చందానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం చందానగర్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతూ మాదాపూర్ డివిజన్ పార్టీ ఖానామెట్ లో నిర్వహించ తలపెట్టింది మమైనారిటీ ఫంక్షన్ హాలా? లేక మల్టీపర్పస్ ఫంక్షన్ హాలా అన్నది సందేహంగా మారిందని, ఎన్నికలప్పుడు 2023 లో దానిని మైనారిటీ ఫంక్షన్ హాలుగా పేర్కొన్న అరికపూడి ఈ మధ్యనే నూతన శిలాఫలకాన్ని ఏర్పాటుచేసి జిహెచ్ఎంసి నిధులతో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ లో నిర్మించ తలపెట్టామని ప్రజలకు చెబుతుండడం ఆయన ద్వంద్వ వైఖరికి నిదర్శనంగా ఆమె పేర్కొన్నారు. మాదాపూర్ డివిజన్ పరిధి ముస్లిం సోదరులు ఎమ్మెల్యే మాటలు నమ్మవద్దని, వారి సంక్షేమం కోసం బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా సిద్ధంగా ఉందని అభిప్రాయపడ్డారు. ఫంక్షన్ హాల్ విషయంలో స్పష్టమైన అభిప్రాయాన్ని ఎమ్మెల్యే వ్యక్తం చేయాల్సిన అవసరం ఉందని, రెండు నెలలలో ఫంక్షన్ హాల్ నిర్మాణం పనులను ప్రారంభించకుంటే అవసరమైతే ఎమ్మెల్యే ఇంటిని ముట్టడించడానికైనా వెనుకాడేది లేదని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాయల కార్తీక్, సంగారెడ్డి, శ్రీకాంత్ యాదవ్, ఎండి అల్లావుద్దీన్, పటేల్, పోట్ల నరేందర్ యాదవ్, ఎండి సలీం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ నూతన ఏసిపిగా బాధ్యతలు స్వీకరించిన ఎస్. చక్రపాణి

**జవహర్ నగర్, జనవరి 27 (జనంసాక్షి):** మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఇటీవల కొత్తగా ఏర్పాటు చేసిన జవహర్ నగర్ డివిజన్‌కు నూతన ఏసిపి గా ఎస్. చక్రపాణి మంగళవారం జవహర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు పోలీస్ అధికారులు ఘన స్వాగతం పలికారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఏసిపి ఎస్. చక్రపాణి మాట్లాడుతూ, జవహర్ నగర్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, నేర నియంత్రణ, ట్రాఫిక్ నియమాల అమలు, మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. అలాగే ప్రజలు ఎటు వంటి సమస్య ఎదుర్కొన్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని, డివిజన్ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని స్పష్టం చేశారు. పోలీస్ సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ, ప్రజల సహకారంతో జవహర్ నగర్ డివిజన్‌ను శాంతియుతంగా, సురక్షితంగా ఉంచేందుకు కృషి చేస్తామని ఏసిపి తెలిపారు.

### కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే

# రైతులకు మౌలిక సదుపాయాలు

- రైతును రాజుగా చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం
- కోట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ అంజయ్య, వైస్ చైర్మన్ ఎస్ నారాయణ రెడ్డి



**తాండూరు జనవరి 27(జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని కోట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ అంజయ్య, వైస్ చైర్మన్ ఎస్ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వరంగల్ మార్కెట్ యాడ్‌ను వికారాబాద్ జిల్లా కోట్ పల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు మరియు చైర్మన్ జి. అంజయ్య, వైస్ చైర్మన్ ఎస్ నారాయణ రెడ్డి డైరెక్టర్లు ఎండి అక్బర్, ఎం శ్రీనివాస్‌తో కలిసి రైతుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ పనిముట్లు కావలసిన సదుపాయాలపై వివరాలు సేకరించారు. ఈ విషయంలో రైతులు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలపై హర్షం వ్యక్తం చేశారు .గత తెరాస ప్రభుత్వం 10 సంవత్సరాలు ఖమ్మం మార్కెట్ కమిటీ లో ఎటువంటి సదుపాయాలు కల్పించలేదని రైతులు తెలిపారు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి రైతులకు మార్కెట్ యార్డులో అనేకమైన సదుపాయాలు కల్పించడం మరియు 15 ఎకరాల భూమిలో నూతన యాడుల నిర్మాణం చూసి రైతులు రాబోయే తరానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఒక గొప్ప నిర్మాణాన్ని అందిస్తుందని సంతోషభావాలను వ్యక్తపరిచారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు కృతజ్ఞతలు తెలిపారు.

# మునుగోడు అభివృద్ధిని గాలికొదిలేశారు

- చండూరు మున్సిపాలిటీపై గులాబీ జెండా ఖాయం
- దమ్ముంటే మళ్లీ రాజీనామా చెయ్.. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి కూసుకుంట్ల సవాల్
- అభివృద్ధి పనులు నిలిపివేత, రోడ్డు విస్తరణలో అవినీతిపై ఆగ్రహం
- చండూరు మున్సిపోల్స్‌లో 10 వార్డులు గెలిచి తీరుతామని ధీమా...
- అగ్ని ప్రమాద బాధితునికి రూ.1.50 వేలు తక్షణ ఆర్థిక సాయం



**చండూరు, జనవరి 27 (జనంసాక్షి) :** మునుగోడు నియోజకవర్గంలో అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీ వైఫల్యాలే అస్త్రంగా బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం చండూరు మున్సిపాలిటీ కేంద్రం లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన్నా రు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జ్ వెంకట్ నారాయణ గౌడ్‌తో కలిసి 'కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష' వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక చండూరు లో అభివృద్ధి పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయని కూసుకుంట్ల మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చండూరు మున్సిపాలిటీకి మంజూరైన రూ. 40 కోట్ల నిధులతో చేపట్టిన పనులు నేటికీ అసంపూర్తిగానే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమీకృత మార్కెట్, దోబీ ఘాట్, స్మశాన వాటిక, మున్సిపాలిటీ కార్యాలయ నిర్మాణ పనులు మధ్యలోనే ఆగిపోయాయి. మౌలిక సదుపాయాల వైఫల్యం తాగునీటి సమస్య పరిష్కారానికి మంజూరైన రూ. 12 కోట్ల అమృత్ నిధుల ఊసేలేదని ప్రశ్నించారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి రూ. కోటి మంజూరు చేసినా.. ప్రస్తుత పాలకుల నిర్లక్ష్యంతో ఆ పనులు ముందుకు సాగడం లేదన్నారు. రోడ్డు విస్తరణలో 90 ఫీట్ల రోడ్డును 80 ఫీట్లకు కుదించి, వాణిజ్య దుకాణాల వద్ద స్థానిక ఎమ్మెల్యే అనుచరులు అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు.

### ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి సవాల్

స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీరుపై కూసుకుంట్ల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గతంలో రాజీనామా చేస్తేనే నిధులు వస్తాయని చెప్పిన రాజగోపాల్ రెడ్డి, ఇప్పుడు అభివృద్ధి జరగనందుకు, నిధులు రానందుకు బాధ్యత వహిస్తూ మళ్ళీ రాజీనామా చేయగలరా అని సవాల్ విసిరారు. నియోజకవర్గ ప్రజలకు బీరు, బిర్యానీ రాజకీయాలను పరిచయం చేసి, ఇప్పుడు తన అనుచరులతో వైన్ షాపుల నిర్వాహకులపై దాడులు చేయించడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో మంజూరైన 30 పడకల ఆసుపత్రి పనులే ప్రారంభించలేదు కానీ, ఎమ్మెల్యే మాత్రం 100 పడకల ఆసుపత్రి అంటూ... మున్సిపల్ ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే కేవలం మంత్రి పదవి ఎప్పుడొస్తుందో... అని ఎదురుచూస్తున్నారే తప్ప, ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని ఎద్దేవా చేశారు.

### మున్సిపోల్స్‌లో బీఆర్ఎస్ విజయం తథ్యం

చండూరు మున్సిపాలిటీలో విద్యా, వైద్యం, రవాణా వంటి రంగాల్లో కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. రాబోయే చండూరు మున్సిపల్ ఎన్నికల్లో 10 వార్డుల్లో ఘనవిజయం సాధించి, మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని బీఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఓటర్లకు క్వార్టర్ ఇవ్వకుండా గెలిచే దమ్ము ఎమ్మెల్యేకు ఉందా...? అని ప్రశ్నించారు.

### మానవత్వం చాటుకున్న కూసుకుంట్ల



రాజకీయాలే కాకుండా సేవాగుణంలోనూ కూసుకుంట్ల తన ప్రత్యేకతను చాటుకున్నారు. నాంపల్లి మండలం, నేరేళ్లపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త పొగాకు నగేష్ ఇల్లు ఇటీవల విద్యుత్ షాక్ కారణంగా కాలిపోయింది. బాధితునికి భరోసా ఇస్తూ... తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 1,50,000 (లక్షా యాభై వేలు) అందజేశారు. ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ గోపగాని వెంకట్ నారాయణ గౌడ్, మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన వెంకన్న, పట్టణ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్, మాజీ మండల అధ్యక్షుడు పెద్దగోని వెంకన్న,బొడ్డు సతీష్ గౌడ్, నకిరేకంటి రామలింగం, తెలుకుంట్ల చంద్రశేఖర్, యాతపు మధుసూదన్ రావు, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ప్రభుత్వంలో జర్నలిస్టుల

# సమస్యలన్నిటికీ పరిష్కారం

- సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- డెస్క్ జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించిన మంత్రికి ధన్యవాదాలు తెలిపిన టిడబ్ల్యూజెఎఫ్, డిజెఎఫ్‌టి



**హైదరాబాద్, జనవరి 27(జనంసాక్షి) :** ఇందిరమ్మ రాజ్యంలో జర్నలిస్టులకు అన్యాయం జరగదనీ, సమస్యలన్నీ పరిష్కరిస్తామని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. అక్రెడిటేషన్ల విషయంలో డెస్క్ జర్నలిస్టులకు గతంలో మంత్రి ఇచ్చిన హామీ మేరకు న్యాయం చేసిన మంత్రికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్, హెచ్‌యుజె, డిజెఎఫ్‌టి నాయకులు ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం సచివాలయంలో మంత్రిని కలిసి శాలువాతో సత్కరించారు. వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వ సహకారం కొనసాగాలని, ఇతర పెండింగ్ సమస్యలు కూడా పరిష్కరిం చేలా చొరవ తీసుకోవాలని మంత్రిని కోరారు. మంత్రి పొంగులేటి స్పందిస్తూ, ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాలకు ఆదరణ ఉంటుందని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని చెప్పారు. మంత్రిని కలిసిన వారిలో టిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.రాజశేఖర్, కార్యదర్శి ఇ.చంద్రశేఖర్, హెచ్‌యుజె నాయకులు, డిజెఎఫ్‌టి నాయకులు మస్తాన్, ఉపేందర్, విజయ, రాజారాం, కృష్ణ, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో కుమారుడిని చేర్పించిన తహసీల్దార్



**పాలకుర్తి, జనవరి 27(జనంసాక్షి)** ప్రభుత్వ పాఠశాలలో చదివి అధికారి అయిన పాలకుర్తి తహసీల్దార్ తన కుమారుడిని మంగళవారం ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఆదర్శంగా నిలిచారు. గత నవంబర్ లో బదిలీపై పాలకుర్తికి వచ్చిన తహసీల్దార్ కుడుపుగంటి సరస్వతి ప్రభుత్వ పాఠశాలపై నమ్మకం కల్పించాలని ఉద్దేశ్యంతో సంతానాన్ని మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు. విద్యార్థి కుడుపుగంటి శ్రీవర్ధన్ కు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిదిరాల శ్రీనివాస్ ఆడ్మిషన్ అందించారు. ఈ నేపథ్యంతో పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నాలుగో తరగతిలో శ్రీ వర్ధన్ ను చేర్పించారు. రెండో తరగతి, మూడో తరగతి చిల్పూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదివాడు. నవంబరు నెలలో చిల్పూరు మండలం నుంచి బదిలీపై పాలకుర్తి తహసీల్దార్గా సరస్వతి విధులు నిర్వహిసు న్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులందరూ క్వాలీఫైడ్ ఉపాధ్యాయులని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆడుతూ, పాడుతూ విద్యను బోధిస్తున్నారని, నైతిక విలువలతో కూడిన విద్యను బోధిస్తారనే విశ్వాసంతోనే ప్రభుత్వ పాఠశాలలో తమ కుమారుడిని చేర్పించినట్లు ఆమె తెలిపారు.

## రిటైర్డ్ ఉద్యోగుల బకాయిలు వెంటనే చెల్లించాలి: ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ బ్యూరో, జనవరి 27,(జనంసాక్షి) :** హైదరాబాద్ ధర్నా చౌక్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామ చందర్ రావ్ అధ్యక్షతన నిర్వహించిన ధర్నాలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్మెంట్ ప్రయోజనాలు చెల్లించకపోవడం దారుణమన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏలు, సప్లిమెంటరీ బిల్లులు, పీఎఫ్, పెన్షన్లు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ రద్దు, ఓల్డ్ పెన్షన్ అమలు, కొత్త పీఆర్‌సీ హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని విమర్శించారు. హెల్త్ కార్డుల జారీ ఆలస్యం వల్ల రిటైర్డ్ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు బీజేపీ రిటైర్డ్ ఉద్యోగుల పక్షాన పోరాడుతుందని స్పష్టం చేశారు.

## నారా లోకేష్ పాదయాత్రకు మూడేళ్లు

### కరీంనగర్ టిడిపి పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షులు వంచ శ్రీనివాసరెడ్డి



**కరీంనగర్ జిల్లా బ్యూరో, జనవరి 27 (జనంసాక్షి) :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మానవ వనరులు, ఐటి, విధ్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాదయాత్రకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా అభినందనలు తెలియజేస్తున్నామని కరీంనగర్ టిడిపి పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షులు వంచ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వంచ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ... 11 ఉమ్మడి జిల్లాలలో 226 రోజులు 3,132 కిలోమీటర్లు పాదయాత్ర చేసి చరిత్రలో నిలిచిపోయి నారా లోకేష్ గొప్ప నాయకుడు అయ్యారని, పాదయాత్ర సక్సెస్ చేయాలని యువకులు ముందుకు రావడం సంతోషదాయకరమని, పాదయాత్రలో గ్రామాల సమస్యలు తెలుసుకుని అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేసిన ఘనత నారా లోకేష్ కే దక్కుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, యువత కోసం నారా లోకేష్ పడుతున్న తపనను ప్రపంచ దేశాలు అభినందిస్తున్నాయన్నారు.



### బిజెపిలో ముదురుతున్న

# గ్రూప్ రాజకీయాలు

విజయసంకల్ప సమావేశానికి గైరాజరైన మాజీ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ

కార్యకర్తల్లో గందరగోళం

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జనవరి 27 (జనంసాక్షి) :** వేములవాడలోని శ్రీనివాస కళ్యాణం మండపంలో మంగళవారం బిజెపి మున్సిపల్ ఎన్నికల విజయ సంకల్ప సమావేశం పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి వేములవాడ మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి గా ఇనుగాల పెద్దిరెడ్డి హాజరయ్యారు. పురపాలక సంఘం ఎన్నికలు జరుగనున్న క్రమంలో వేములవాడ బిజెపిలోని అంతర్గత కుమ్ములాటలు,ఆధిపత్య పోరు కొద్ది రోజుల నుండి జరుగుతుంది. బిజెపి పార్టీలో గత 40 సంవత్సరాలుగా ఉంటున్న జిల్లా పార్టీ మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ విజయ సంకల్ప సమావేశానికి గైరాజారయ్యారు. కొద్ది రోజులుగా పార్టీలో గ్రూపు తగదలు, అంతర్గత విభేదాలు మరోసారి పార్టీ విజయసంకల్ప సమావేశంలో బయటపడ్డాయి. మున్సిపల్ పరిధిలోని 28 వార్డులను దక్కించుకొని చైర్మన్ కూడా కైవసం చేసుకోవాలని ఎన్నికల ఇన్చార్జి చెపుతుండగా ఇక్కడ నాయకుల మధ్య బేదాభిప్రాయాలు,విభేదాలతో కార్యకర్తలు గందరగోళానికి గురవుతున్నారు. ఎన్నికల నగరా మోగిన క్రమంలో పార్టీలోని గ్రూపు తగాదాలను ఎన్నికల ఇన్చార్జి పెద్దిరెడ్డి ఎలా చెక్ పెడుతాడో వేచి చూడాల్సిందే. ఈ సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి,నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ వికాస్, నాయకులు ఎర్రం మహేష్,కుమ్మరి శంకర్,అల్లాడి రమేష్,లింగంపల్లి శంకర్ తో పాటు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఓసి-జేఏసీ-ఈడబ్ల్యూసి శేరిలింగంపల్లి అధ్యక్షులుగా బోయినపల్లి వినోద్‌రావు

- నియోజకవర్గంలోని అగ్రకుల నిరుపేదల అభ్యున్నతే లక్ష్యంగా కార్యాచరణ
- ఫిబ్రవరి 23 ఢిల్లీ జంతర్ మంతర్ ధర్నా విజయవంతం చేయాలని పిలుపు



**శేరిలింగంపల్లి, జనవరి 27 (జనంసాక్షి):** ఓసి-జేఏసీ-ఈడబ్ల్యుసి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, శేరిలింగంపల్లి అధ్యక్షులుగా బోయినపల్లి వినోద్ రావు నియమితులయ్యారు. మదినగూడలోని వారి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఓసి జేఏసీ జాతీయ చైర్మన్ నల్ల సంజీవరెడ్డి వినోద్ రావుకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నల్ల సంజీవ రెడ్డి మాట్లాడుతూ అగ్రకులాల్లోని నిరుపేదల అభ్యున్నతే లక్ష్యంగా ఓయూ జేఏసీ ఏర్పడిందని అన్నారు. ఇటీవల జరిగిన వరంగల్ సింహగర్జనను భారీ విజయవంతం చేసిన ఓసిలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అగ్రకుల సంఘాల నాయకులందరూ ఏకమై ఓసీల్లోని నిరుపేదల హక్కులే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు. ఈ క్రమంలోనే శేరిలింగంపల్లిలోని అన్ని వర్గాల వారితో మంచి సత్సంబంధాలు కలిగిన వినోద్ రావుని ఓసి జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అదేవిధంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ అధ్యక్షులుగా నిర్ణయించడం కావాలి జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా వినోద్ రావు మాట్లాడుతూ.. 1986 నుంచి తాను రాజకీయాల్లో కొనసాగుతున్నానని ఎన్ ఎస్ యు ఐ కరీంనగర్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచేశానని అన్నారు. హైదరాబాద్ కి వచ్చాక తన మిత్రుడు ప్రస్తుత కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ ద్వారా మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ కు దగ్గర అయ్యానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ప్రధాన కార్యదర్శిగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పని చేశానని తెలిపారు. 2002లో శేరిలింగంపల్లి సేవాదళ్ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహిస్తూ వైస్సార్ పాదయాత్రలో కీలకపాత్ర పోషించిన నేపథ్యంలో నాటి మంత్రి సబితా ఇంద్రా రెడ్డి రంగారెడ్డి జిల్లా సేవాదళ్ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించారని, ఆ తర్వాత గ్రేటర్ సేవాదళ్ చైర్మన్ గా సేవలందించాలని తెలిపారు. అదేవిధంగా మదినగూడ గ్రామంలో హనుమాన్ దేవాలయం చైర్మన్ గా ఆలయ పునర్నిర్మాణం లో కీలక భూమిక పోషించానని అన్నారు. ఈ క్రమంలోనే నా పనితీరును గుర్తించి ఓసీ జేఏసీ ఈడబ్ల్యూఎస్ జాతీయ, రాష్ట్ర నాయకత్వం నన్ను రాష్ట్ర కమిటీ లో ఉపాధ్యక్షుడిగా తీసుకొని శేరిలింగంపల్లి అధ్యక్ష బాధ్యతలను అప్పగించారని అన్నారు. నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, నియోజకవర్గంలో ఉన్న ఓసి కులాల్లోని నిరుపేదల అభ్యున్నతి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ఓసీలలో 10% మాత్రమే ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెంది ఉన్నారని మిగిలిన 90 శాతం మంది రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. రిజర్వేషన్ల కారణంగా అగ్రకులాల్లోని నిరుపేద విద్యార్థులు చాలా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య వైద్య ఆర్థిక సామాజిక రంగాలలో వెనుకబడిన ఓసి వర్గాల్లోని ప్రతి ఒక్కరిని కలుపుకొని వారి హక్కుల కోసం పోరాడేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ క్రమంలోనే ఫిబ్రవరి 23న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ఓ సి జె ఎస్ సి మహా ధర్నాను విజయవంతం చేయాలని శేరిలింగంపల్లి అగ్రకుల నిరుపేదలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓసి జెఎసి రాష్ట్ర కార్యదర్శులు కొడాలి శ్రీధర్, శేరి అంతిరెడ్డి, విద్యాసాగర్ సభ్యులు దండమూరి ప్రసాద్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

అభివృద్ధిలో సంక్షేమ సంఘాలు పాలుపంచుకోవాలని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ ఏ బ్లాక్ (దేవమ్మ బస్తీ) లో నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు కార్పొరేటర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు కార్పొరేటర్ జగన్ శుభాకాంక్షలు తెలియజేశారు.



## తెలంగాణ ఉద్యమకారుడు పోతగళ్ల మల్లయ్య మృతి

**భూదాన్ పోచంపల్లి, జనవరి 27 (జనం సాక్షి):** పట్టణ కేంద్రంలోని ముక్తాపూర్‌కు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు పోతగళ్ల మల్లయ్య అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. తెలంగాణ సాధన కోసం జరిగిన ఉద్యమంలో ఆయన చురుకుగా పాల్గొనడంతో పాటు, ఉద్యమానికి మద్దతుగా గతంలో గుండుచేయించుకుని తన అంకితభావాన్ని చాటుకున్నారు.

# పురపోరుకు 'ఖాకీ' పహారా!

- నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోండి
- డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి.శివధర్ రెడ్డి పిలుపు




**హైదరాబాద్, జనవరి 27 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ఖరారు కావడంతో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉందని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ బి.శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ మంగళవారం ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికల భద్రతా ఏర్పాట్లపై డిజిపి మాట్లాడుతూ... ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినందున రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిందని తెలిపారు. అక్రమ నగదు, మద్యం, మాదకద్రవ్యాలు, ఉచితాల పంపిణీని అడ్డుకోవడానికి తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు ఫ్లయింగ్ స్క్వాడ్లను రంగంలోకి దించుతామన్నారు. 50 వేల రూపాయల కన్నా ఎక్కువ నగదును తీసుకు వెళుతున్నట్లయితే తగిన ఆధారాలు చూపించాలని, లైసెన్స్ కలిగిన ఆయుధాలన్నీ వెంటనే డిపాజిట్ చేయాలని, అక్రమ ఆయుధాల ఏరివేతకు ప్రత్యేక సోదాలు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ఇటీవల ముగిసిన గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా 1800 ఆయుధాలను ఆయా పోలీస్ స్టేషన్లో అప్పగించారని తెలిపారు.పాత నేరస్తులు, రౌడీషీటర్లు, గత ఎన్నికల్లో అల్లర్లకు పాల్పడిన వారిని గుర్తించి ఆర్థిక పూచీకత్తుతో బైండోవర్ చేస్తున్నామని వివరించారు. క్షేత్రస్థాయి పరిస్థితులను పర్యవేక్షించేందుకు హైదరాబాద్లోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో 24/7 పని చేసేలా ప్రత్యేక ఎన్నికల కంట్రోల్ రూమ్ను అందుబాటులోకి తెచ్చామన్నారు. 1000కి పైగా ఉన్న అతి సున్నిత, సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రజల్లో భరోసా కల్పించేందుకు సాయుధ బలగాలతో 'ఫ్లాగ్ మార్చ్' నిర్వహిస్తామని డీజీపీ ప్రకటించారు. రాష్ట్రంలో రెండో విడత సాధారణ పురపాలక ఎన్నికల కింద మొత్తం 7 మున్సిపల్ కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీల్లో పోలింగ్ జరగనుందని డిజిపి వివరించారు. కొత్తగూడెం, కరీంనగర్, మహబూబ్‌నగర్, మంచిర్యాల, నిజామాబాద్, నల్గొండ, రామగుండం కార్పొరేషన్ల పరిధిలోని 414 వార్డులతో పాటు, 116 మున్సిపాలిటీల్లోని 2582 వార్డుల్లో ఎన్నికల నిర్వహణకు పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తామన్నారు.ఈ ప్రక్రియను అమలు చేసేందుకు స్థానిక పోలీసులకు అదనంగా తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీస్ (టీజీఎస్పీ) మరియు ఇతర విభాగాల బలగాలను మోహరిస్తున్నట్లు డిజిపి తెలిపారు. పోలీస్ శాఖకు సంబంధించిన సిబ్బంది కాకుండా ఎక్సైజ్ , ఫారెస్ట్ శాఖలకు సంబంధించిన రెండు వేల మంది బందోబస్తు కోసం అందుబాటులో ఉంటారన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సహకారంతో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద భౌతిక పహారాతో పాటు సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా ఉంటుందని స్పష్టం చేశారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాల నుంచి పంపిణీ, రిసెప్షన్ కేంద్రాలు మరియు కౌంటింగ్ హాల్స్ వరకు ప్రోటోకాల్ ప్రకారం అంచెలంచెల భద్రతను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, భయం లేని వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా పోలీస్ సిబ్బంది పహారా ఉంటుందని డిజిపి శ్రీ బి శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. శాంతిభద్రతల అదనపు డిజిపి మహేష్ ఎం భగవత్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## ఉద్యోగుల హక్కులను కాపాడుతాం

- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి
- ఏ ఆల్ మేవా క్యాలెండర్, డైరీ ఆవిష్కరించిన చిన్నారెడ్డి



**హైదరాబాద్ (జనంసాక్షి) :** ఉద్యోగస్తుల హక్కులను కాపాడుతాం. ముఖ్యంగా మైనారిటీ ఉద్యోగస్తుల హక్కులు కాపాడుతామని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి అన్నారు. మంగళవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో తెలంగాణ ఆల్ మైనార్టీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ 2026 డైరీ, క్యాలెండర్ను చిన్నారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధంగా మైనార్టీలకు రావలసిన హక్కులను కాపాడటంలో అవసరమైతే పోరాటం చేసి వాటిని అమలు అయ్యేట్లు కాంగ్రెస్ పార్టీ పూర్తి చిత్తశుద్ధితో కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ మే వావా రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ ఫరూక్ హుస్సేన్, డాక్టర్ వహీద్ షా ఖాద్రి, కోశాధికారి ఎంఏ రషీద్, రాష్ట్ర నాయకులు జావేద్ అహ్మద్, తక్ఫుద్దీన్ అహ్మద్, ప్రవాస భారతీయుడు ముహమ్మద్ వాజీద్, సయ్యద్ అజమ్ హుస్సేన్, ఖాజా ఫరూఖ్ అలీ, ముంతాజ్ అలీ, అతి ఖుర్ రెహమాన్, తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ కార్యాలయం తరలింపు కుదరదు

- మంత్రులతో మాట్లాడే వరకు నిర్ణయం తీసుకోవద్దు
- అధికారులను హెచ్చరించిన కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి




**సంగారెడ్డి, జనవరి 27 (జనంసాక్షి) :** సంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మరో చోటికి తరలిస్తే ఊరుకోనని కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లా, పట్టణ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను మరో చోటికి తరలిస్తే ఊరుకునేది లేదని అన్నారు. ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం పేరుతో పటాన్‌చెరులోని కర్ధనూర్‌కు తరలించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారని.. దీన్ని వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో తాను మాట్లాడేవరకు తరలింపు ఆలోచన చేయొద్దన్నారు. రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు ఇది తన సూచన.. హెచ్చరిక అని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. సంగారెడ్డిలో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల తరలింపు విషయంపై జగ్గారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారానికి సంబంధించి ఆ శాఖ అధికారులపై ఆయన మండిపడ్డారు. అక్కడి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని 'ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం' పేరుతో పఠాన్‌చెరు నియోజకవర్గం కర్ధనూర్‌కు తరలించాలని నిర్ణయించినట్లు సమాచారం. దీనిని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తీవ్రంగా వ్యతిరేకించారు. అవసరమైతే అక్కడ ఉన్న పఠాన్‌చెరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని పఠాన్‌చెరుకు తీసుకెళ్లవచ్చని సూచించారు. జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో మాట్లాడే వరకు ఎలాంటి తరలింపు ఆలోచన చేయవద్దన్నారు. ఇది కేవలం సూచన కాదు.. హెచ్చరికగా పరిగణించాలి' అని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

## మేడారం వచ్చే భక్తుల కోసం రూట్ మ్యాప్

- వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వారి కోసం పోలీసుల గైడ్




**ములుగు, జనవరి 27 (జనంసాక్షి) :** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో ఈ నెల 28 నుంచి 31వరకు జరగనున్న సమ్మక్క- సారలమ్మ మహా జాతరకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం పోలీసులు ప్రత్యేక ర్యూట్ మ్యాప్‌ను రూపొందించారు. హైదరాబాద్, ఖమ్మం, నల్గొండ, జనగామ, వరంగల్ నుంచి ప్రైవేటు వాహనాల్లో వచ్చే భక్తులు వరంగల్ మీదుగా ములుగు, పస్రా, వెంగళాపూర్, నార్లాపూర్ మీదుగా మేడారంలో ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలకు చేరుకునేలా ఏర్పాట్లు చేపట్టారు. వీరు తిరుగు ప్రయాణం నార్లాపూర్, బయ్యక్కపేట, కమలాపూర్ క్రాస్, భూపాలపల్లి మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. ఇక మహారాష్ట్ర, కాళేశ్వరం, భూపాలపల్లి, మంచిర్యాల, గోదావరిఖని, ఆదిలాబాద్, కరీంనగర్ నుంచి వచ్చే ప్రైవేటు వాహనాలు కమలాపూర్ క్రాస్ వద్ద నుంచి రాంపూర్, గొల్లబుద్దారం, బయ్యక్కపేట, నార్లాపూర్ మీదుగా మేడారం సమీపంలోని ఊరట్టం వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాల వరకు చేరుకోవాలి. వీరు తిరిగి అదే రూట్‌లో వెళ్లాల్సి ఉంటుంది. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, కొత్తగూడెం, భద్రాచలం, చర్ల, ఖమ్మం నుంచి వచ్చే ప్రయాణికులు ఏటూరునాగారం, చిన్నబోయినపల్లి మీదుగా ఊరట్టం పార్కింగ్ స్థలాలకు అనుమతించనున్నారు. వీరు తిరిగి ఇదే రూట్‌లో వెళ్లాల్సి ఉంటుంది. ఇక వీఐపీ వాహనాలు, ఆర్టీసీ బస్సులు మేడారం వచ్చేందుకు తాడ్వాయి రూట్‌ను పోలీసులు ప్రత్యేకంగా కేటాయించారు. వీరు తిరిగి అదే దారిలో వచ్చి వెళ్లేలా ఏర్పాట్లు చేపట్టారు.

## బొబ్బిలికి సమీపంలో ఏనుగుల మంద

**బొబ్బిలి, జనవరి 27 (జనంసాక్షి) :** విజయనగరం జిల్లా బొబ్బిలి పట్టణానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఏనుగులు స్వైరవిహారం చేస్తున్నాయి. దిబ్బగుడ్డివలస, రాజుపేట, సీతయ్యపేట గ్రామాల పరిధిలో సంచరిస్తున్నాయి. పిల్ల ఏనుగులతో కలిపి 8 ఏనుగులు పొరుగున ఉన్న పార్వతీపురం మన్యం జిల్లా సీతానగరం, మక్కువ మండలాల సరిహద్దు నుంచి బొబ్బిలి పట్టణ సమీపానికి వచ్చేశాయి. మూడు రోజులుగా మొక్కజొన్న పంటను, రైతులు కళ్లాల్లో నిల్వచేసిన ధాన్యం బస్తాలను ధ్వంసం చేస్తుండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏనుగులకు ఆహారం దొరకకపోవడం, విశాఖ-రాయపూర్ వెళ్లే రైళ్ల రాకపోకల శబ్దాలతో ఏనుగులు ఇక్కడి నుంచి కదలడం లేదని అటవీ అధికారులు తెలిపారు.

## శ్రీశైలం టోల్ గేటు వద్ద తనిఖీలు

- భారీగా పట్టుబడిన నగదు

**నంద్యాల, జనవరి27 (జనంసాక్షి) :** శ్రీశైలం టోల్‌గేట్ వద్ద భారీగా నగదు పట్టుబడటం కలకలం రేపుతోంది. దేవస్థానం సెక్యూరిటీ సిబ్బంది నిర్వహించిన వాహనాల తనిఖీల్లో మహారాష్ట్రకు చెందిన ఓ వాహనంలో రూ.30 లక్షల నగదును అధికారులు గుర్తించారు. టోల్‌గేట్ వద్ద జరిగిన సోదాల్లో ఈ వాహనాన్ని ఆపి సెక్యూరిటీ సిబ్బంది వివరాలు ఆరా తీయగా.. కారు సీట్ కింద ఉన్న బ్యాగులో భారీ మొత్తంలో నోట్ల కట్టలు లభించాయి. నగదుపై కారులోని వ్యక్తులు పొంతనలేని సమాధానాలు చెప్పినట్లు తెలుస్తోంది. ఆ నగదుకు సంబంధించి సరైన పత్రాలనూ చూపలేకపోయారు. కారును, నగదును స్వాధీనం చేసుకున్న శ్రీశైలం పోలీసులు.. విచారణ చేపట్టారు. ఈ డబ్బును ఎక్కడి నుంచి తీసుకువస్తున్నారు? ఎందు కోసం తీసుకొచ్చారనే అనే దానిపై పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. తనిఖీలలో బయటపడిన నగదు వివరాలను ఆదాయపు పన్ను శాఖకు పంపారు అక్కడి అధికారులు.

## అందుబాటులో వాట్సాప్ సేవలు

- హెలికాప్టర్ ద్వారా జాయ్ రైడ్




**ములుగు, జనవరి 27 (జనంసాక్షి) :** జాతర సమాచారం కోసం తొలిసారి ప్రభుత్వం వాట్సాప్ సేవలను అందుబాటులోకి తెచ్చింది. 76589 12300 నెంబర్‌కు హాయ్ అని మెసేజ్ పంపితే రూట్ మ్యాప్, ట్రాఫిక్ తదితర పూర్తి వివరాలు అందుతాయి.జాతరలో 119తాత్కాలిక గదులు, స్నానాలకు, తాగు నీటి కోసం బ్యాటరీ ఆఫ్ ట్యాప్స్ (బీవోటీ)లను ఏర్పాటు చేశారు. జంపన్నవాగులోకి లక్నవరం నుంచి నీటిని వదలటంతో పాటు మూడు ఫీట్లకు మించి ప్రవాహం లేకుండా ఇసుక చదును చేశారు. 210మంది గజ ఈతగాళ్లు, 12సింగరేణి మొబైల్ నెట్ వర్క్‌కి అంతరాయం కలగకుండా 27శాశ్వత టవర్లు, 33తాత్కాలిక పద్ధతిలో టవర్లు, 450వెరీ హై ఫ్రీక్వెన్సీ సెట్లను ఏర్పాటు చేశారు. విద్యుత్ సమస్య తలెత్తకుండా 196ట్రాన్స్‌ఫార్మర్లు, 911విద్యుత్ స్థంబాలు, 65.75కి.మీ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయగా 350మంది విద్యుత్ సిబ్బందిని, 28డీజిల్ జనరేటర్లను అందుబాటులో ఉంచారు. జంపన్నవాగు వద్ద భక్తులకు స్నాన ఘట్టాలు, మహిళలు బట్టలు మార్చుకునేందుకు రెస్క్యూ బృందాలు, 10 ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దించారు. 15ఫైర్ బ్రిగేడ్ వాహనాలు, 268 ఫైర్ ట్రైర్లను అందుబాటులో ఉంచారు. జాతరలో మొత్తం 1,418ఎకరాల్లో 42 పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. మేడారం భక్తుల కోసం టూరిజం శాఖ హనుమకొండ నుంచి మేడారం వరకు హెలికాప్టర్ సేవలను ప్రవేశ పెట్టింది. అలాగే జాతరలో జాయ్ రైడ్ కోసం కూడా ఏర్పాట్లు చేసింది.

## వాహనాల ట్రాఫిక్ అతిపెద్ద సమస్య

- విధించిన రూట్లలోనే వెళ్లేలా చర్యలు
- రోడ్డు పక్కన వాహనాల నిలుపడం నిషేదం
- వరంగల్ పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్



**వరంగల్, జనవరి27 (జనంసాక్షి) :** భక్తులు మేడారం జాతరకు వెళ్లేందుకు ఎలాంటి ఇబ్బందులు, ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు చేపట్టినట్లు జాతర ట్రాఫిక్ ఇన్‌ఛార్జి, వరంగల్ పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్‌సింగ్ తెలిపారు. వాహనాలను నిరంతరంగా పర్యవేక్షించేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. రోడ్డు పక్కల ఎక్కడా వాహనాల పార్కింగ్‌కు వీలులేదన్నారు. వివిధ రూట్లను సిద్దం చేశామని, ఆయా రూట్లలోనే వాహనాలు వెళ్లేలా నిబంధనలు విధించామని అన్నారు. చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షిస్తుంటామని అన్నారు. 4,500 మంది పోలీసులను నియమించినట్లు పేర్కొన్నారు. మొత్తం 18 సెక్టార్లుగా విభజించామని, సెక్టార్‌కు డీఎస్పీ స్థాయి అధికారి పర్యవేక్షణ ఉంటుందన్నారు. ఈ నెల 28 నుంచి మేడారం మహా జాతర ప్రారంభమవుతున్న సందర్భంగా జాతర ట్రాఫిక్ ఏర్పాట్లను వివరించారు. జాతరకు వెళ్లేందుకు ఒక దారి, తిరిగి వచ్చేందుకు మరో దారిని ఏర్పాటు చేశామని అన్నారు. తిరిగి వచ్చేప్పుడు నార్లపూర్, చలివాడు, రేగొండ, పరకాల, గుడెప్పాడ్, కరీంనగర్ వెళ్లే వాహనాలు పరకాల నుంచి పోవాల్సి ఉంటుందన్నారు. వివిధ మార్గాల ద్వారా వచ్చేవారికి మేడారం పరిసర ప్రాంతాల్లోనే పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశామని, సెక్టార్ల వారీగా పార్కింగ్ ఉంటుందని అన్నారు. ఒకటి నిండిన తర్వాత మరొకటి నింపుతారు. ఇలా పూర్తి స్థాయిలో వాహనాలను నిలిపిన తర్వాత ప్రత్యామ్నాయ మార్గాల్లో కూడా పార్కింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్, ఖమ్మం, మహబూబాబాద్‌తోపాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలు ఓఆర్ఆర్ నుంచి దామెర మీదుగా వెళ్లాల్సి ఉంటుందని, నగరంలోకి వస్తే ఇబ్బంది పడాల్సి వస్తుందని సూచించారు. వాహనదారులు జాతీయ రహదారులపై ఎట్టి పరిస్థితుల్లో వాహనాలను నిలుపవద్దని అన్నారు. పస్రా వరకు ఒకే మార్గంలో వెళ్లాల్సి ఉంటుంది. వీవీఐపీ, వీఐపీ పాస్‌లు ఉన్నవారికి మాత్రమే తాడ్వాయి నుంచి అనుమతి ఉంటుంది. మేడారంలో సూచించిన స్థలాల్లో మాత్రమే పార్కింగ్ చేయాల్సి ఉంటుందన్నారు. ట్రాఫిక్ సమస్యలు వస్తే జాతీయ రహదారిపై 35 హోల్డింగ్ పాయింట్లను ఏర్పాటు చేశాం. ట్రాఫిక్ ఎక్కడైనా నిలిచిపోతే వాహనాలను వెంటనే హోల్డింగ్ పాయింట్‌కు తరలించి క్లియర్ చేస్తాం. అధికారులు కూడా ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తారు.

## ఏఐ సాయంతో తనను పోలిన నకిలీ మూవీ






- ఢిల్లీ హైకోర్టులో అకీరా నందన్ పిటిషన్

**న్యూఢిల్లీ, జనవరి27 (జనంసాక్షి) :** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుమారుడు అకీరా నందన్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాడు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉపయోగించి రూపొందించిన ఓ సినిమాతో తన వ్యక్తిత్వం, గోప్యతా హక్కులను ఉల్లంఘించారని తన పిటిషన్‌లో ఆరోపించాడు. ఏఐ మార్ఫింగ్ డీప్ ఫేక్ టెక్నాలజీతో రూపొందించిన ఈ సినిమాలో తన ముఖ కవళికలు, స్వరం, వ్యక్తిత్వాన్ని ఉపయోగించారని పిటిషన్‌లో అకీరా పేర్కొన్నాడు . ఏఐ సినిమాతో పాటు, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఎక్స్‌లలో పెద్ద సంఖ్యలో తన పేరుతో నకిలీ ప్రొఫైల్స్, సోషల్ మీడియా పేజీలు ఉన్నాయని, వాటిని తొలగించాలని హైకోర్టును అకీరా నందన్ అభ్యర్థించాడు. అతడి పిటిషన్ స్వీకరించిన హైకోర్టు ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. ఎఐ సాయంతో తీసిన ఓ లవ్ స్టోరి సినిమాపై హైకోర్టు నిషేధం విధించింది. కృత్రిమ మేధస్సు, డీప్ ఫేక్ సాంకేతిక పరిజ్ఞానాల ద్వారా అకీరా నందన్ పేరు, ఇమేజ్, పోలిక, స్వరం, వ్యక్తిత్వాన్ని ఉపయోగించడం దోపిడీ చేయడమేనని హైకోర్టు వ్యాఖ్యానించింది. పిటిషనర్ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా వక్రీకరించిన కంటెంట్‌ను రూపొందించడం అతని గోప్యతా హక్కును ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొంది. వీడియోకు సంబంధించిన సోషల్ మీడియా ఖాతాలు తొలగించాలని, ఐపి వివరాలను బహిర్గతం చేయాలని మెటా, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్ బుక్ , ఎక్స్ సంస్థలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ కేసు విచారణ జస్టిస్ తుషార్ రావు ధర్మాసనం ముందు జరిగింది. అకీరా నందన్ తరఫున సీనియర్ న్యాయవాది సాయి దీపక్ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేశారు. గూగుల్ తరఫున ఆదిత్యా గుప్తా, మెటా తరఫున వరుణ్ పాఠక్ న్యాయవాదులు కోర్టులో హాజరయ్యారు.

## పక్కా ప్రణాళికతో పోలీస్ శాఖ సన్నద్ధం

- జాతర కోసం విధుల్లో 13వేల మంది పోలీసులు
- డ్రోన్లు, ఎఐ సహకారంతో శాంతిభద్రతల నిర్వహణ
- విధుల్లో ఉమ్మడి జిల్లా ఎస్పీలు, ఏసీపీలు, డీసీపీలు, డీఎస్పీలు



**ములుగు, జనవరి27 (జనంసాక్షి) :** మేడారం జాతరలో అత్యంత కీలకమైనది పోలీస్ శాఖనే. ట్రాఫిక్‌తో పాటు శాంతిభద్రతల భారం ఆ శాఖపైనే ఉండటంతో పోలీసులు అత్యాధునిక టెక్నాలజీని వాడుతున్నారు. జాతరలో 13వేల మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని ఎస్పీలు, ఏసీపీలు, డీసీపీలు, డీఎస్పీలు కూడా విధుల్లో చేరుతున్నారు. బుధవారం నుంచి నాలుగు రోజులపాటు మేడారం మహాజాతర ఘనంగా జరగనుంది. లక్షలాదిగా వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం 8 జోన్లు, 42 సెక్టర్లుగా జాతరను విభజించి విస్తృతంగా ఏర్పాట్లు చేసింది. 21 శాఖలకు చెందిన 42,027 మందికి పైగా ఉద్యోగులు, సిబ్బంది మేడారంలో విధులు నిర్వహిస్తున్నారు. ప్రధానంగా జాతరలో ఎలాంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీసులు ఏఐ సహకారంతో అత్యాధునిక డ్రోన్లు, సీసీ కెమెరాలతో సన్నద్ధం అవుతున్నారు. అలాగే 20 లక్షల మంది భక్తులను సురక్షితంగా జాతరకు చేర్చేందుకు ఆర్టీసీ కార్యాచరణ రూపొందించింది. భక్తులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు వైద్య, ఆరోగ్యశాఖతో పాటు నీటిపారుదలశాఖ, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ తదిరత శాఖలన్నీ కూడా సిద్ధమయ్యాయి. భక్తులకు సెల్ సిగ్నల్స్ సమస్య ఉత్పన్నం కాకుండా భారీగా మొబైల్స్ టవర్లు ఏర్పాటు చేస్తున్నారు. గత జాతరలో సుమారు 30వేల మంది భక్తులు తప్పి పోయిన నేపథ్యంలో ఈసారి జియోట్యాగ్ బెస్ట్ మిస్సింగ్ పర్సన్స్ ట్రాకింగ్ వ్యవస్థను తీసుకవచ్చారు. వృద్ధులు, పిల్లలకు పస్రా, తాడ్వాయి మార్గాల్లో క్యూఆర్ కోడ్ గల జియోట్యాగ్‌లను కడుతారు. దీంతో ఎవరైనా తప్పిపోయినా ఈ ట్యాగ్‌ను స్కాన్ చేస్తే వివరాలు తెలిసిపోతాయి. శబరిమలలో విజయవంతమైన ఈ విధానాన్ని ప్రస్తుతం మేడారంలో అమలు చేస్తున్నారు. అలాగే శాంతిభద్రతలను దృష్టిలో పెట్టుకుని 12క్రైమ్ బృందాలను ఏర్పాటు చేశారు. అలాగే పాత నేరస్తులను గుర్తించేందుకు అస్పత్రి ప్రాంగణాలు, పార్కింగ్ ప్రాంతాల్లో ఫేస్ రికగ్నిషన్ సాంకేతికతను వినియోగిస్తున్నారు. అపుమానస్పద వస్తువులను గుర్తించే రియల్ టైమ్ అలర్ట్ సిస్టమ్‌ను కూడా సిద్ధం చేశారు. అలాగే టీజీ క్వెస్ట్ అత్యాధునిక ఏఐ డ్రోన్ వ్యవస్థను జాతరలో వినియోగిస్తున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ, ఎవరు తప్పిపోకుండా, సురక్షిత జాతర లక్ష్యంగా ఏఐ డ్రోన్లు జాతరలో గస్తీ నిర్వహించనున్నాయి. అలాగే జాతరలో 450 సీసీ కెమెరాలు, 20 డిస్‌ప్లే ప్యానల్స్ వినియోగిస్తున్నారు. కౌడ్ కౌంటింగ్ కెమెరాలు, ఫేస్ రికగ్నైజేషన్ కెమెరాలను కూడా క్యూలైన్‌లు, అధికంగా భక్తులు ఉండే ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నారు. అలాగే 42 పార్కింగ్ స్థలాలు, 37 హోల్డింగ్ పాయింట్లను ఏర్పాటు చేశారు. వరంగల్ నుంచి పస్రా వరకు నాలుగు కిలో మీటర్లకు ఒకటి చొప్పున పోలీస్ ఔట్ పోస్టులను ఏర్పాటు చేశారు. అలాగే పస్రా నుంచి మేడారం వరకు రెండు కిలో మీటర్లకు ఒకటి చొప్పున పోలీస్ ఔట్‌పోస్టులను ఏర్పాటు చేశారు. అలాగే మొబైల్ పెట్రోలింగ్ టీమ్‌లు, మఫ్టీ టీమ్‌లను కూడా ఏర్పాటు చేశారు. 11 క్రేన్లు, 20 జేసీబీలను కూడా సిద్ధంగా ఉంచారు. ములుగు ఎస్పీ సంగ్రామ్‌సింగ్ పాటిల్ నేతృత్వంలో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370